THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES.
OFFICIAL REPORT

Sixteenth day of the Second Session of the Andhra Pradesh Legislative Assembly

---

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Monday, the 25th February, 1963.

The House met at Half Past Eight of the Clock.

(Mr. Speaker in the Chair)

ORAL ANSWERS TO QUESTIONS

Patacheruvu at Pamuru

1143—

* 1511 (822) *Q.—Sri K. Guruswamy Reddy* :—Will the hon. Minister for Revenue be pleased to state :

(a) whether the estimates for Pathacheruvu at Pamuru, Kanigiri taluk, Nellore district have been prepared ;

(b) if so, when ; and

(c) whether the sanction has been given for the said tank ?

[The Minister far Planning deputised the Minister for Revenue and answerd the Questions]

The Minister for Planning (Dr. M. Chenna Reddy) —

(a) Yes.

(b) In 1959.

(c) The estimates are pending technical sanction by the Assistant Engineer (Minor Irrigation) Zilla Parishad and approval by Standing Committee II and V of the Zilla Parishad, Nellore.

శ్రీ కె. గురుస్వామిరెడ్డి :—ఈ పని ఎప్పుడు ప్రారంభిస్తారు ?

డాక్టర్ యం. చెన్నారెడ్డి :— దానికి సంబంధించిన టెక్నికల్ ఇన్ఫర్మేషన్ ప్రస్తుతం నావద్ద లేదు. శాంక్షన్ కాగానే వెంటనే తీసుకుని పని మొదలు

పెట్టేట్లు చేయడానికి ప్రయత్నం చేస్తాము. డిమాండు సభముందుకు వచ్చి నప్పుడు దీనికి సంబంధించిన వివరాలు కూడా సభముందు పెడతాను.

శ్రీ యస్. వేమయ్య :—ఇది ఎన్ని ఎకరాలకు పారుదల అవుతుందని అభిప్రాయం ?

డాక్టర్ యం. చెన్నారెడ్డి :—ప్రస్తుతం నావద్ద ఇన్‌ఫర్మేషన్ లేదు.

శ్రీ కె. గురుస్వామిరెడ్డి :—ఈ చెరువు విషయంలో గత పదెనిమిది సంవత్సరాలుగా ఆందోళన చేస్తున్నారు. అక్కడి ప్రెసిడెంటు, గ్రామస్థులంతా కలిసి మెమొరాండములు సమర్పించడం కూడా జరిగినది. కాని, ప్రభుత్వం యీ చెరువు ప్రాముఖ్యతను గమనించకపోవడం మాత్రం చాలా విచారకరం. ఇప్పుడైనా పనిప్రారంభించి వెంటనే చేస్తామని ప్రభుత్వం హామీ యిస్తుందా ?

డాక్టర్ యం. చెన్నారెడ్డి :—చాలా కాలమునుండి దీనికొరకు ఆందోళన వున్న విషయం నిజమే. అయితే ప్రభుత్వందీని ప్రాముఖ్యతను గుర్తించలేదను విషయం మాత్రం యదార్థం కాదు. 1959వ సంవత్సరంలోనే మొదటిసారి ఎస్టిమేట్ తయారుచేయబడినది. అప్పుడు ఆర్థిక కారణంగానో, మరో కారణంగానో, ఆ వివరాలు ప్రస్తుతం నా వద్ద లేవు—చేయలేక పోవడం జరిగింది. 62-63 సంవత్సరములో తిరిగి ఎస్టిమేట్ తయారు చేయడం జరిగింది. ఇప్పుడు రేట్సు ప్రకారం వేస్తే రు. 9,325 రూపాయలు అయినది. ఇప్పుడు యిది final stage లో వుంది. నిర్లక్ష్యం చేయలేదని మనవిజేస్తున్నాను.

Government Lands in Mustalapall Village

1144—

*2362 *Q.—Sri S. Vemayya :*—Will the hon. Minister for Revenue be pleased to state :

(a) whether it is a fact that an extent of 40 acres of Government land was given to the landlords of Mustalapalli village, Warangal district, recently in exchange for their patta lands to the Government;

(b) if so, the reasons therefor; and

(c) whether it is also a fact that the land taken by the Government is worthless and isolated and not suitable for public use?

The Minister for Revenue (Sri N. Ramachandra Reddy) :—

(a) The answer is in the affirmative.

(b) The exchange of the lands was ordered on public grounds.

(c) The answer is in the negative.

శ్రీ యస్. వేమయ్య :—ఈ భూమి మొత్తం గ్రామానికి అవసరమని గ్రామస్థులంతా objection తెలియజేసినప్పుడు వారి అభిప్రాయానికి వ్యతిరేకంగా ఆ భూస్వామికే ఆ భూమిని యివ్వడం న్యాయమని ప్రభుత్వం భావించిందా ?

శ్రీ యస్. రామచంద్రారెడ్డి :— Objection తెలియజేసిన మాట వాస్తవమే, అయితే అది ఆ గ్రామస్థులందరూ తెలియజేయలేదు. Main villageకి ఆ బంచరాయి ఏమీ వుపయోగం కాదనే ఉద్దేశముతో ఆ విధమైన exchangeకి ప్రభుత్వం ఒప్పుకుంది.

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు :—ప్రభుత్వం యిచ్చిన ఆ భూమిలో యిది వరకు హరిజనులు సాగు చేసుకుంటున్నారు. వారికి రక్షణ కల్పించే విషయమై ప్రభుత్వమేమైనా యోచించినదా ?

శ్రీ యస్. రామచంద్రారెడ్డి :— ఆ బంచరాయి పది శాతానికి హెచ్చుగా నున్నదా, తక్కువగా నున్నదా ?

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు :—హెచ్చుగానే ఉన్నది.

శ్రీ యస్. రామచంద్రారెడ్డి :—ఆ విషయం పరిశీలన చేయిస్తాను.

శ్రీ సి. బాలరెడ్డి :—దేవాలయ భూములకు సంబంధించి ఒక ఊరిలోవి ఇంకొక ఊరిలో వుంటున్నాయి. చాలా దూరంగా వుండడం వలన ఒక్కొక్క సారి సరిగా వాటిని ఉపయోగించుకోడానికి వీలులేక పోతున్నది. కనుక, ఆయా గ్రామాల ప్రజలు ఒప్పుకున్నప్పుడు ఎక్స్ఛేంజి చేసుకోవడానికి వీలు వుంటుందా ?

శ్రీ యస్. రామచంద్రారెడ్డి :— ఆ విషయం పరిశీలన చేయవలసి ఉంటుంది, ఆ యా గ్రామాలకు సమిష్టిగా, అనుకూలంగా వుంటే ఆ విధంగా చేసుకొనడానికి అభ్యంతరం వుండదు.

శ్రీ పి. సుబ్బయ్య :—'Public grounds' అన్నారు. అంటే ఏమిటి?

శ్రీ యన్. రామచంద్రారెడ్డి :— గ్రామస్థులకు ఉపయోగకరంగా వుండేవే పబ్లిక్ గ్రౌండ్స్.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—ఆ main villageకి సంబంధించిన వారు అంతా అట్లా మార్చవద్దని objection raise చేశారని చెప్పారు. గ్రామస్థులంతా ఆ విధంగా చెప్పినప్పుడు ప్రభుత్వం ఎందుకని తొందరపడి యీ విధంగా చేసినది ?

శ్రీ యన్. రామచంద్రారెడ్డి :—వారు పొరబాటుగా నా సమాధానాన్ని విన్నారు. మెయిన్ విలేజివారంతా కావాలన్నారు.

శ్రీ కె. యల్. నరసింహారావు :—నష్టపరిహారంగా ఆ భూస్వామికి యిచ్చామన్నారు. ఆ భూస్వామివద్ద సీలింగు కంటె అదనంగా భూమి వున్నది. అంతగా వారికి నష్టపరిహారంగా ఇవ్వాలంటే డబ్బురూపంలో యివ్వవచ్చు గదా ?

శ్రీ యన్. రామచంద్రారెడ్డి :—సీలింగు కంటె హెచ్చుగా వుంటే ప్రభుత్వం విచారించి, ఆ భూమిని స్వాధీనం చేసుకుంటుంది.

శ్రీ యన్. వేమయ్య :—ఆ భూస్వామికి ప్రభుత్వం 40 ఎకరాలు యిచ్చినట్లు చెప్పారు. అతనివద్దనుంచి ప్రభుత్వం ఎన్ని ఎకరాలు పుచ్చుకుంది ? ప్రభుత్వం ఆ భూమిని అతనికి సాగునిమిత్తం యిచ్చినదా, యితర ఉపయోగం నిమిత్తం యిచ్చినదా ?

శ్రీ యన్. రామచంద్రారెడ్డి :— గాయెరానుగా చేర్చుకున్నట్లయితే గ్రామ పశువుల మేపుకోనడానికి ఉపయోగపడుతుందనే ఉద్దేశంతో exchange చేయడం జరిగింది.

శ్రీ యన్. వేమయ్య :—ఎన్ని ఎకరాలు అతనినుండి పుచ్చుకున్నారు?

శ్రీ యన్. రామచంద్రారెడ్డి :—నాలుగు ఎకరాల ఇరవై ఐదు సెంట్లు తక్కువగా ఇచ్చారు.

† Q. No. 1145 (* 2761)

New tank near Mamudur of Gooty Taluk

1146—

* 453 (2094) *Q.—Sri V. K. Adinarayana Reddy* :—Will the hon. Minister for Irrigation and Power be pleased to state :

† Not put and not answered in the House. Hence the question and answer are included in the proceedings at the end of the Question Hour.

(a) whether estimates have been prepared and submitted for the construction of a new tank near Mamadur of Gooty taluk, Anantapur district;

(b) if so, the total estimated cost of the s heme and the number of acres that would be irrigated; and

(c) the steps taken by the Government to hasten its implementation?

The Minister for Irrigation and Power (Sri A.C. Subba Reddy) :—

(a) Estimates have been prepared by the local officers and sent to the Superintending Engineer, Investigation Circle for scrutiny.

(b) Two alternative proposals are under examination with the Superintending Enginer, Investigation Circle.

	Estimated cost
(i) Forming a reservoir across Pulletivenka near Mamadur with broad crested weir and 3'-0" high falling shutters over it.	Rs. 7, 20, 650/-
(ii) Forming a reservoir across Pulletivanka near Mamadur with low vents for surplus arrangements ...	Rs. 7, 51, 600/-

The proposal contemplates to give assured supply of water to the existing wet of 55 acres and also to irrigate new extent of 595 acres.

(c) Detailed survey has been completed and proposals are under examination with the Superintending Engineer, Investigation Circle.

శ్రీ వి. కె. ఆదినారాయణరెడ్డి :— మూడు ఏళ్లనుండి ఎస్టిమేట్ తయారు చేస్తున్నారు. గుంటూరు, అనంతపూర్ మధ్య దీని అవసరం ఎక్కువగా వున్నది. కనుక త్వరగా యీ పని జరిగేందుకు మంత్రిగారు సత్వర చర్యలు తీసుకుంటారా?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :— ఎస్టిమేట్ తయారయిన తర్వాత, **remunerative** అనుకుంటే వెంటనే తీసుకొనడానికి ఆక్షేపణేమీ లేదు.

శ్రీ యస్. వేమయ్య :— సూపరింటెండెంటు ఇంజనీయరుకు పంపినట్లు మంత్రిగారు చెప్పారు. ఎప్పుడు వారికి పంపించారు; ఎప్పుడు తిరిగి వస్తుంది? **Date** ఏమైనా **fix**చేశారా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :—ఈ డేట్ లోపల ఒంపించాలని ఏమీలేదు.

Detailed survey has been complete and proposals are under examination with the Superintending Engineer, Investigation Circle.

శ్రీ జి. సి. వెంకన్న :— ఎప్పుడు ఇది ప్రారంభించబడుతుంది; ఎప్పుడు పూర్తి చేస్తారు ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :—Detailed proposal తయారై తేగాని అది remunerative అవునో, కాదో తెలియదు. Remunerative అయితే వెంటనే పని వెంటనే ప్రారంభించడానికి ప్రయత్నం చేయవచ్చును.

శ్రీ వి. విశ్వేశ్వరరావు :— Special Investigation Circle గుంటూరులో ఏర్పాటు చేశారు. మొత్తం రాష్ట్రమంతటినీ అది కవర్ చేయవలసి రావటంవల్ల సూపరింటెండెంటింగ్ ఇంజనీరుపై భారం ఎక్కువగా వుంటున్నది. ఈ విషయం ప్రభుత్వదృష్టికి వచ్చినదా; అయినట్లయితే దానిని bifurcate చేయడానికి ఆలోచిస్తారా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :—Bifurcate చేయడంవలన తొందరగా పని అయితే కావచ్చు. అయితే ప్రభుత్వం వద్ద డబ్బు వున్నంతవరకు వారు ఎస్టిమేట్స్ తయారుచేసి పంపుతూనే వున్నారు.

Mr. Speaker: What is the name of the village ? Is it Mamadur ? Mamandar is in Cuddapah District.

Sri A. C. Subba Reddy : It is Mamadur village which is in Anantapur District.

శ్రీ వి. కె. ఆదినారాయణరెడ్డి :—డబ్బులేక ఎస్టిమేట్సు వేయలేదా ? లేకపోతే ఎస్టిమేట్స్ తయారు కాలేదా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :—మైనరు ఇరిగేషనుకు సంబంధించిన డబ్బుకు అంత కష్టంలేదు. సూపరింటెండింగ్ ఇంజనీరు దగ్గర ఫైనల్‌గా scrutiny చేయబడుతుంది. అది రాగానే ప్రయత్నం చేస్తాము.

శ్రీ వి. విశ్వేశ్వరరావు :— ఎస్టిమేట్ అమౌంట్ ఎంత ? రెండు ఆల్టర్నేటివ్ స్కీములు చెప్పారు. అవి సూపరింటెండింగ్ ఇంజనీరు దగ్గర వున్నాయా, లేక ఛీఫ్ ఇంజనీరు దగ్గర వున్నాయా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :—సూపరింటెండింగ్ ఇంజనీరు దగ్గరే వుంది. Estimate value ఒకటి 7,20,650, రెండు 7 51,600 రూపాయలు.

Tudicherla Channel System

1147—

* 847 *Q.—Sri E. Ayyapu Reddy* :—Will the hon. Minister for Irrigation and Power be pleased to state :

(a) the total extent in acres of the ayacut brought under irrigation under the Tudicherla Channel System of the Kurnool-Cuddapah Canal ;

(b) the extent in acres localised for double wet;

(c) whether there are proposals to increase the ayacut for double wet; and

(d) whether the nature of the soil under the Tudicherla system is mainly black cotton and clay variety and whether such soil does not require the usual quantity of water necessary for other soils ?

Sri A. C. Subba Reddy :—

(a) 14,000 acres to end of Fasli 1371 out of a localised ayacut of 23 199 acres.

(b) Nil

(c) No, Sir.

(d) The soil in the ayacut area under the Tudicherla channel system is mostly black cotton soil. But there are patches of red loam also. Black soils do not require the same quantity of water as required by other soils.

Sri E. Ayyapu Reddy :—Sir, it is admitted by the Government that black cotton soil does not require water. So, where is the difficulty in giving double wet to the whole of Tudicherla Channel System.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి:—అసలే అక్కరలేదని కాదు. మిగతా భూముల కంటె తక్కువ అవుతుందని చెప్పాను. అసలే అక్కరలేకపోతే ప్రభుత్వమెందుకు, వారే సాగుబడి చేసుకోవచ్చు.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :— వర్షాకాలంలో నీటి అవసరం వుండదు. కెనాల్ నీరు లేకుండానే మొదటి పంట పండుతుంది. రెండవ పంటకు నీటి అవసరం వుంటుంది. మొదటి పంట కుష్కీ వేసుకొని రెండవ పంట తరిపైరు వేసుకోడానికి రెండవ పంటకు నీటి సప్లయి చేయడానికి అవకాశం యిస్తారా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :— దానికి తుంగభద్ర నుంచి రావాలి అక్కడ వుంటుందో, వుండదో విచారించవలసి వుంటుంది. మొదటి పంటకు అయితే తప్పకుండా యివ్వవచ్చు, ప్రభుత్వం గ్యారంటీ యిస్తుంది. కాని రెండవ పంటకు యివ్వలేదు.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :— మొదటి పంటకు ప్రభుత్వం యివ్వనక్కర లేదు అక్కడి రైతులకు తరిపంట వేసుకోవడం కంటె కుష్కీ పంటవేసుకోవడం వల్లనే ఆదాయం బాగావస్తుంది. తరి పైరుకు అదనంగా నీటిశిస్తు చెల్లించి రైతు నష్టపడకుండా వుండడమే బాగుంటుందని రైతులలో చాల కాలం నుంచి అపోహ వున్నది. ఆ అపోహను పోగొట్టడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :— కె. సి. కెనాలు క్రింద ఆభూమి లేనప్పుడు ఎన్ని ఎకరాల మాగాణి సాగుబడి చేశారో చూస్తే తెలుస్తుంది. నీటి సప్లయి లేకుండా కేవలం వర్షాధారం మీదనే మొదటి పంట పండుతుందనడం మంచిది కాదు.

Jeepable Track along the K.C. Canal Banks.

1148—

* 864 *Q.—Sri E. Ayyapu Reddy:—* Will the hon. Minister for Irrigation and Power be pleased to state:

whether a track has been laid along the K.C. Canal banks to enable the jeeps to ply?

Sri A.C. Subba Reddy:—

No Sir. The K.C. Canal bank carries an inspection path-way which is made jeepable now.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :— జీపబుల్ ట్రాక్ మొదటనుంచీ వేశారు. అక్కడక్కడ బాటిల్ నెక్స్ వున్నాయి. వాటిని రిమూవ్ చేస్తే మొదటి రకమైన ట్రాక్‌గా వుంటుంది. ఈ సంవత్సరమైనా అదనంగా కేటాయించి జీపబుల్ ట్రాక్‌ను కంప్లీట్ చేస్తారా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :— కంప్లీట్ చేసినారని నా దగ్గరున్న సమాచారం. అక్కడక్కడ gaps వున్నాయి. అవి పూర్తి చేస్తారు.

Inspection Bungalcws in the K. C. Canal System.

1149—

*865 *Q.— Sri E. Ayyavu Reddy:—* Will the hon. Minister for irrigation and Power be pleased to state:

(a) whether any new inspection bungalow shave been constructed in tne K.C. Canal system; and

(b) if not, whether the Goveinment propose to construct such bungalows?

Sri. A.C. Subba Rpddy:—

(a) No, new inspection bungalows have been constructed in K. C. Canal system.

(b) There is no proposal to construct any new inspection bungalow.

శ్రీ ఇ. అయ్యవురెడ్డి :— సుమారు 5 కోట్ల రూపాయల ప్రాజెక్టు వున్నది Interior places ఇన్‌స్పెక్షన్ బంగళాలు అవసరంగా వున్నాయి. నంద్యాల నందికొట్కూరు ప్రాంతంలో ఇన్‌స్పెక్షనుకుపోతే ఎక్కడకూడ ఇన్‌స్పెక్షను బంగాళా లేదు. తూడిచర్ల చానల్ సిస్టంలో ఇన్‌స్పెక్షను బంగళా ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తారా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :— కె. సి. కెనాల్ సిస్టం క్రింద వున్నాయి. చీఫ్ ఇంజనీర్ కొత్తటూర్ వెలర్స్ బంగాళా అనవసరమని అభిప్రాయపడుతున్నారు

శ్రీ ఇ. అయ్యవురెడ్డి :— ఇవి చాలా కాలం క్రింద కట్టించినవి. కె. సి. కెనాల్ ఒరిజనల్ సిస్టం క్రింద కట్టించినవి కాని క్రొత్తగా ఆయకట్టు విస్తరించిన తరువాత interior places లో తూడిచర్ల ఛానల్ సిస్టం క్రింద ఎక్కడా లేవు. శ్రీశైలం ప్రాజెక్టు వచ్చినా ఉపయోగకరంగా వుంటుంది కనుక ఒకటి రెండు ఇన్‌స్పెక్షను బంగళాలయినా కట్టించడం అవసరమని ప్రభుత్వం గుర్తిస్తుందా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :— కె. సి. కెనాలు సిస్టం క్రిందవున్నాయి. ఇప్పుడు జీపులుకూడ వచ్చినాయి. అందువల్ల ఇన్‌స్పెక్షను బంగళాలు అనవసరమని నా అభిప్రాయం.

Kattacheruvu of Thumbakuppam.

1150—

*1029 *Q.—Sri P. Rajagopal Naidu (Put by Sri Ramachvndra Rao Desapande)*:—Will the hon. Minister for irrigation and Power be pleased to state:

(a) whether the Kattacheruvu of Thumbakuppam, B. Palem sub-Taluk, Chittoor taluk and district has been included in Third Five-Year Plan; and

(b) if so, whether the estimate has been sanctioned for the tank?

Sri A.C. Subba Reddy:—

(a) Yes, Sir.

(b) The proposals are still awaited from the Chief Engineer (Irrigation).

Bugga Anicut

1151

*2057 *Q.— Sri P. Rajagopvl Naidu (Put by Sri Ramachandra Rao Despande)*:—Will the hon. Minister for irrigation and Power be pleased to state :

(a) whethei Bugga Anicut in Chittoor district will be taken up for excution during this year (1962-63); and

(b) if not, the reasons therefore?

Sri A.C. Subba Reddy:—

(a) The construction of Bugga Anicut has already been taken up in 1959-60 and it is nearing completion.

(b) Does not arise.

శ్రీ యన్. వేమయ్య :— ఎస్టిమేటు ఎంత?ఎంతవిస్తీర్ణం సాగు క్రిందకు వస్తుంది ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :— ఇక్కడ ఇన్ఫరమేషను లేదు వేరే ప్రశ్న వేస్తే చెబుతాను.

Railway Gate Near Bhuvanagiri.

1152—

*345-C (1862-A) *Q.—Sri A. Ramachandra Reddy*:—Will the hon. Minister for Buildings and Highways be pleased to state:

(a) when the railwey gate crossing the railway line was provided near Bhuvanagiri, Nalgonda district; and

(b) the reasons for delay in opening the gate ?

The Minister for Buildings and Highways (Sri Mir Ahmad Ali Khan):—

(a) an (b): It has been reported by the Central Railways, Secunderabad that the matter has been taken in hand, and that the execution will commence in due course.

شری اے - رامچندرا ریڈی - گیٹ بن کر دس سال ھو گئے ہین ابتک نہین کھولنے کی وجہہ کیا ہے - اسکی وجہہ سے عوام کو تکلیف ہورہی ہے - سنٹرل گورنمنٹ اس بارے مین کب تک سوچے گی -

شری میر احمد علیخان - سنٹرل ریلوے کو تین ہزار روپیہ بھیج دئے گئے ہین - پلانس وغیرہ بھی بھیجرئے گئے ھین - کام ھاتھہ پر لینگے -

Shri A. Ramachandra Reddy :—How much time it will take ?

شری میر احمد علیخان - ٹائم نہین بتایا گیاہے کہ کب تک لینگے لیکن ہم اصرار کر رہے ہین کہ جلد تکمیل کیا جائے -

Sri S. Vemayya :—May I know, Sir, when the matter has been taken with the Central Government ? When the Government is expected to get a reply or whether any interim reply has been received by the Government ?

Sri Mir Ahmad Ali Khan :-We sent an estimate for 24 thousand, but they sent an estimate for six thousand. That is why we again wrote to them in July, some two years ago and we are reminding them that it should be done.

Sri V. Visweswara Rao :—Mr. Speaker, Sir, the Central Railway are widening their track and moreover they are doubling the track but they are not providing gates. Will the Government write to the Central Government to see that the gates are provided ?

Sri Mir Ahmad Ali Khan :—Particularly, about this gate I have answered—about this gate though they have fixed the gate, they are not opening it due to some to technical difficulty. But after the technical ifficulty is removed, they said, thay would open the gate.

Sri K. Govinda Rao :—May I know, Sir, as to how many places are there which require such gates in Andhra Pradesh ?

Sri Mir Ahmad Ali Khan :—I require a separate question.

Sri V. Visweswara Rao :—With regard to this gate, they have delayed it very long. The Central Railways are widening the track between Dornakal and Vijayawada and they are also doubling the track. Will the Government bring to the notice of the Central Government the need to construct, wherever necessary, the gates.

Sri Mir Ahmad Ali Khan :—For the construction of gates we have to provide the money and in the present circumstances we are not able to provide all the monies. Whenever we find convenience for providing the money, we may send up proposals.

Sri S. Vemayya :—The hon. Minister has said that there are some technical difficulties that stand in the way of opening the gates. Will the hon. Minister say what they are ?

Sri Mir Ahmad Ali Khan :— "I have to inform you that necessary drawing for provision of lifting of barriers at the above noted level crossing has been prepared and sent to the Chief Enginner, Central Railway, Bombay for approval and on receipt of which the necessary sanction of the Additional Commissioner of Railways Safety, will be obtained for opening the level crossing for traffic."

Sri V. Visweswara Rao :—Have they laid any condition that the State Government should maintain the Gate staff ?

Sri Mir Ahmad Ali Khan :—The Gate staff is maintained by the Railways themselves.

Sri S. Vemayya :—There are certain cases where the Central Government is insisting that the State Government have to maintain the whole gate staff when a new Gate is opened. If it is so, there may be a difficulty.

Sri Mir Ahmad Ali Khan :—For other railway gates, I need a separate question

Sri V. Visweswara Rao :—The hon. Minister in replying to this question has said that they have to provide the money. But when the Centrrl Government is providing the m ney for doubling the track, they have to provide the money for the construction of gates also. What is the position ?

Sri Mir Ahmad Ali Khan :—For approach roads, the State Government provides the money. When the level crossing is fixed, whaeve............ (Interruption)

Mr. Speaker :—When was the last reminder sent to the Central Government ?

Sri Mir Ahmad Ali Khan :—In February itself.

Construction of Under Bridge near Bhadrachalam Road Railway Station.

1153—

* (390) (1967) *Q.—Sri P. Satyanarayana*:—Will the hon. Minister for Buildings and Highways be pleased to state:—

(a) whether the Government has received a memo, dated 2nd October 1961 submitted by the Singareni Collieries Workers' Union during the Governor's visit to Kothagudem Collieries requesting for the construction of "Under-Bridge" near Bhadrachalam road railway station in Kothagudem town, Khammam district; and

(b) if so, the action taken thereon?

Sri Mir Ahmad Ali Khan :—

(a) Yes, Sir.

(b) It was decided that in view of financial stringency, the work should wait for better times.

Sri P. Satyanarayana :—In view of the importance of the colliery town, the major industrial centre, the whole traffic is obstructed due to absence of this under-bridge. Will the Government take up the job immediately ?

Sri Mir Ahmad Ali Khan :—The under-bridge costs 3 1/2 lakhs. For the present we have no sufficient funds for that.

Sri P. Satyanarayana:—Is it a fact that the railways are prepared to undertake the job immediately provided the Government is prepared to take up the approach road.

Sri Mir Ahmad Ali Khan :—Yes. Sir.

Sri S. Vemayya :—The hon. Minister states that for want of approach road only it is being delayed. Will he take up the issue once again and finish this as this is an important industrial centre?

Sri Mir Ahmad Ali Khan:—We have no money, Sir. 3 1/2 lakhs is required. The railways said that the entire sum should be borne by the State Government and we have no provision for that in the Third Plan?

Sri K. Govinda Rao:—With regard to these under-bridges, we are being told that the cost of the approach roads will have to be borne by the State Government or the concerned municipalities. Where the municipalities are prepared to pay the entire cost, is the Government prepared to include such schemes in the Third Plan?

Sri Mir Ahmad Ali Khan:—Yes. Sir.

شری کے ۔ یل ۔ نرسمها راو' ۔ جب رقم دیگئی ہے تو کام کی ذمہ داری بھی کتم گوڑم کالیریز پر کیون نہین ڈالی جاتی ۔

شری میر احمد علیخان ۔ کتم گوڑم کالیریز سے کامکی ذمہ داری کے بارے مین کہا گیا لیکن وہ کہتے ہین کہ ہمین انٹرسٹ نہین ھے کالیریز والے یہ کہتے ہین کہ ہمین اسکی زیادہ ضرورت نہین ھے ۔

Sri S. Vemayya:—May I know Sir, the cost of the bridge and the cost of the approach roads separately?

Sri Mir Ahmad Ali Khan:–2½ lakhs for the bridge and 1½ lakhs for the approach road

Publicity Literature to Village Panchayats.

1154—

* 1364 *Q.* *Sri E. Ayyapu Reddy*:—Will the hon. Minister for Law and Information be pleased to state:

whether the magazines and book-lets published by the Information Department are supplied to the Village Panchayats free of cost.

The Minister for Law and Information (Sri P.V. Narasimha Rao):—Copies of 'Andhra Pradesh' Journal are not supplied to Village Panchayats free of cost.

Copies of other publicity literature like book-lets and pamphlets brought out by this Department are sent to all District Public Relations Officers for distribution to Panchayats, among other bodies.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :— జర్నల్సు ఎన్నికాపీలను అచ్చు వేస్తారు? వాటిని పంచాయతీలకు పంపించకపోతే ప్రచారం చేయకపోతే దానివల్ల ఉపయోగం ఏమిటో శలవిస్తారా?

శ్రీ పి. వి. నరసింహారావు :— తెలుగు జర్నలు ఇప్పుడు 11-12వేల వరకు సర్క్యులేషను ఉంది. అందులో దాదాపు 9 వేలు పంచాయతీలకు పోతున్నది. పంచాయతీలు సంవత్సరానికి మూడు రూపాయలు యిచ్చి subscribe చేస్తున్నారు. నెలాఖరుగా ఇం 4-5 వేలు సర్క్యులేషను పెంచాలని targets యివ్వడం జరిగింది. సంవత్సరానికి మూడు రూపాయలు తక్కువ చందా కనుక అది పెద్ద కష్టం కాదు. అందుకని తీసుకుంటారు.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :— పంచాయతీలకు ఉచితంగా కాకపోయినా concessional rate ప్రకారం సప్లయి చేయడానికి ప్రయత్నాలు జరుగుతాయా?

శ్రీ పి. వి. నరసింహారావు :— ఉన్నదే మూడు రూపాయలు. అందులో concession ఏమిటి? 9 వేలు పంచాయతీల వారు తీసుకుంటున్నారు. ఇంకా సర్క్యులేషను పెంచాలని targets ఉన్నవి.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :— ఇప్పుడు జర్నల్సు సక్రమంగా అందడం లేదని, నాలుగైదు issues ఒకసారి పంపిస్తున్నారని complaints వచ్చినవి. వాటి గురించి ప్రభుత్వం విచారణ చేసినదా?

శ్రీ పి. వి. నరసింహారావు :— గౌరవ సభ్యులు ఇంక దేనిని గురించి చెబుతున్నారో కాని "ఆంధ్రప్రదేశ్" జర్నలు గురించి మాత్రం ఇదిజరగలేదు. ప్రతి నెల 5వ తారీఖున తప్పకుండా యిస్తూ అవుతుంది. ప్రతినెల 5-10 తారీఖు లోపల చందాదారులకు తప్పకుండా చేరుతుంది.

శ్రీ వి. విశ్వేశ్వరరావు :— అధ్యక్షా, Booklets డిస్ట్రిక్టు పబ్లిక్ రిలేషన్సు ఆఫీసరుకు పంపిస్తారు. ఆయనకు ఎన్ని కాపీలు పంపిస్తున్నారు. ఆయన పంచాయతీ బోర్డు ప్రెసిడెంటుకి యిస్తున్నారు. పంచాయతీలకు యివ్వడం లేదు. పంచాయతీలకు చేరేటట్లు చేస్తారా?

శ్రీ పి. వి. నరసింహారావు:— ప్రతి booklet కాపీల సంఖ్య ఒకేవిధముగా ఉండదు. వాటి ప్రాముఖ్యాన్ని బట్టి కొన్ని 50 వేలు, కొన్నిలక్ష, కొన్ని పది వేలు అచ్చు కొట్టిస్తాము. వాటిని డిస్ట్రిక్ట్ పబ్లిక్ రిలేషన్సు ఆఫీసరు బ్లాకులకు పంపిస్తారు. వాటిని distribute చేసే కర్తవ్యం S. E Oది. డిస్ట్రిక్ట్ పబ్లిక్ రిలేషన్సు ఆఫీసర పని బ్లాక్సుకి పంపడంతో సరిపోతుంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— Publicity material చాల వస్తున్నప్పటికీ ప్రజలకు అందడం లేదు. డిస్ట్రిక్టు పబ్లిక్ రిలేషన్సు ఆఫీసరు దగ్గర నిలవ ఉండపోతున్నవి. మూడు నాలుగు నెలల తరువాత పంపినందువల్ల ప్రయోజనం లేదు. అందుచేత కాపీలు త్వరగా పంపే ప్రయత్నం చేస్తారా ?

శ్రీ పి. వి. నరసింహారావు :— ప్రతి సంవత్సరం ఏ pamphlets ఎన్ని కాపీలు అచ్చు వేయాలో మొదటనే నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుంది. డిస్ట్రిక్టు పబ్లికు రిలేషన్సు ఆఫీసరు కార్యాలయంలో literature ఆగిపోతుందనడం ప్రస్తుతం సత్యం కాదు. ఈ మధ్య నేనుకూడా స్వయముగా పోయి clearance అవుతుందో లేదో కనుకున్నాను.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు :— ఈ పత్రాలు శాసనసభ్యులకు త్వరగా చేరుతున్నాయి గాని. జిల్లాలలో ఉన్న ఏజెంట్లకు రావడంలేదు. ఎందుచేతనో కలవిస్తారా ?

శ్రీ పి. వి. నరసింహారావు :— ఏ ఆలస్యం జరిగినా postel delay అవుతాయిగాని శాసనసభకు వేరే mailing list లేదు. ఏజెంట్లకు శాసన సభ్యులకు ఒకేలిస్టు, postal delays వలన ఆలస్యం జరిగితే చెప్పలేము.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :— డిస్ట్రిక్టు పబ్లికు రిలేషన్సు ఆఫీసరు దగ్గర ఇంకొక పోస్టాఫీసు పనిచేయించేకంటే ఇక్కడనుంచే పంచాయితి సమితికి పంపించేటట్లయితే బ్లాకు ఎక్స్‌టెన్షన్ ఆఫీసరు పంచటం జరుగుతుంది. ఖర్చు కూడా తగ్గుతుంది, కనుక ఆ విధముగా చేయిస్తారా ?

శ్రీ పి. వి. నరసింహారావు :— అధ్యక్షా, "ఆంధ్రప్రదేశ్" జర్నలును డైరెక్టరుగా చందాదారులకు పంపిస్తున్నాం. ఇతర లిటరేచరు గురించి ఎవరికి పంపించాలని వికరంగా ఒక mailing list లేదు. డిస్ట్రిక్టు పబ్లికు రిలేషన్సు

ఆఫీసరుకు పంపించితే pamphlets యొక్క ప్రాముఖ్యాన్ని బట్టి ఎవరెవరికి పంపాలో discretion ఉపయోగించుతారు. అందరికీ ఇక్కడనుంచే పంపించాలనడం సరియైనది కాదు.

శ్రీ వి. విశ్వేశ్వరరావు :— అధ్యక్షా, Journals విషయములో అట్లా చేయడము సరియైనది కాదని మంత్రిగారు చెబుతున్నారు, ఎన్ని కరపత్రాలు ప్రకటించేది సంవత్సరము మొదట్లోనే plan వేసుకొంటామని అంటున్నారు. ఏ పంచాయతీ వరకు వెళ్ళాలి, ఏది సమితివరకు వెళ్లాలి అనేది ప్రభుత్వానికి ఒక అభిప్రాయము వుంటుంది. ఆ దృష్టితోనే పంపిస్తే సరిపోతుంది కాని ఇక్కడ నుంచి District Public Relations Officer కు పంపడము జరుగుతున్నది. నాకు post లో వస్తున్నది. జిల్లా పరిషత్తు మీటింగుకు వెళ్ళినపుడు అక్కడ ఇవ్వడము జరుగుతోంది. ఇలా వృథా కాకుండా ఇక్కడ నుంచే post ద్వారా పంపిస్తే బాగుంటుంది. సమితి లెవెల్‌లో సమితి ఆపీసు బాధ్యతలు తగ్గిపోతాయి కాబట్టి ఇది ఆలోచిస్తారా ?

శ్రీ పి. వి. నరసింహారావు :— నేను ఇదివరకే మనవిచేశాను. Journals గురించి ఏమి ఇబ్బందిలేదు. Literature విషయములో ఎక్కడకు పంపాలనేది మొదటే నిర్ణయము చేయడానికి వీలుండదు. ఇంతవరకు అలాంటి అనుభవము లేదు. వారికే పంపించడము జరుగుతోంది. సభ్యులు చెప్పినది ఆచరణయోగ్యమయితే తప్పకుండా ఆలోచిస్తాము.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :— ఎవరెవరికి పంపాలనేది District Public Relations Officer నిర్ణయించనక్కరలేదు. సమితులకు పంపిస్తే అక్కడ ఎవ్వరికి ఇవ్వాలో వారికి తేలికగా distribute చేయడము జరుగుతుంది. Public Relations Officer ను ఒక Post Office క్రింద చేయడమనవసరము. Direct గా ఇక్కడనుంచే సమితులకు పంపినట్లయితే బాగుంటుంది. ఈ pamphlets M. L. A లకు పంపిస్తున్నారా లేదా అనేది నాకు అనుమానముగా ఉంది. నేను కైలునుంచి వచ్చేటప్పటికి నా టేబిల్ మీద ఏమీ pamphlets కన్పించలేదు. మిగిలినవారికి పంపిస్తున్నారేమో దీనిలో disseminate చేస్తున్నారేమో తెలియదుకాని M. L. A లు అందరికి పంపిస్తున్నారా లేదా తెలియచేయమని కోరుతున్నాను.

శ్రీ పి. వి. నరసింహారావు :— తెలుసుకొంటాను. ఇతర material M.L.As కి పంపిస్తున్నారా లేదా అనేది నాదగ్గర ఏమీ information లేదు. పంపిస్తున్నారనే నమ్ముతున్నాను. అయినా తెలుసుకొంటాను.

శ్రీ సి. డి. నాయుడు :— అధ్యక్షా, Publicity Department latest India maps war అనుసరించి లడక్, నేఫా ఏరియాలగురించి print చేశారా? వాటిని సభ్యులకు, సమితులకు, జిల్లా పరిషత్తులకు పంపించేదానికి ప్రయత్నము చేస్తారా ?

శ్రీ పి వి. నరసింహారావు :— ఆంధ్రప్రదేశ్ జర్నల్ గత నెల issue లో 2 maps ఇవ్వడం జరిగింది. ఇటువంటి maps పెద్దఎత్తున తయారు చేసుకొమ్మని కూడ చెప్పడం జరిగినది. District Public Relations Officer అక్కడ engineers ను పట్టుకొని కలెక్టరుయొక్క సహకారముతో పెద్ద ఎత్తున తయారుచేసి ప్రతి బ్లాకులోను display చేయాలని ఒకనిర్ణయము జరిగినది. అనతికాలములో అది కూడ చేస్తారని అనుకొంటాను. మా డిపార్టు మెంటు తరఫునుంచి ఆ జర్నల్‌లో మాత్రమే ఇచ్చాము.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :— అధ్యక్షా, 10, 11 వేల మధ్య జర్నల్స్ publish అవుతాయని, ప్రతి ఒక పంచాయతీకి supply అవుతుంది అని మంత్రిగారు చెప్పారు. ఈ 10, 11 వేలు ఎలా సరిపోతుందో తెలియకుండా వుంది. ప్రతి పంచాయతీకి supply చేసినపుడు 8 వేలు అయినా కావాలి. పంచాయతీని దృష్టిలో పెట్టుకొని జర్నల్స్‌ను publish చేసినట్లుగా కన్పించదు కాబట్టి ఆ లోటును సరిదిద్దడానికి ప్రయత్నిస్తారా ?

శ్రీ పి. వి. నరసింహారావు :— నేను చెప్పినది అది కాదు. తెలుగు జర్నల్స్‌యొక్క total circulation 10, 11 వేల మధ్య ప్రస్తుతము వుందని చెప్పాను. అందులో దాదాపు 8000 వరకు పంచాయితీలకు పోతున్నవి. అన్ని పంచాయితీలకు supply చేయాలంటే 16,17 వేల జర్నల్స్ కావలసి వుంటుంది. ఈ సంవత్సరము 20,000 వరకు circulation ను పెంచాలని target ఇచ్చాము కాని 20,000 అయ్యే అవకాశము కల్పించడము లేదు. 3,4 వేలు పెంచవచ్చు. 15,000 వరకు పోవచ్చునని ఆశిస్తున్నాము.

Dairy Farm at Narasampeta.

1155—

* 324 (1801) *Q—Sri A Venkateswara Rao*:—Will the hon. Minister for Agriculture be pleased to state :

(a) whether there is any proposal before the Government abolishing the Dairy farm established at Narasampet in Warangal district;

(b) if so, the reasons thereof ?

(c) the total amount so far spent by the Department on establishment charges and construction of buildings, etc.;

(d) the total number of cattle purchased so far and its total value; and

(e) the extent of land acquired for the purpose from the Forest Department ?

The Minister for Agriculture (Sri A. Balarami Reddy) :—

(a) No, Sir.

(b) Does not arise.

(c) Rs. 2,27,138.63 nP. during 1960-61 and Rs. 1,96,075.80 nP. during 1961-62.

(d) 122 head of cattle were purchased at a cost of Rs. 1,19,472/-.

(e) The entire Block No. II of Khanapur Reserve Forest area, measuring 1248 acres.

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు:— అధ్యక్షా, ఈ dairy farm లో పాలు ఎంత తయారు అవుతున్నది ? అమ్మకానికి పంపడములో ఏమైనా ఇబ్బందులు కలుగుతున్నవా ? కల్గుతున్నట్లయితే తొలగించ డానికి ప్రయత్నం చేస్తారా ?

శ్రీ ఎ. బలరామిరెడ్డి :— ప్రతి నెల షుమారు 390 నుంచి 400 సౌనులు పాలు తయారు అవుతున్నది. వరంగల్లు పట్టణానికి అమ్మకానికి పంపుతు న్నారు. వర్షాకాలములో కొన్ని వాగులు అడ్డము రావడము వల్ల పాలు పంపడా నికి ఇబ్బంది కలుగుతున్నది. కాబట్టి ఈ farm లో వున్న dairy unitని మాత్రం వరంగల్లు పట్టణానికి సమీపములో వున్న ఏదయినా ప్రాంతానికి మారిస్తే అక్కడ పాలు సరఫరా సులభముగా వుంటుంది. దాని వల్ల పాలు చెడిపోవు. నష్టము రాకుండా వుంటుంది— అని ప్రభుత్వము ఆలోచన చేస్తున్నది.

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు:— ఘనపురం వద్ద బ్రిడ్జి వుంది. ఆ బ్రిడ్జి నిర్మాణ మయితే పాలు నరాసరి వరంగల్లు పోవడానికి ఇబ్బంది వుండదు. P W. D. వారు take up చేస్తున్నారు. వ్యవసాయశాఖ డిపార్టుమెంటు వైపు నుంచి కూడ ప్రయత్నం చేస్తే తొందరగా ఆ బ్రిడ్జి నిర్మాణ మవుతుంది. ఆ ప్రయత్నము చేస్తారా ?

శ్రీ ఎ. బలరామిరెడ్డి:— బ్రిడ్జి నిర్మాణానికి తగు ప్రయత్నము చేస్తున్నాము.

శ్రీ కె. లక్ష్మీనరసింహారెడ్డి:— ఈ పాలు వినియోగదారులకు, త్రాగేవారికి ఇవ్వడము లేదు. హోటల్సుకు ఇస్తున్నారు పెద్ద వ్యయముతో పాడి పరిశ్రమ నెలకొల్పి హోటల్సుకు ఇవ్వడము వల్ల ఏమైనా లాభదాయకముగా వుందా ?

శ్రీ ఎ. బలరామిరెడ్డి:— ఈ farm గురించే ప్రశ్న అయితే హోటలుకు ఇవ్వడము లేదు. నరసంపేట హాస్టలుకు 18.6 పౌనులు ఇస్తున్నాము. Public at Narasampet 16 పౌనులు, sold to farm staff 7 పౌనులు, hostels at Warangal 140 పౌనులు, milk converted into butter 57.5 పౌనులు. దీన్ని బట్టి హోటల్సుకు ఇవ్వడము లేదని అర్థమవుతున్నది.

యస్. వేమయ్య:— అధ్యక్షా, ఈ farm లో పశువులను కొన్న ఖరీదు చెప్పారు. ఒక్కొక్క పశువు averge ని ఎంత పడింది ? ఏ రకము పశుసంతతి వున్నదీ తెలియ చేస్తారా ?

శ్రీ ఎ. బలరామిరెడ్డి:— ఇక్కడ Murra buffaloes 87 వున్నవి. Murra bulls 2 వున్నవి. మాల్వీఆవులు 25 వున్నవి. మాల్వీఎద్దులు 2 వున్నవి. Ongole Work bulls 6 వున్నవి. దీనికి మొత్తం ఖర్చు రు. 1,19,472/-లు.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు :—అధ్యక్షా. 120 పశువుల వరకు కొన్నాము అని చెప్పారు. అన్నీ బ్రతికే వున్నవా ?

శ్రీ ఎ. బలరామిరెడ్డి :—అన్నీ బాగా క్షేమంగానే వున్నవి.

శ్రీ జి. సి. వెంకన్న :—120 పశువులకు పోషణ establishment ఖర్చులు ఎంత ?

శ్రీ ఎ. బలరామిరెడ్డి:— 1960-61 లో ఈ farm స్థాపించబడినది. ఆ సంవత్సరము establishment charges ఏమీలేవు. Building acquisitionకుగాను రు, 65175/- లు ఖర్చు పెట్టినాము. Other charges (miscellaneous) రు 1651/- లు Feeding charges రు. 14087/- లు Machinnery and tools రు.68917 Purchase of live stock రు. 79207/- 1961–62 లో establishment charges రు. 21000/-లు పై చిల్లర. Buliding రు .17000/-లు చిల్లర Purchase of live stock రు.50000/-లు Feeding charges రు. 79000/- లు Machinery and tools రు. 9000/- లు.

శ్రీ జె. మల్లారెడ్డి:— ఈ పాడి కేంద్రాలు ప్రతి జిల్లాలోను వున్నవా ?

శ్రీ ఎ. బలరామిరెడ్డి:— ప్రతి జిల్లాలోను వున్నవని మాత్రము చెప్పలేను. స్టేటు మొత్తము మీద dairy farms 14 వున్నవి అని చెప్పగలను.

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు:— వర్షాకాలము రాక ముందే ఈ బ్రిడ్జి నిర్మాణానికి ప్రయత్నములు చేస్తారా ?

శ్రీ ఎ. బలరామిరెడ్డి:— ప్రయత్నము చేస్తున్నాము అని చెప్పాను.

Veterinary Hospital at Kaligiri Village.

115 —

* 472 (2130) *Q.—Sri K. Ramaiah Chowdary* :—Will the hon. Minister for Agriculture be pleased to state :

(a) whether any proposal is under consideration of the Government to establish Veterinary Hospital at Kaligiri village, Kavali taluk, Nellore district ; and

(b) if so, when it will be established ?

Sri A. Balarami Reddy :—

(a) No. Sir.

(b) Does not arise.

శ్రీ కె. రామయ్యచౌదరి :—ఇంతకుముందు కొంతకాలం అక్కడ ఒక టెంపొరరి యూనియన్‌ను పెట్టి ఒక డాక్టర్‌ను వేసి పశువులకు వైద్యం చేయిం

చాయి. ఇప్పుడు దానిని ఎందుకు ఎత్తివేశారు? ఉదయగిరి, ఆత్మకూరు, కావలి తాలూకాలకు అది బోర్డర్ కనుక అక్కడ మరల పెట్టటానికి ప్రయత్నం చేస్తారా ?

శ్రీ ఎ. బలరామిరెడ్డి :—అక్కడ టూరింగు బులెట్ పనిచేస్తున్నది. అక్కడ మూడు నెలలలో వున్న యావరేజ్ సంఖ్యను బట్టి అక్కడ డిస్పెన్సరీ పెట్టాలని డైరెక్టర్ వ్రాశారు కాని మూడు నెలలలో యావరేజ్ సంఖ్య బాగా లేదు కనుక ఒక సంవత్సరం వాచ్ చేసి తరువాత ప్రపోజల్స్ పంపమని వ్రాశారు. తరువాత ఆ ప్రపోజల్స్ పంపారు. కనుక అక్కడ రూరల్ డిస్పెన్సరీ పెట్టాలని ప్రయత్నం చేస్తున్నాము.

శ్రీ కె. రామయ్యచౌదరి :— అక్కడ హాస్పిటల్ పెట్టటానికి స్థలం కేటాయించారు. అక్కడి రైతులు రాయితోలి బిల్డింగ్ ప్రహరీగోడ కట్టటానికి ప్రయత్నం చేయాలని చెప్పారు. వారు రాయితోలి సున్నం తయారుచేసి వుంచారు. ఇట్టి పరిస్థితిలో దానిని విరమించటం బాగా లేదు కనుక వెంటనే తగు చర్య తీసుకొనటానికి ప్రయత్నం చేస్తారా ?

శ్రీ ఎ. బలరామిరెడ్డి :—రైతులనుండి, ఆ ప్రాంతంలో లాభ పడేవారి సహాయం వచ్చినప్పుడే అక్కడ డిస్పెన్సరీ పెడతారు 1961వ సంవత్సరంలో గూడూరులో ఒకటి, గుడుగుండ్ల గ్రామంలో ఒకటి పెట్టాము. ఆర్థిక పరిస్థితి బట్టి వారు చెప్పినచోట పెట్టటానికి ప్రయత్నిస్తాము.

శ్రీ యస్. వేమయ్య :—మంత్రిగారు ఏవో ప్రపోజల్స్ వచ్చాయని చెప్పారు. ఏమని వచ్చాయి ? హాస్పిటల్ పెట్టాలనా? ఈ సంవత్సరం మెటిరియలైజ్ చేయటానికి స్కోప్ వున్నదా ?

శ్రీ ఎ. బలరామిరెడ్డి :—రూరల్ డిస్పెన్సరీ పెట్టాలని ప్రపోజల్స్ పంపించారు. ఈ సంవత్సరం ఆ జిల్లాలో రెండు పెట్టాము. ఆ జిల్లాలో ఇప్పటికి 29 వెటర్నరి ఇన్‌స్టిట్యూషన్స్ వున్నాయి, నెల్లూరులో ఒక వెటర్నరి హాస్పిటల్, 5 స్టేషనరీ వెటర్నరి డిస్పెన్సరీలు, 17 మైనర్ వెటర్నరి డిస్పెన్సరీలు, రెండు రూరల్ వెటర్నరి డిస్పెన్సరీలు, ఒక టూరింగ్‌బులెట్, 3 వెటర్నరి ఫస్ట్ ఎయిడ్ సెంటర్స్ వున్నాయి. ఈ ఫస్టు ఎయిడ్ సెంటర్స్‌ను రూరల్ డిస్పెన్సరీలుగా మార్చటానికి ఆలోచనలో వున్నది. ఈ సంవత్సరం రెండు పెట్టాము. పై సంవత్సరం మిగతా వాటికి ప్రయత్నం చేస్తామని హామీ ఇస్తున్నాను.

శ్రీ జి. సి. వెంకన్న:—కావలి గ్రామానికి ఎంతదూరంలో వున్నాయి? కొద్దిదూరంలో వుంటే వారానికి పదిహేను రోజులకు ఒకసారి కాంపౌండర్‌ను పంపించి పశువులకు ట్రీట్‌మెంటు ఇచ్చే ప్రయత్నం చేస్తారా ?

శ్రీ ఎ. బలరామిరెడ్డి :—ఎంత దూరంలో వున్నాయో చెప్పలేను. కావాలంటే ఎక్కడెక్కడ హాస్పిటల్సు ఉన్నాయో ఆ జాబితా ఇవ్వగలను. కాని దానికి గాను టూరింగ్ యూనిట్ ఆ ప్రాంతాలలో తిరిగి పని చేస్తున్నది.

Government Dairy Farm at Visakhapatnam.

1157—

* 579 (2348) *Q—Sri G. Suryanarayana* :— Will the hon. Minister for Agriculture be pleased to state :

(a) the number of buffaloes and cows under the Government Dairy Farm at Visakhapatnam during 1959 and 1960 and 1961 respectively ;

(b) the profit and loss, as the case may be, resulting to the Government through the said Dairy Farm ;

(c) the number of staff in the said Farm; and

(d) the amount of expenditure incurred therefor ?

Sri A. Balarami Reddy :—

(a), (b), (c) and (d):— The information is placed on the Table of the House.

PAPER PLACED ON THE TABLE OF THE HOUSE.

(a)

Year	*Buffaloes*	*Cows*
1959	259	30
1960	251	38
1961	256	42

(b) The particulars of expenditure and receipts of the Farm far the last three years are as follows :—

Year	*Expenditure*	*Receipts*
1959–60	Rs. 5,17,626.00	Rs. 5,01,552.00

1960-61	Rs. 5,33,941.00	Rs. 4,94,527.00
1961-62	Rs. 6,80,632.45	Rs. 4,53,294.00

(c Permanent staff

		No.
1.	Superintendent	1
2.	Veterinary Assistant Surgeon	1
3.	Agricultural Upper Subordinate	1
4.	Upper Division Clerk	1
5.	Typist	1
6.	Boiler Mechanic	1
7.	Fieldmen	2
8.	Maistries	2
9.	Peons	3
	Total	13

Temporary staff

1.	Veterinary Assistant Surgeon	1
2.	Office Manager	1
3.	Veterinary Compounder	1
4.	Store Keeper	1
5.	Lower Division Clerks	2
6.	Fieldmen	2
7.	Farm Maistries	2
8.	Cashier	1
9.	Dairy Assistant	1
10.	Van Driver	1
11.	Van Cleaner	1
12.	Scooter Drivers	2
13.	Workshop Mechanic	1
14.	Pumpset Driver	1
15.	Human Compounder	1
16.	Mechanic cum Driver for Tractor	1
	Total	21

(d) Rs. 41,450.00 per annum

శ్రీ జి. సూర్యనారాయణ :—టేబుల్ మీద వుంచిన లిస్టు చూస్తే పతి సంవత్సరం కూడా ప్రభుత్వమునకు నష్టం వస్తున్నట్లు కన్పిస్తున్నది. దానికి కారణాలు ఏమిటి ? ఎక్కువగా లాభాలు రావటానికి ప్రభుత్వం ఏమైనా ఆలోచిస్తున్నదా ?

శ్రీ ఎ. బలరామిరెడ్డి :—1961-62 సంవత్సరంలో ఎక్కువగా నష్టం వచ్చినమాట వాస్తవమే. దానికి అనేక కారణాలువున్నాయి. ఆ ఫారంలో అక్కడ వున్న పశువులకు కావలసిన గడ్డిఉత్పత్తిచేసే అలవాటు వుంది. కనుక ఆ సంవత్సరం సుమారు 20 ఎకరాలు గడ్డిక్రింద వుండే భూమిలో కొత్త గడ్డి నాటటానికి ప్రయత్నం చేయటంలో గడ్డి ప్రొడక్షన్ తగ్గిపోయింది. అక్టోబరు మాసంలో కౌ పాక్స్ అనే వ్యాధి వచ్చింది. దానివల్ల పశువులకు ప్రమాదం లేదు కాని పాలు రాబడి తగ్గిపోయింది. ఆ సంవత్సరం ఎక్కువగా పశువులను కొనటం కూడా జరిగింది. వాటికి మేత ఖర్చులు ఎక్కువగా అయ్యాయి. అందు వల్ల నష్టం వచ్చిన మాట వస్తవమే. అంతేగాక అక్కడ సిబ్బంది ఎక్కువగా వున్నదన్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చింది. దానిని కూడా పరిశీలన చేస్తు న్నాము. ఆ సిబ్బంది ఖర్చును తగ్గించటానికి ప్రయత్నం చేస్తున్నాము. అంతేగాక అక్కడ సూపరింటెండెంట్‌ను పోస్టు చేస్తే ఆయన సమయానికి చేరలేదు. అందు వల్ల వేరే వారిని పోస్టు చేయవలసి వచ్చింది. అక్కడ, సిబ్బందిని తగ్గించి, నష్టం తగ్గించటానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకొంటుంది.

శ్రీ యస్. వేమయ్య :—కొత్తగడ్డి వేయటం వల్ల నష్టం వచ్చిందని మంత్రిగారు చెప్పారు. వున్న గడ్డిని తీసివేయమని, కొత్తగడ్డిని వేయమని చెప్పిన నిపుణులు ఎవరు? వారిమీద చర్య తీసుకొన్నారా?

శ్రీ ఎ. బలరామిరెడ్డి :—నిపుణులు చెప్పనక్కరలేదు. ఇట్ ఈజ్ ఎ క్వశ్చన్ ఆఫ్ కామన్‌సెన్స్. నాలుగైదు సంవత్సరాలకు ఒకసారి గడ్డి చెడి పోతుంది. అప్పుడు కొత్తగడ్డిని పెంచే ఆచారం వుంది. నాలుగైదు సంవత్సరాలకు ఒకసారి రెన్యూ చేస్తూవుంటాము.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :—పాలు ఏవరేజ్ ఈల్డ్ బాగా వున్నదా ?

శ్రీ ఎ. బలరామిరెడ్డి :—పాలు ఈల్డ్ గత సంవత్సరం తగ్గిపోయిందని మనవి చేశాను. అది పెంచటానికికూడా ప్రయత్నం చేస్తున్నాము. ఈ సంవత్సరం

వయసు దాటిన పశువులను అమ్మివేయటం జరిగింది. అందువల్లకూడా నష్టం తగ్గటానికి వీలుంది.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :—వచ్చిన పాలలో పబ్లిక్‌కు ఎంత ఇస్తున్నారు? గవర్నమెంట్ ఇన్‌స్టిట్యూషన్‌కు, గవర్నమెంట్ ఆఫీసర్స్‌కు ఎంత ఇస్తున్నారు?

శ్రీ ఎ. బలరామిరెడ్డి :—ఆ ఇన్‌ఫర్మేషన్ నావద్ద లేదు. కావాలంటే తరువాత ఇస్తాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఆవులు 1960 సంవత్సరములో 38, 1961వ సంవత్సరంలో 43 మాత్రమే వున్నాయి. కాని అక్కడ కంటికి 200, 300 వరకు కన్పిస్తున్నాయి. అవన్నీ లెక్కలోకి రావా ? రెండవది ఎకౌంట్స్ చూస్తే ఖర్చులు మొదట 5 లక్షలు, తరువాత 6 లక్షల 80 వేలు కన్పిస్తున్నది. ఆదాయం చూస్తే 5 లక్షలు, తరువాత 4 లక్షలు, తరువాత 4 లక్షల 80 వేలు వున్నది. లెక్కల్లో పొరపాటు కన్పిస్తున్నది. ఆవుల లెక్కలు కూడా సరిగా ఇవ్వలేదు. అందుకు కారణం ఏమిటో చెబుతారా ?

శ్రీ ఎ. బలరామిరెడ్డి :—6 లక్షల 80 వేల రూపాయలు ఖర్చుకావటానికి కారణం ఆ సంవత్సరం పశువులను ఎక్కువగా కొనటం జరిగింది. పశువుల సంఖ్య పెరిగినప్పుడు ఎక్కువగా మేతకు ఖర్చు అవుతుంది. అందువల్ల ఆ సంవత్సరం ఎక్కువగా ఖర్చు అయినమాట వాస్తవమే. అందువల్లనే ఖర్చులు తగ్గించటానికి ప్రయత్నం చేస్తున్నాము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—పశువులు కొన్నామని మంత్రిగారు చెబుతున్నారు. కొన్న పశువుల సంఖ్యచూస్తే తక్కువగా వుంది. డబ్బు లేదా చూస్తే లక్షలలో వుంది. పశువులు చూస్తే అక్కడ కన్పించవు. మరి గడ్డికి ఎక్కువ ఖర్చు అయిన దంటున్నారు. ఈ తేడాకు కారణం ఏమిటి ?

శ్రీ ఎ. బలరామిరెడ్డి :—1960–61వ సంవత్సరంలో 194 పశువులు వున్నాయి. 1961-62వ సంవత్సరంలో 204 పశువులు వున్నాయి. ఆ సంవత్సరం ఎక్కువ ఖర్చు అయినమాట వాస్తవమే. 1962-63 సంవత్సరంలో ఖర్చులు తగ్గించటానికి ప్రయత్నం చేస్తున్నాము, అందుకు వయస్సు మళ్ళిన పశువులను వేలం వేశాము. ఇప్పుడు వున్న పశువులు 154 మాత్రమే. అందువల్ల మేతఖర్చు

కూడా తగ్గుతుంది. ఈ సంవత్సరం కౌ పాక్స్ వ్యాధి కూడా లేదు. సిబ్బందిఖర్చు కూడా తగ్గించటానికి ప్రయత్నం జరుగుతున్నది. ఖర్చును తగ్గించటానికి ప్రభుత్వం సర్వవిధాలా ప్రయత్నం చేస్తున్నది.

శ్రీ కె. గోవిందరావు :—విశాఖపట్టణంలో మిల్క్ అవసరం చాలా వున్నప్పుడు అక్కడ బ్రిడ్జెస్ మొదలైన అవసరాలు లేకుండానే సరఫరా సాఫీగా జరగటానికి అవకాశం వున్నప్పటికికూడా దానిని కమ్మర్షియల్ అండర్ టేకింగా డెవలప్ చేయటానికి ప్రభుత్వం ఆటంక పడటం వల్ల ఇది జరుగుతున్నదని ప్రజలు అనుకొంటున్నారు. అది వాస్తవమా ?

శ్రీ ఎ. బలరామిరెడ్డి :—దానిలో కొంత నిజంవుంది. మన ఫారమ్స్‌లో రిసెర్చికూడా చేస్తున్నారు. అందువల్ల ఎక్కువ ఖర్చు అవుతున్నది. రిసెర్చికి ఎంత ఖర్చవుతున్నదో డైరి ఫారమ్స్‌కు ఎంత అవుతున్నదో ఆ లెక్కలు లేవు. కాని రిసెర్చినుండి డైరి ఫారమ్ సెక్షన్‌ను తీసి డైరి యూనిట్‌ను కమ్మర్షియలైజ్ చేసి కమ్మర్షియల్ యూనిట్‌గా తయారు చేయటానికి ప్రయత్నిస్తున్నామని మనవి చేస్తున్నాను. అది కొద్ది రోజులలో సాధ్యమవుతుంది. విడదీసినప్పుడు నష్టం వస్తే అప్పుడే మూసివేయవచ్చు. అప్పుడు విమర్శ లేకుండా పోతుంది.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు :—మన పాడి కేంద్రాలలో పశువులు ఎక్కువగా మేత తినడం, పాలు తక్కువగా ఇవ్వడం generalగా జరుగుతున్నది. పాల కేంద్రాలలో ఉన్న 450 పశువులలో వయస్సు మళ్లిన పశువులు ఎన్ని ఉన్నాయి. పడుచు పశువులు ఎన్ని ఉన్నాయి.

శ్రీ ఎ. బలరామిరెడ్డి :—వయస్సు మళ్లిన పశువులు ఎన్ని ఉన్నాయో, పడుచు పశువులు ఎన్ని ఉన్నాయో అక్కడికి వెళ్ళిచూస్తే తెలుస్తుంది. అది ఇక్కడ చెప్పటం కష్టము. కాని ఈ 450 పశువులలో సుమారు 150 పశువులు మాత్రం పాలు ఇచ్చేవి ఉన్నాయి. మిగతావి దూడలు. ఆ కేంద్రాలలో పాలు ఇచ్చేవే కాదు, పెంచడం ఉత్తమ జాతికి చెందినటువంటి పశువులను తయారు చేయడానికి అక్కడ ప్రయత్నం జరుగుతున్నది. కనుక అక్కడ పుట్టేటటువంటి దూడలు కూడా అక్కడ పెంచే కార్యక్రమము ఉన్నది. దాని వల్లనే ఎక్కువ డబ్బు ఖర్చు అవుతున్నది. నష్టం వస్తున్నది.

శ్రీ వి. సత్యనారాయణ :—Staff ఎక్కువగా ఉన్నందువల్ల, కొంత తగ్గించడం జరగగలదని అన్నారు. ఈ staff ఎక్కువగా ఉండినందువల్ల

నష్టము వచ్చిందా, లేక అక్కడ పశువులు పాలు తక్కువగా ఇస్తున్నందువలన నష్టము వచ్చిందా ?

శ్రీ ఎ. బలరామిరెడ్డి :— అన్ని కారణాల వల్లనే నష్టము వచ్చింది.

శ్రీ జి. సి. వెంకన్న :—అధ్యక్షా, ఈ పశువులను పెంచడానికి ఖర్చు ఎక్కువ వస్తున్నది. ఆదాయం తక్కువ వస్తున్నదని చెపుతున్నారు. ఆ పశువులకు ఏదో జబ్బు వస్తుందని చెప్పారు. జబ్బువస్తే సహజంగా పాలు తక్కువ ఇస్తాయి. కాబట్టి ఆ జబ్బు రాకుండా ఏదైనా preventive necessary ను ప్రభుత్వం తీసుకోడానికి ప్రయత్నిస్తుందా?

శ్రీ ఎ. బలరామిరెడ్డి :— Cow foxకు preventive లేదండి. అది వచ్చినప్పుడు, కొన్ని రోజులు మందిస్తే తగ్గిపోతుంది. కాని దానివల్ల ఏమీ ప్రమాదం లేదు. దానిని prevent చేయడానికి మాత్రం ఏమీ లేదు.

శ్రీ జె. మల్లారెడ్డి :—మన రాష్ట్రములో ఉన్న ఈ 14 పాత కేంద్రాలలో, ఎక్కువ లాభదాయకమైన పాడి కేంద్రము ఏదండీ ?

శ్రీ ఎ. బలరామిరెడ్డి :—ప్రత్యేక ప్రశ్న వేయవలసి యుంటుంది.

శ్రీ సి. డి. నాయుడు :— మంత్రిగారు ఈ dairy farm లో she-buffalloes లెక్క, ఆవుల లెక్క మాత్రం ఇచ్చారు. ఎద్దుల లెక్క ఏమీ ఇందులో లేదు. ఎద్దుల లెక్కలు కూడా వీటిలో ఉన్నాయా ?

శ్రీ ఎ. బలరామిరెడ్డి:— వాటిలో ఎద్దులు, దూడలు కూడా ఉంటాయండి. అది సహజమే.

శ్రీ తెన్నేటి విశ్వనాథం:—ఈ expenditure యొక్క break up చెప్పగలరా ?

శ్రీ ఎ. బలరామిరెడ్డి:— నా దగ్గరవున్న లెక్కలుచదివితే, అర్ధగంట పడుతుందండి.

శ్రీ తెన్నేటి విశ్వనాథం:— Table మీద పెట్టించండి.

Mr. Seaker:— Yes, it may be laid on the Table on the House

శ్రీ పి. గున్నయ్య:— అధ్యక్షా, నేను చాలా dairy farms కు వెళ్లి చూస్తున్నాను. మన ఆంధ్ర దేశంలో మంచి ప్రాముఖ్యమైనటువంటి విశాఖపట్టణంలో అక్కడ dairy farming అభివృద్ధి చేయడానికి ప్రభుత్వము కృషి చేస్తున్నది. బాగా ఉన్నది. కాని ఈ రెండు మూడు ఏళ్ళ లెక్కల బట్టి, ఈనాడు ఎన్ని పశువులు ఉన్నాయి. అవి ఎన్ని పాలు ఇస్తున్నాయి వాటికి ఎంత ఖర్చు అవుతుందని అక్కడ నేను అడిగితే ఆ clerk నాకు ఆ లెక్క తెలియదు. అని జవాబు ఇచ్చాడు. కాబట్టి అదంతా mis-management జరుగుతున్నది, అందువల్ల అక్కడ ఒక మంచి Officer ను, I. A. S. Officer ను నియమించి ఆ dairy farm ను అభివృద్ధి చేసి, దానిని ఒక ఆదర్శమైనటువంటి పాడి కేంద్రముగా చేయడానికి ఏర్పాటు చేస్తుందా ?

శ్రీ ఎ. బలరామిరెడ్డి:— మేము అన్ని విధాలా సక్రమమైనపద్ధతులలో వీటిని నడపటానికి కృషి చేస్తున్నాము. కాని ఆవిధంగా indifferentగా behave చేసినవారు ఎవరో వారి పేరు చెప్పితే, అతని మీద తప్పక చర్య తీసుకుంటాము.

శ్రీ టి. కె. ఆర్. శర్మ:— ఈ dairy farm కు కేంద్ర ప్రభుత్వము నుంచి ఆర్థిక సహాయం ఏమైనా వస్తుందా ?

శ్రీ ఎ. బలరామిరెడ్డి:— Dairy farmsకు ఏమీ లేదు. Reserach కు మాత్రం వాళ్లు సహాయం చేస్తున్నారు.

శ్రీ టి. నారాయణరెడ్డి:— రాజేంద్రనగర్‌లో పాల నుంచి వచ్చివెన్న తీసి అమ్ముతున్నారు. అందులో Vitamins ఏమీ లేవు. ప్రభుత్వమే ఇట్లా మోసము చేసి అమ్మేటప్పుడు, public ను ఎట్లా ఆరికట్టుతారు?

శ్రీ ఎ. బలరామిరెడ్డి:— రాజేంద్రనగర్‌లో ఒక milk supply scheme ఉన్నది. హైదరాబాదుకు supply చేయడానికని, అక్కడ ఉండేటటువంటి పాలు హైదరాబాదు సిటీకే చాలవు. మరి అక్కడ వెన్న తీస్తున్నారు అని చెప్పుతున్నారు. దానిలో vitamins లేవని చెప్పుతున్నారు. వెన్నలో vitamins లేక పోవడం మా తప్పుకాదేమో. కాని ఆ విషయం మా దృష్టికి ఇంత వరకు రాలేదు. అది ఈ వేళ చెప్పుతున్నారు.

ఒక గౌరవ సభ్యుడు:—ఇప్పుడు ఈ గడ్డి పెంపకానికి ఈ dairy farms లో ఎంత సిబ్బంది ఉన్నది. వారికి నెలకు ఇచ్చేజీతాలు ఎంత ?

శ్రీ ఎ. బలరామిరెడ్డి:— మొత్తము సిబ్బంది 50 మంది ఉన్నారు. అందులో గడ్డికి ఎంతమంది పని చేస్తున్నారో, farm లో ఎంత మంది పని చేస్తున్నారో చెప్పడం కష్టము. మొత్తం 50 మంది ఉన్నారు. వాళ్ళను కూడా తగ్గించాలని ప్రయత్నం చేస్తున్నాము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— వాటిలో దుబారా జరిగిందని, కొత్త officer ను వేశారని అన్నారు. పాత ఆఫీసరు వల్ల దుబారా జరిగి ఉంటే, అతని మీద ఏమి చర్య తీసుకున్నారు.

శ్రీ ఎ. బలరామిరెడ్డి:—పాత officer ను వేశారంటే. ఆయన leave పెట్టేశాడు. అయితే, అక్కడ వేరే Veterinary School ఉన్నది. ఆ school యొక్క Principal నేa dditional గా అక్కడ పెట్టినాము. ఇప్పుడు వేరే ఒకరిని కూడా post చేస్తున్నాము. దుబారా అయిందని నేను చెప్పలేదు. ఎక్కువ ఖర్చులు అయి ఉంటె, వాటిని తగ్గించడానికి ప్రయత్నము చేస్తున్నాము.

Poultry Development Schemes in Srikakulam District.

1158—

* 709 (2598) *Q.—Sri P. Gunnayya* :—Will the hon. Minister for Agriculture be pleased to state :

(a) the number of poultry development schemes in Srikakulam district ;

(b) the amount of expenditure incurred therefor by the Government during 1961-62 and 1962-63 respectively ; and

(c) whether any income is being derived by the Government from the said schemes ?

Sri A. Balarami Reddy :—

(a) Three

(b) 1961-62 ... Rs. 7465.30

1962-63 ... Rs. 4078.57 nP.

(c) Rs. 3203.71 nP. for the period from 1-4-61 to 30-10-1962.

(ఏ) 3

(బి) 1961 62 సంవత్సరంలో రు. 7465.31

1962-63 సంవత్సరంలో రు. 4078/-

(సి) పీటి వల్ల ఆదాయం 30-10-61 వరకు రు. 3203.71 న.పై.

శ్రీ పి. గున్నయ్య:— మూడు కేంద్రాలు ఉన్నాయని పూజ్యులు మంత్రిగారు సెలవిచ్చారు. ఈ మూడు కేంద్రాలలోను 1961-62, 1962-63 లో మూడు వేల రూపాయలు ఆదాయం వచ్చిందని అన్నారు కాని ఈ కేంద్రాలలో ఉన్నటువంటి లాభము నాకు అంతగా కిన్పడడం లేదు. గ్రామాదులలో పేదవారికి subsidy గాని అప్పులు గాని ఇచ్చి ఆ కోడి పెంపకాన్ని అభివృద్ధి చేయటానికి ప్రభుత్వము ఏమైనా ఏర్పాటు చేస్తుందా ?

శ్రీ ఎ. బలరామిరెడ్డి:—ఇందులో నష్టం వస్తుందని తెలిసి, గుమ్మా అనే ఊరిలో ఉన్న కేంద్రాన్ని కూడా మూసి వేసినాము. ఇప్పుడు ప్రభుత్వము ఉత్తమ జాతికి చెందినటువంటి కోళ్ళను గ్రామాలలో పెంచడానికి, Blocks ద్వారా ప్రయత్నం చేస్తున్నది. ఈ కార్యక్రమం ఇ చుమించు అన్ని Blocks లో కూడా జరుగుతున్నది. సుమారు 149 Blocks లో దేనికి హెచ్చుగా కొంతమందికి training ఇచ్చి ఒక మనిషికి 600 రూపాయలు subsidy, అక్కడ మేతకు గాని, ఆ birds ను కొనేదానికిగాని, వాటికి మంచి ఇళ్లు ఏర్పాటు చేసేదానికిగాని ఇస్తున్నారు. అంతె పెద్ద poultries పెట్టే వారికి చిన్నవారికి subsidy rates లో కోడి పుంజులను ఇచ్చే దానికి ప్రయత్నం చేస్తున్నాము. ఈ కృషి అంతా కూడా Blocks ద్వారా జరుగుతున్నవి ఈ కార్యక్రమం చాలా జాస్తీగానే జరుగుతున్నది.

శ్రీ పి. గున్నయ్య:— ఈ కోడిపెట్టలు ఒక్కొక్కటి 9 రూపాయలు 10 రూపాయలు ఈ విధంగా అమ్ముతున్నారు. అంత మొత్తము కాకుండా, దాని ఖరీదు 4 రూపాయలు చేసి గ్రామాలలో పేదవారికి, పెద్దవారికి కొనుక్కొనే ఏర్పాటు చేయిస్తారా ?

శ్రీ ఎ. బలరామిరెడ్డి:— Blocks లో subsidy rates కే అమ్ముతున్నారు. Farms లో direct గా ఎవరైనా కొనుక్కుంటె మాత్రము 9 రూపాయలు తీసుకొంటారు. కాని Blocks ద్వారా ఇది గ్రామాలకు supply చేయబడినప్పుడు, subsidy rates తోనే చేస్తున్నారు.

Poultry Breeding and Fish Rearing Industries in Samithis.

1159—

* 773 (2734) *Q.— Sri P. Gunnayya :*—Will the hon. Minister for Agriculture be pleased to state :

(a) the number of Samithis in which Poultry-breeding and fish-rearing industries have been established in the State of Andhra Pradesh : and

(b) whether poultry-breeding and fish industries are being developed at village level ?

Sri A. Balarami Reddy ;—

	Poultry Breeding Industries	*Fish Rearing Industries*
(*a*)	In all the 339 Samithis so far established.	61 Samithis

(*b*) Poultry Breeding .. Yes, Sir.

Fish Industries ... No, Sir.

Minimum Wages to the Factory Workers in Nellore District.

1160—

* 1407 *Q.— Sri G. C. Kondaiah* :—Will the hon. Minister for Labour and Transport be pleased to state :

(a) whether it is a fact that the owners of factories in Nellore distirct are not paying the minimum wage to the workers though they obtain their signatures to the amount fixed by the Factory Act ; and

(b) whether there are any representations on the same made to the Goverment ; and

(c) if so, what steps the Government propose to take to implement the Factory Act ?

The Minister for Labour and Transport (Sri B. V. Gurumurthy) :—

(a) No such complaints have been received by Government.

(b) No. Sir.

(c) Does not arise.

Working Hours of Hindumata Biscuits Factory.

1161—

* 1412 *Q.— Sri P. V. Ramana :*—Will the hon. Minister for Labour and Transport be pleased to state :

(a) whether it is fact that the workers of Hindumata Biscuits Factory are working from 7 a. m. to 7 p. m.; and

(b) if so, what action has been taken by the concerned Labour Officer ?

Sri B. V. Gurumurthy : —

(a) No. Sir.

(b) Does not arise.

Amendment to the Payment of Wages Act .

1162—

* 2743 *Q.—Sri S. Vemayya:*—Will the hon. Minister for Labour and Transport be pleased to state :

whether it is a fact that there are proposals to amend the Payment of Wages Act to give effect to " 26 days wage" instead of monthly wage ?

Sri B. V. Gurumurthy :—No, Sir.

Copyists in the Revenue Department.

1145—

* 2761 *Q.—Sri G. Ramulu* :—Will the hon. Minister for Revenue be pleased to state :

(a) the number of copyists in all the offices of the Revenue Department in the State;

(b) whether the Government are paying any amount to them towards salary; and

(c) if not, whether any proposal is under consideration of the Government to pay them salary in future ?

A.—

(a) 130 out of which 6 are piace time workers.

(b) In Andhra region the copyists are paid a fixed salary ranging from Rs. 12 to 15/- per month. They are also paid D. A. Rs. 30/- per month; In Telangana regio no fixed salary is paid to the copyists.

(c) Proposals for uniform payment of pay and D. A. to the copyists in both the regions in both the regions of the State are under consideration of the Government.

BUSINESS OF THE HOUSE

శ్రీ టి. పోతరాజు :— అధ్యక్షా, Point of information, Gold control orders అమలు జరిపిన పర్యవసానంగా స్వర్ణకారుల సమస్యలగురించి discussion allow చేయగోరి రూలు 70 క్రింద నోటీసు ఇచ్చాను.

Mr. Speaker :—Hon. Chief Minister was not in the Headquarters till day before yesterday. He is here now. I am allowing two hours discussion ; in consultation with the Leader of the House, I will fix sometime.

శ్రీ వి. సత్యనారాయణ :— స్వర్ణకారుల సమస్య చర్చించుటకు adjournment motion కు notice ఇచ్చాను.

Mr. Speaker :— I disallowed all adjournment motions.

శ్రీ టి. కె. ఆర్. శర్మ :— గత శాసనసభ్యులు లక్ష్మీనారాయణ రెడ్డి గారి మృతిగురించి ఈ సభలో సూచించవలసినదిగా తమతో మనవిచేసుకొన్నాను.

Mr. Speaker :— You can move it. Unfortunately, the resolution is not ready.

మొదటి రోజుననే జ్ఞాపకం చేసియుంటే బాగుండేది. నేను కూడ మరచి పోయినాను, unfortunately.

Day after tomorrow we will move it.

Sri Sanjiva Reddy :— Unfortunately, I too had forgotten. Sri Lakshminarayana Reddy, an ex-M.L.A.-Poor man, he died suddenly. I am really sorry. We will have the resolution day after tomorrow: I have no objection.

శ్రీ జి. రాములు :— అధ్యక్షా, నేనొక నోటీసు కొరుట్ల పంచాయతి సమితి అధ్యక్షునికి సంబంధించిన విషయంపై ఇచ్చాను.

Mr. Speaker :— Hon. Members need not ask in the House as to what has become of their adjournment motions or call-attention notices or any other notices. Once you give a notice, you will certainly get an endorsement. There is no point in every Member getting up and asking as to what has become of the notice of motion given by him. You will get endorsement, if it is under Rule 74; you will get the reply in a day or two I do not remember whether I have admitted your notice or not. Anyhow, you will certainly get a reply.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— అధ్యక్షా, ఒక పాతప్రశ్నకు— భూదానం గురించిన దానికి, జవాబు ఇచ్చారు. అప్పుడు నేను లేకపోయాను. ఆ బిల్లు ఎప్పుడు వస్తుందో చెప్పగలరా ?

Mr. Speaker :—The Bill which is intended for the entire State is now under re-drafting.

Sri Vavilala Gopalakrishnayya :— I think the Minister for Revenue is the concerned Minister. Unfortunately, he is not here. If he is here, he will be in a position to inform us.

Mr. Speaker :—You raise the question tomorrow when he is here and he will be able to tell us what is the position about that Bill.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— ఎల్లుండి అడుగుతాను.

శ్రీ యస్. వేమయ్య :— గోపాల కృష్ణయ్య గారు అడిగినదానికి Table మీద information పెట్టారు. ఆంధ్ర పరియాకు రూల్సు లేవని, తెలంగాణా పరియాకు ఉన్నవని అన్నారు, దానినిగురించి రెవిన్యూ మంత్రిగారు enlighten చేస్తే సరిపోతుంది.

Mr. Speaker :—When the Minister is present in the House, you raise that question.

Announcement
re :— *Budget Programme*

Mr Speaker :— I have got two announcements to make. The first is regarding the decisions of the Business Advisory Committee's meeting which was held on 20th February 1963. The demands for the year 1963-64 will be taken up in the following manner :

DEMAND No./NOS.	SUBJECT	NO. OF DAYS ALLOTTED.	DATE/DATES
I	Land Revenue	Two days	4th and 5th March, 1963.
X	District Administration and Miscellaneous		
XLII	Compensation to Zamindars.		
XX	Agriculture	Two days	6th and 7th March, 1963.
XXI	Fisheries		
XXII	Animal Husbandry		
XXXVIII	Forest Department		
XLIV	Capital Outlay on schemes of Agricultural Improvement and Research		
LI	Capital Outlay on Forests		
XXV	Community Development Projects National Extension Service and Local Developmental Works	One day	8th March, 1963.
XXVII	Other Miscellaneous Social and Developmental Organisations		
XVII	Education	One day	9th March, 1963
XXIX	Interest on Capital Outlay on Multipurpose River schemes	Two days	11th and 12th March, 1963.
XXX	Irrigation		
XLVI	Capital Outlay on Multipurpose River Schemes		
XLVII	Capital Outlay on Irrigation		
XXXI	Electricity	One day	13th March, 1963.

XLVIII	Capital Outlay on Electricity Schemes.		
XXXII	Public Works	One day	14th March, 1963.
XLIX	Capital Outlay on Public Works		
II	Excise Department	Two days	15th and 16th March, 1963.
XXVIII	Welfare of Scheduled Tribes, Castes and other Backward Classes		
XXIV	Industries	Two days	18th and 19th March, 1963.
XLV	Capital Outlay on Industrial Development		
III	Taxes on Vehicles	One day	20th March, 1963
XXVI	Labour and Employment		
XVIII	Medical	One day	21st March, 1963.
XIX	Public Health.		
XLIII	Capital Outlay on Improvement of Public Health		
XI	Administration of Justice	Two days	22nd and 23rd March, 1963.
XII	Jails		
VIII	State Legislature	Two days	25th and 27th March, 1963.
IX	Heads of State Ministers and Headquarters staff		
	Discussion and Voting on Supplementary Estimates		28th March, 1963
	Appropriation Bills		29th March, 1963

Andhra Pradesh General Sales Tax (Amendment) Bill to be introduced on 29th March, 1963 and to be referred to the Select Committee on 30th March, 1963.

(Pause)

Mr. Speaker :—I have also to announce to the House that the latest hour for the receipt of cut motions from the Members is 3.00 P. M. on 28th February 1963 (Thursday). Such motions as are received afterwards will not be admitted.

Calling attention to a matter of urgent Pubic Importance.

re :—*Construction of Buildings on the road leading to Vemulawada.*

Mr. Speaker :—There is one notice under Rule 74, notice of which was given by Sri A. Ramachandra Reddy. Mr. Ramachandra Reddy will speak for a minute or two on his motion.

శ్రీ ఎ. రామచంద్రా రెడ్డి:— అధ్యక్షా, వేములవాడ వద్ద బ్రిడ్జి గురించి నేను ప్రభుత్వానికి కాలింగ్ ఎటెన్షన్ నోటీసు యిచ్చాను. దాని నిర్మాణానికి పూనుకొంటామని గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వం చెప్పినప్పటికీ దానిని నిర్మించటానికి ఇంతవరకు పూనుకోలేదు. వేములవాడ, తెలంగాణాలో చాలా హిస్టారికల్ ప్లేస్. ప్రతి సంవత్సరము వేలమంది యాత్రికులు ఆ స్థలానికి వెడుతూ ఉంటారు.

మిష్టర్ స్పీకర్:— ఉర్దూలో మాట్లాడండి; మంత్రిగారికి అర్థమవుతుంది.

شری اے رامچندرا ریڈی - مسٹر اسپیکر سر - ویمل واڑہ ضلع کریم‌نگر مین ایک هسٹاریکل پلیس هے وهان پر هزارون کی تعداد مین لوگ دیوتا کا درشن کرنے کیلئے جاتے هین لیکن وہان پر بریج نہ ہونے کی وجہ عبور و مرور مین تکالیف ہوتی ہے - گزشتہ کئی سالون سے حکومت وعدہ کرتی آرہی - اسمبلی فلور پر وعدے کئے گئے مگر ابتک حکومت نے کوئی کاروائی نہین کی - مین نے اسبات کو حکومت کی توجہ مین لانے کیلئے نوٹس دی ہے - اس سال کے بجٹ مین شریک کرکے اسکو پورا کرنے کیلئے مین یہ مسلہ منسٹر صاحب متعلقہ کی توجہ مین لایاہون -

The Minister for Buildings and Communications (*Sri Mir Ahmad Ali Khan*):— Sir, in June 1961, the work of construction of two bridges, namely, (1) at Mile 1/2 across Mulavagu and (2) at Mile 2/1 of the road leading to Vemulawada at an estimated cost of Rs. 7.5 lakhs was sanctioned by Government. This scheme could not, however, be taken up for want of funds

This work was, however, recommended to be taken up from the Additional Telangana Regional Committee funds in 1963-64 and 1964 65. Representation from the Temple Committee, Vemulawada requesting for the construction of link road connecting Vemulawada temple to Jagtial Shavazpalli road was also received. The two proposals, namely, (1 construction of bridges at Mile 1/2 at Mulavagu and at Mile 1/2 of the road leading to Vemulawada, and (2) formation of link road connecting Vemulawada temple with Jagtial-Shavazapalli road, were placed before the Sub Committee on Development of the Anhra Pradesh Regional Committee, at its meeting held on 2-1-1963. The estimated cost for the construction of the link road is about Rs. 6.00 lakhs. The Minister for Planning convened a meeting on 12—1—1963 at Karimnagar with the members of the Temple Committee, Vemulawada, and the Executive Engineer P. W. D. (R. & B.), Karimnagar, and it was decided that the formation of link road connecting Vemulawada temple with Jagtial-Shavazapalli road at a cost of Rs. 6 00 lakhs and also construction of the bridge at Mile 2/1 on the road leading to Vemulawada temple at a cost of Rs. 1.17 lakhs might be taken up for execution. The temple authorities also agreed to pay Rs. 1.6 lakhs as contribution for this work. Accordingly, the Chief Engineer (Highways) included this work in the list of works to be taken up in 1964-64 and 1963-65 from the Telangana surplus, at a cost of Rs. 7.17 lakhs. Orders in this regard will be issued shortly.

General Discussion on the Annual Financial Statement (Budget) for 1963—64.

శ్రీ వి.శ్రీకృష్ణ:—అధ్యక్షా, ఈ చర్చ ప్రారంభించే సమయంలో ఆర్థిక మంత్రిగారు ఇక్కడ లేకపోవటం విచారకరము.

మిష్టర్ స్పీకర్:— వారు ఇప్పుడే బయటకు వెళ్ళారు; వారు వస్తారు. మీరు మాట్లాడండి.

శ్రీ వి. శ్రీకృష్ణ:—మేము గత బడ్జెట్ సమావేశములో చాలా విషయాలు ప్రభుత్వ దృష్టికి తెచ్చాము: చాలా తీవ్రమైన విమర్శలు చేశాము. ఆ విమర్శల ఫలితం కొంతవరకు ఉన్నదనే అనుకోవాలి. మన ప్లానుయాలోకేషన్‌లో, పరిశ్రమలు ఎలక్ట్రిసిటీ, ఇరిగేషన్ విషయాలలో జరుగుతున్న అన్యాయాలు గురించి కేంద్ర ప్రభుత్వము యొక్క చిన్న చూపు గురించి గత బడ్జెట్ సమావేశములో యీ శాసనసభలో సభ్యులు చాలా వివరాలలో కూడిన విమర్శ చేయటంజరిగింది. దీనిని దృష్టిలో పెట్టుకొని మన ముఖ్యమంత్రిగారు మన ఆంధ్ర పార్లమెంటు సభ్యులను సమావేశపరచి మన రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయాలను గురించి (ముఖ్య మంత్రిగారు) సమాచారం అందించటం దీని విషయంలో కేంద్రంలో కృషి చేయాలని వారిని ఆదేశించటం కూడ జరిగింది. ఆ తర్వాత, మన ఆర్థిక మంత్రి గారు పత్రికా విలేఖరుల గోష్టిలో మాట్లాడుతూ శాసన సభలో సభ్యులు చేసిన విమర్శలను దృష్టిలో పెట్టుకొని మన ప్రణాళికలో ఉన్న కేటాయింపుల విషయంలో కొన్ని మార్పులు చేశామన్నారు. ధనికుల మీద ఎక్కువ భారం పడకుండా, పేదల మీదనే హెచ్చు భారం పడేటట్లు ప్రభుత్వం పన్నుల విధానాన్ని అవలంబిస్తోందని ఇక్కడ సభ్యులు చేసిన విమర్శ సరైనదేననే విషయాన్ని మరొకచోట ముఖ్యమంత్రిగారు తమ ఉపన్యాసంలో అంగీకరించారు. శాసన సభలో సభ్యులు చేసిన విమర్శలన్నీ మంత్రి వర్గం యీ రకంగా దృష్టిలో పెట్టుకొని, వాటిలో ఉన్న సరియైన సూచనలు పాటించినట్లయితే రాష్ట్రము యొక్క అభివృద్ధిలో శాసనసభ్యుల యొక్క పాత్ర చక్కగా నిర్వహించటానికి అవకాశం కలుగుతుంది. ఆ రకమైన వైఖరి తీసుకొన్నందుకు మంత్రి వర్గానికి అభినందనలు తెలియజేస్తున్నాను. అయితే ప్రభుత్వం చెప్పే విషయాలు ఆచరణలోకి ఎంత వరకు వచ్చాయి? వాటివల్ల రాష్ట్రంలో జరుగుతున్న పురోభివృద్ధి ఎంత ? మన ప్రణాళికా లక్ష్యాలను సాధించటంలో ఎంత వరకు ముందుకు పోయాము? అన్నది తెలుసుకోవాలంటే ఆర్థిక మంత్రిగారు ఇచ్చిన నివేదికను ఒకసారి పరిశీలించాలి. బడ్జెటు ఉపన్యాసంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల్ని సమీక్షించారు. 'Accuracy is the twin brother of honesty" మంత్రిగారికి దురుద్దేశం ఆపాదించటం నా ఉద్దేశ్యం కాదుకాని ప్రభుత్వశాఖలు ఇచ్చిన సమాచారాన్ని ఇక్కడ పెట్టే విషయంలోగాని, మొత్తం ఆర్థిక పరిస్థితులను తెలిపే విషయంలో గాని వారు ఒక —ఏరియల్ సర్వే చేశారని మాత్రం నేను చెప్పక తప్పదు. గతబడ్జెట్ సమావేశంలో వారిచ్చిన ఆర్థిక పరిస్థితుల సమీక్షను గురించి విమర్శిస్తూ అది స్టూడియో సర్వే అని చెప్పాము. ఈసారి ఆ విమర్శనుండి తప్పించుకోటానికి కాబోలు, పరి

యల్ సర్వే చేశారు. విమానం మీద పోతూ, వరదలు చూసినట్లుగా, ఎక్కడ పల్లం ఉందో, ఎక్కడ మిట్ట ఉందో, ఎక్కడ ఎంత లోతు ఉందో చూడనట్లుగా వారిచ్చిన సమీక్ష ఉన్నదని నేను చెబుతున్నాను. వారు "రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తృప్తికరంగానే ఉన్నదని చెప్పవచ్చును" అని ఒక స్వీపింగ్ జనరలైజేషన్ ఇవ్వటం—అది రాష్ట్రము యొక్క సమగ్ర పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఇచ్చినదికాదని చెబుతున్నాను. వారు వ్యవసాయోత్పత్తిగురించి చెబుతూ, కొన్ని కోట్ల స్టెమ్‌బోరర్ వల్ల కాస్త పంట తగ్గినా, మొత్తం మీద గత సంవత్సరం పంట తృప్తికరంగానే వుందని, ఉత్పత్తి వెనుకబడలేదని తెలియజేశారు, ఈ సంవత్సరం రైతాంగానికి పంటలో ఎంత నష్టం జరిగిందో సభ్యులు, మంత్రులు పర్యటనకు వెళ్లినప్పుడు గ్రామాలలో కనిపిస్తూనే ఉంది. నేషనల్ డిఫెన్స్‌ఫండ్ వసూళ్ళ సందర్భంలో మంత్రులు రాష్ట్ర మంతటా పర్యటన చేశారు. అయినప్పటికీ వాస్తవంగా ఏర్పడిన పంటల నష్టం గురించి ప్రభుత్వ దృష్టికి రాకపోవడ విచారకరము. గుంటూరు, కృష్ణాజిల్లాల్లో డెల్టా ప్రాంతం 12 1/2 లక్షల ఎకరాలు ఉంది. గుంటూరుజిల్లాలో ఆ భూములలో సగటున ఎకరానికి 7 బస్తాల పంట తగ్గిందనే అంచనా మాకుచేరింది. కృష్ణాజిల్లాలో ఎకరానికి సగటున 5 బస్తాలు తగ్గినట్లు మా వద్ద సమాచారం ఉంది. పశ్చిమగోదావరిజిల్లా డెల్టా ప్రాంతంలో 50 పర్సెంట్ పంట మాత్రమే పండినట్లు సమాచారం తెలుస్తోంది. మెట్టపంటలు కూడ ఇంత కంటె ఎక్కువ బాగున్నాయని చెప్పలేను. విశాఖ జిల్లాలో వరదల నష్టం జరిగింది. వరదల మూలంగా గాని, తెగుళ్ళ మూలంగా గాని రాష్ట్రం మొత్తం మీద పంటలు యీ సంవత్సరం చాలా తీవ్రమైన నష్టానికి గురైనవనే విషయం మంత్రి వర్గం దృష్టికి రాకపోవటం చాలా బాధాకరంగా ఉంది. ఆర్థిక మంత్రిగారు మాత్రం వ్యవసాయ ఉత్పత్తి గురించి పంటల గురించి సంతృప్తిని వెలిబుచ్చారు. ప్రభుత్వం వ్యవసాయం కొరకు యీ బడ్జెట్‌లో డబ్బు కేటాయించేటప్పుడు యీ వాస్తవ పరిస్థితులను దృష్టిలో ఉంచుకోవటం చాలా అవసరమని నేను ఉద్దేశపడుతున్నాను. నల్లగొండ వరంగల్ జిల్లాలలో లోగడ ఎకరానికి సగటున 12 బస్తాలు పండే పంట యీ సంవత్సరం 8 బస్తాలకు దిగిపోయిందనేది ప్రభుత్వ దృష్టిలో ఉంచుకోవాలి. గత సంవత్సరం స్టెంబోరర్‌కు ఏవో మందులు చల్లినప్పటికీ — తెగుళ్లవల్ల పంట కొంతవరకు నాశనమైన తర్వాత చివరిలో వేసినటువంటి పరిమల్ స్ప్రేవల్ల అంత ఉపయోగం లేకుండా పోయింది. ప్రభుత్వం యీ విషయాలన్నీ దృష్టిలో పెట్టుకొంటే ముందైనా జాగ్రత్త పడటానికి అవకాశముంటుందని మంత్రిగారికి మనవిచేస్తున్నాను.

(Mr. Deputy Speaker in the Chair)

ధరలు కూడ ఈ సంవత్సరం వరి ధాన్యానికి గత సంవత్సరం యి దేసిజన్‌కు పోల్చుకుంటే గుంటూరు, కృష్ణా జిల్లాల్లో బస్తాకు రెండు రూపాయల వరకు తగ్గినట్లు మంత్రిగారి దృష్టికి వచ్చి ఉండాలి. తెలంగాణాలో చూచినట్లయితే నాకు తెలిసినంతవరకు నల్లగొండ వరంగల్ జిల్లాల్లో పంట ధర క్వింటాల్‌కు 6, 7 రూపాయలు ఈ సంవత్సరం తగ్గింది. గత సంవత్సరం 36, 37 రూపాయలు ఉంటే, ఈ సంవత్సరం 26, 27 రూపాయలు ఉన్నది. వ్యవసాయ ఉత్పత్తిలో వచ్చిన సరుకుల యొక్క ధర కూడ ఈ సంవత్సరం తగ్గింది అనే విషయాన్ని గమనంలో ఉంచుకోవాలని మనవి చేస్తున్నాను. గత 8, 10 సంవత్సరాలలో ఈ సంవత్సరం రైతులు పడ్డ యిబ్బందులు ఎప్పుడూ పడలేదనే విషయం కూడ మంత్రుల దృష్టిలో ఉండాలి. ఒకవైపు పంట నష్టమై, ధరలు పడిపోతూ ఉంటే రెండవ వైపున పన్నుల భారం ఈ సంవత్సరమే చాల అధికంగా పడింది. దాని యొక్క బరువుతో కుంగి పోయే పరిస్థితి కనబడుతున్నదనే విషయం కూడా గమనించాలి. పాతబకాయిలు, సర్ చార్జీలు అన్నీ ఈ సంవత్సరమే వసూలు చేస్తున్నారు. దానికి తోడు గత శాసన సభలో pass అయిన Land Assessment Act ద్వారా పడిన పన్నుల వల్ల కూడా ఈ సంవత్సరం అదనపుభారం పడింది. వీటన్నిటికి తోడు దేశ రక్షణనిధి ఒకటి రైతాంగం ఐచ్ఛికంగా యిచ్చిన ప్రాంతాలు ఉన్నాయి. చాలా ఉత్సాహంగా దేశ రక్షణ కోసం యిచ్చిన ప్రాంతాలు ఉన్నాయి. దేశ రక్షణకని ఎకరానికి యింత అని levy వేసి శిస్తు కట్టినప్పుడు శిస్తు క్రింద జమ కట్టుకోకుండా National Defence Fund క్రింద జమ కట్టు కొన్న ఉదాహరణలు ఉన్నాయి. ఈ రకమైన భారం రైతాంగం మీదపడి యిబ్బంది పడుతున్న విషయం ప్రభుత్వ దృష్టిలో ఉండాలి. నిన్న పత్రికలో పడ్డది. నెల్లూరు జిల్లాలో రైతాంగం కట్టిన శిస్తు డబ్బులో నుంచి ప్రభుత్వ అధికారులు సూచించిన మేరకు ఎకరానికి యింత అని National Defence కొరకు మినహాయించి మిగతాదే శిస్తు క్రింద జమకట్టమని చెప్పి శిస్తుకు ఉండే claims తరువాత అట్టేపెట్టుకోవాలని చేసింది కూడ ప్రభుత్వ దృష్టిలో ఉండాలి. అలాంటిది అనేక చోట్ల జరిగినాయి. మంత్రిగారి స్వంత జిల్లాలో చిలకలూరిపేట, నెకరికల్లు వంటి గ్రామాల్లో కొన్ని అరెస్టులు కూడ జరిగి ఆ రకంగా వసూలు చేసిన పరిస్థితులు ఉన్నాయి. కార్మిక వర్గంగాని, రైతాంగంగాని, మధ్యతరగతిగాని చాల ఉత్సాహంగా ఐచ్ఛికంగా యిచ్చిన వసూళ్లు ఉన్నాయి. రాష్ట్రంలో లక్ష్యానికి మించి వసూలయిందంటే ప్రజల త్యాగం తెలుస్తుంది. అవన్నీ కాకుండా నిర్బంధమైన

వసూళ్లు కూడ అనేకచోట్ల జరుగుతున్నాయి. పంట విఫలం కావడం ధరలుత్పత్తి డ. పన్నుల పాతబకాయిలు వసూలు చేయడం, నిరుడు వేసిన అదనపు పన్నులు కట్టడం National Defence Collections లో ఉన్న నిర్బంధ వసూళ్లు మొదలైనవి రైతాంగం మీదపడ్డ భారాలన్నీ రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు పరిశీలించేప్పుడు ప్రభుత్వ దృష్టికి తీసుకోవాలని నా అభిప్రాయం.

బంజరు సాగుదార్ల విషయం చూద్దాం. చాలా సంవత్సరాల నుంచి సాగు చేసుకుంటున్నవారు ఉన్నారు అనేక సంవత్సరాల నుంచి పట్టాలు యిస్తామని ప్రకటనలు జరిగినాయి. వాటికి గడువు తేదీలు కూడ పెట్టుకున్నారు. పట్టాలు లేనందున పెనాల్టీలు వేసి, eviction నోటీసులు యిచ్చి ఈ రకమైన అలజడి రాష్ట్రంలో ఉన్నది. చాలా దారుణమైన పరిస్థితిని బంజరు సాగుదార్లు ఎదుర్కొంటున్నారు. దానిని కూడ ప్రభుత్వం దృష్టిలో ఉంచుకొని పరిశీలించాలని మనవి చేస్తున్నాను.

Whole-sale price index గురించి చెప్పినప్పుడు 2.1% గత సంవత్సరం పెరిగింది అని తెలవిచ్చారు. గత 10 సంవత్సరాలలో 26.5 శాతం పెరిగింది, ఇది వరకు పెరిగినదానికి అదనంగా యిప్పుడు యిది పెరిగింది అనేటట్లయితే ధరలు అదపులో లేకుండా పోయే పరిస్థితులు కలుగుతున్నాయని, ఈ రకంగా ధరలను అదుపులో పెట్టడంలో కూడ ప్రభుత్వం విఫలం అవుతున్నదని, దీనివల్ల జరిగే నష్టం చాలా ఉంటుందనే విషయం ప్రభుత్వం గమనించాలని చెపుతున్నాను. "Inflation is a mistress which devours its own lovers" అన్నారు ఒక ఆర్థిక వేత్త. ప్రజా శక్తికు జరిగే నష్టం ఏమిటో, ప్రజల కొనుగోలు శక్తి ఎలా పడిపోతుందో, ప్రజలయొక్క బాధలు ఎలా ఎక్కువ అవుతున్నాయనే విషయం కూడ ప్రభుత్వం ఆర్థిక పరిస్థితులు పరిశీలించేటప్పుడే చాల seriousగా తీసుకోవాలని నా అభిప్రాయం. ఈ సంవత్సరం విద్యుచ్ఛక్తి రేట్లు కూడ ప్రభుత్వం హెచ్చించింది. వ్యవసాయానికి గాని యితంత్రాగాని, యితర రాష్ట్రాలలో unit 0-5nPs ఉంటే మనకు రు. 0-8 nPs. చేశారు. ఉద్యోగ వసతులు కొంచెం క్షీణించినవనే విషయం కూడ బడ్జెటు ఉపన్యాసంలో అంగీకరించారు. కొంచెం అంటే ఎంత? ఆ statistics యివ్వకపోవడం మనదురదృష్టం. విషయం తెలిస్తే ఆందోళన ఎక్కువ అవుతుంది కాబట్టి ignorance is a bliss అని statistics యివ్వకపోవచ్చు. ఒకరకంగా పాలక వర్గానికి మంచిది అయితే కావచ్చును కాని మన కళ్ళ ముందు నిరుద్యోగ పటాలంలో ఈ సంవత్సరం అదనంగా పెరిగిందనే

విషయం మరువరాదు. Gold control వచ్చిన తరువాత ఏ వృత్తిలేక స్వర్ణకారులు 1,50,000 మంది నిరుద్యోగులై ఉన్నారు. విద్యావిధానంలో మనం చేసిన మార్పుల వల్ల compulsory education పెట్టిన మొదటి సంవత్సరంలో 3300 వరకు క్రొత్త ఉపాధ్యాయులను తీసుకొన్నారు. రెండవ సంవత్సరం 3500 కావాలని 3200 మందినే తీసుకున్నారు. మళ్ళీ విద్యా విధానంలో వైఖరి మార్చుకొని ఉపాధ్యాయులుగా ఉన్న వారిని బైటికి పంపించినవాళ్ళు 1600 మంది. ఉద్యోగవసతులను కల్పించాల్సిన సమయంలో యిలా వేలసంఖ్యలో నిరుద్యోగులను తయారుచేసే విధానాలు అసలు జరుగుతున్నప్పుడు ఉద్యోగవసతులలో కొద్దిగా ఏదో జరిగింది అనే పై పై పరిశీలన మంచిది కాదు. లోతుగా పరిశీలించి వాటికి తగిన మార్గాలు ఆలోచించాలి రెండు మూడు జిల్లాలలో I. L. T. D. పొగాకు కంపెనీ పనిచేస్తున్నది. వాళ్ళు తమ వ్యాపారంలో కొన్ని మార్పులు జరుపుకొని (పనిలేదనేది వాస్తవం కాదు) దానిని ఒకసాకుగా చెప్పి కొన్ని డిపోలు మూసివేసి, కొన్ని వేలమందిని I. L. T D. కంపెనీ ఉద్యోగం నుంచి తీసివేస్తున్నది. ఇతర పరిశ్రమల గురించి Labour demand వచ్చినప్పుడు మాట్లాడుదాము. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యచాల తీవ్రంగా ఎదుర్కొనే పరిస్థితి యేర్పడింది. మనం కల్పించే ఉద్యోగ వసతుల కంటె ఉద్యోగం నుంచి బైటికి వెళ్ళే వాళ్ళు జాస్తి అవుతున్నారు అనే విషయం ప్రభుత్వ దృష్టిలో ఉండాలి అని మనవి చేస్తున్నాను. కార్మిక రంగం పరిస్థితి అభివృద్ధి చెందింది అని ఉపన్యాసంలో వ్యాఖ్యానం చేశారు. దేనికి అభివృద్ధి ? పారిశ్రామిక శాంతి నెలకొన్న మాట వాస్తవం. కార్మికులయొక్క హక్కులను, వారియొక్క జీవిత ప్రమాణాలను పెంచడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలవల్ల కాదు. వారి జీవిత ప్రమాణం అభివృద్ధి పొంది కాదు. దేశరక్షణయొక్క అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని విపత్కర పరిస్థితులలో ప్రభుత్వానికి గాని, పరిశ్రమకుగాని యిబ్బంది కలిగించకూడదని, అధికోత్పత్తి లక్ష్యంగా పెట్టుకొని సమ్మెలు రాకుండా చేయడానికి ప్రయత్నం చేసిన కార్మికుల యొక్క దేశభక్తి కారణంగాని, ప్రభుత్వం కార్మికుల ఎడల చూపించిన ఉదారస్వభావం మాత్రం కాదు. 15 సంవత్సరాలుగా ప్రభుత్వం కార్మిక వర్గాన్ని మరచిపోయినా కార్మిక వర్గం మాత్రం దేశాన్ని మరచిపోలేదు. దేశానికి అవసరమైన పరిస్థితులలో పరిశ్రమలకు యిబ్బంది కలిగించకూడదనే వైఖరివల్ల జరిగింది. ప్రభుత్వమే కార్మిక వర్గాన్ని మరచిపోతోందనే విషయానికి ఒక ఉదాహరణ చెపుతాను. మన ముఖ్యపట్టణం హైదరాబాద్‌లోనే ఆల్విన్ మెటల్ వర్క్స్ ఉన్నది. బహుశః ఫిబ్రవరి ఒకటవ తేదీన కార్మికశాఖ

మంత్రిగారికి మెమొరాండం వచ్చిఉంటుంది. ఈపరిశ్రమయొక్క లాభాలు ఉత్పత్తి లెక్క వేస్తే, 1960-61 లో 2,76,00,000 ఉత్పత్తి జరిగితే దానికి వచ్చిన నికరలాభం రు 16,59,945. అందులో 10 లక్షలు పాత అప్పులు తీర్చుకోడానికి కేటాయించుతున్నారు. 1961-62 లో ఉత్పత్తి 3 కోట్లకు పెరిగింది. లాభం రు. 23,37,530లకు పెరిగింది. పాత అప్పులు చెల్లించవలసిన పనిలేదు. లాభం కళ్ళ ముందు కనబడుతున్నది. దేశంలో ఇంజనీరింగు పరిశ్రమ మొత్తంలో ఇక్కడి వేతనాలు తక్కువ. 1960-61లో 3నెలలు బోనసు యిస్తే ఈ సంవత్సరం వచ్చినలాభాన్ని బట్టి 4నెలలబోనసు, న్యాయంగాకార్మికులకు రావలసినది, యివ్వమని అడిగారు. బోనసు యివ్వకపోతే కనీసం interim bonus యిచ్చి మిగతా వివాదాన్ని arbitration కు వదలడానికి సిద్ధంగా ఉన్నామని మంత్రిగారికి తెలియజేయడం జరిగింది. అటువంటి కార్మిక వర్గంయొక్క న్యాయమైన కోరికను ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని పరిశీలించడానికి ప్రయత్నం చేయలేదు. ఇంకా యితర పరిశ్రమల విషయం తీసుకుంటే చాల ఉన్నాయి. వాటన్నిటిని దృష్టిలో పెట్టుకున్నప్పుడు, ఆర్థిక పరిస్థితులను గురించి బడ్జెటు ఉపన్యాసంలో యిచ్చిన పరిశీలన సక్రమంగాలేదని చాల పైపైన తేలిపోయిందనీ, అదికూడ వాస్తవ పరిస్థితులకు చాలదూరంగా ఉన్నదని చెప్పాలి. ముఖ్యమంత్రి మంత్రివర్గం, ముఖ్యంగా ఆర్థికశాఖ మంత్రి మన విధానాలను రూపొందించుకునేటప్పుడు యివి దృష్టిలో పెట్టుకొని చేయాలని చెపుతున్నాను.

ఇక బడ్జెటుకు వచ్చినప్పుడు మనకు బడ్జెటులో ముఖ్యంగా కనిపించేది vision of insecurity—అనిశ్చిత పరిస్థితి. మొత్తం బడ్జెటు చదివితే "అనుకుంటున్నాం' 'వినియోగములోనికి రావచ్చు'. 'ఆర్డర్సు పంపబడ వచ్చును', '1963—64లో రావచ్చును'.— అని యీ వరుసలో వుంది. ఈ విధమైన 'వచ్చు', 'వచ్చు' అనే చచ్చు కబుర్లతో మన ఆర్థిక పరిస్థితి బాగుపడదని మనవిజేస్తున్నాను. ఎందువలన యీ పరిస్థితి ఏర్పడిందనే ప్రశ్న వేసుకుని జాగ్రత్తగా ఆలోచించి నప్పుడు మనం అవలంబించే విధానాల్లోనే ఒక పెద్ద లోపము వున్నదనే విషయం స్పష్టం అవుతుంది. ఆ విషయాన్ని ప్రభుత్వం గమనించి. దానిని సవరించడానికి ప్రయత్నించి శాసనసభను, ఆంధ్ర ప్రజానీకాన్ని విశ్వాసంతో వుంచుకుని కృషిచేస్తే ప్రణాళికా లక్ష్యాలను కొంతవరకు సాధించడానికి వీలవుతుందని మనవిజేస్తున్నాను. మిగులు బడ్జెటు అని చూపించడం కొరకు రెవిన్యూ ఖాతాలో పది లక్షల రూపాయలు మిగులు చూపించారు.

'Apperances are deceptive' ఈ బడ్జెటును చూచి యిది మిగులు బడ్జెటు అని సంతృప్తి పడితే మాత్రం అది చాలా పొరబాటు అవుతుందని మనవి జేస్తున్నాను. ఆర్థిక మంత్రిగారు బడ్జెటును ప్రతిపాదించిన తరువాత ఒక పత్రిక సంపాదకీయంలో ఇలా ప్రశ్నించింది. "Are the finances of Andhra Pradesh getting deep into the red again?" వాస్తవానికి యిది మిగులు బడ్జెటేనా ? బడ్జెటును జాగ్రత్తగా పరిశీలించినపుడు నేను యింతకుముందు చెప్పినట్లు అనిశ్చిత పరిస్థితి విపరీతంగా కనబడుతున్నది. ఈ సమయములోనే గత సంవత్సరాలలో కొన్ని వివరాలను మన ముందున్న వివరాలతో పోల్చి చూడవలసిన అవసర మున్నది. 1957—58 సంవత్సర ములో రెవిన్యూ సర్ప్లస్ 7.22 కోట్లు వుంది. 1958 మార్చి 31 నాటికి 5.95 కోట్లు. 61—62వ సంవత్సరములో 1.38 కోట్లు. 62—63 వ సంవత్సరం మైనస్ బాలెన్సు 18.03 లక్షలతో ప్రారంభమైనది. ఈ మైనస్ బాలెన్సు 1963—64లో 9.78 కోట్లు అవుతుందని చెప్పుకోవాలి. రెవిన్యూ కాతాలో కాస్త మిగులు చూపించడముతో సరిపోదు. కాపిటల్ అక్కౌంటులో నున్న లోటును ఎట్లా భర్తీ చేసుకోవాలో కూడా ఆలోచించ వలసిన అవసరం వుంది. ప్రస్తుతం యిందుకు మార్గాలేవైనా వున్నాయా అని ఆలోచిస్తే తిరిగి కొత్త బిల్లులు కొన్ని తీసుకువచ్చి మరికొంత భారం ప్రజలపై వేసి రాబట్టుకోవాలి తప్ప మరొక మార్గం కనబడడంలేదు ఇదే సమయములో మన డెట్ సర్వీసెస్ గూర్చికూడ యోచించ వలసి యున్నది. 1961—62వ సంవత్సరములో 7.54 కోట్లు మనం ఒక్క వడ్డీక్రింద చెల్లించవలసి వచ్చింది. 62—63వ సంవత్సరములో 21.84 కోట్లు, 63—64 సంవత్సరానికి 27.50 కోట్లు అవుతుంది. అంటే 1963 మార్చికి 291.09 కోట్లు వున్న ప్రజాఋణం సంవత్సరం ముగిసే సమయానికి 311.84 కోట్లవరకు పెరిగే అవకాశ మున్నది. సంవత్సరంలో 20.75 కోట్లు పెరుగుదల. ఈ విధంగా అప్పుచేసి పప్పుకూడు తినే కార్యక్రమాన్ని యికనైనా మనం మాని, యీ భారాన్ని తగ్గించడానికి ప్రయత్నించ వలసివున్నది. అందుకు అవసరమైన వనరులను పెంపొందించు కొనవలసి యున్నది. కేంద్ర సహాయాన్ని అర్థించి అయినాసరే, ఇతర వనరులు సమకూర్చి అయినాసరే యీ ఆర్థిక క్లిష్ట పరిస్థితినుండి మనం బయటపడటానికి ప్రయత్నించకపోతే యీ భారం దినదినం మరింతగా పెరిగిపోయి చివరికి మనం పూర్తిగా మన వనరులనంతా వడ్డీక్రిందనే చెల్లిస్తూ ప్రణాళికలోని కార్యక్రమాలను ఏ మాత్రం పూర్తి చేయలేని పరిస్థితి పర్పడుతుందని మనవి జేస్తున్నాను. ఇందుకు

ఎంతో పట్టుదలతో మనం కృషిచేయవలసి యుంటుంది. అందులో మొదటి కార్యక్రమం ప్రస్తుతం మనం అనుసరిస్తున్న కొన్ని విధానాలను మార్చుకొనడం. ఈ విషయాన్ని వెంటనే గుర్తించడం అవసరమని ప్రభుత్వమునకు మరొకసారి మనవి జేస్తున్నాను.

ఇంక మన ప్రణాళిక వున్నది. Plan outlay మొత్తం 305 కోట్లకు నిర్ణయించుకున్నాం. మన రాష్ట్రానికి సంబంధించి యీ మధ్య National Council of Applied Economic Research వారు టెక్నో ఎకనామిక్ సర్వేజరిపి ఒక రిపోర్టును అందజేశారు. అది అచ్చుకూడ అయి వచ్చినది. మన రాష్ట్ర పరిస్థితిని జాగ్రత్తగా పరిశీలించి వారు కొన్ని సూచనలుకూడ చేశారు. అల్ ఇండియా పర్ కాపిటా యావరేజ్, దేశం మొత్తం తలసరి ఆదాయాన్ని, మన రాష్ట్రములో తలసరి సగటు ఆదాయాన్ని చెబుతూ రానున్న పది సంవత్సరాలలో యీ రెంటి మధ్యనున్న గావ్ ను కొంతవరకు తగ్గించడానికికొన్ని సూచనలు చేశారు. 1956లో మన రాష్ట్రములో ఆదాయం 768కోట్లు అయితే, దానిని 1971 నాటికి 1595కోట్లకు అంటే సంవత్సరానికి సగటున 5.5 శాతం అభివృద్ధి చేస్తేనేతప్ప యీ గావ్ ను పూడ్చటం సాధ్యం కాదని వారు చెప్పారు. అందుకు యిప్పుడు జరుగుతున్న ఉత్పత్తిని రెట్టింపు చేయాలి. ఈ విధంగా మనం సాధించినప్పుడే 1971కి దేశంలోసగటు తలసరిఆదాయం రు. 396కు పెరిగితే మనరాష్ట్ర తలసరి సగటు ఆదాయం రు. 380లకు పెరుగుతుంది. మన రాష్ట్ర 3వ ప్రణాళికాలక్ష్యాలు పూర్తయినా టెక్నో ఎకనామికల్ సర్వే యిచ్చిన స్థాయిని అందుకోలేము. కాని 3వ ప్రణాళికలో యీ పరిమిత లక్ష్యాలనుకూడా పూర్తి చేయ గలమా ? చేయలేమని యీ బడ్జెటును పరిశీలిస్తే తెలుస్తుంది. Plan Progress ను చూస్తే తెలుస్తుంది. ఆర్థికమంత్రిగారు యీ విషయాలను గూర్చి చెప్పవలసి వుంటుందని మనవిజేస్తున్నాను. ప్రణాళిక మూడవ సంవత్సరంలో వున్నాం. యింకా రెండు సంవత్సరాలకు మిగియున్నది. Total Plan outlay రు. 305 కోట్లు. Plan Phasing చూద్దాం. వరుసగా గతమూడు సంవత్సరాలలో మనంపెట్టుకున్న ఖర్చును చూస్తే—మొదటి సంవత్సరం 49.67 కోట్లు. రెండవ సంవత్సరం 52.54 కోట్లు. మూడవ సంవత్సరం 55.27 కోట్లు మొత్తం కలిపి ఈ బడ్జెటు ప్రతిపాదనలతోసహా 3 సంవత్సరాలకు 147.52 కోట్లు. మిగిలిన కాలెన్సు 147.52 కోట్లు వుంటుంది. ఇంకా రెండు సంవత్సరాలు గడపవలసి వుంది.

ఏటాదికి 74కోట్లు కావాలి. అంటే యిప్పటికన్నా 20 కోట్లు అదనం. ప్రస్తుత పరిస్థితులనుబట్టి యిదేవిధంగా మనం ముందుకు వెడితే యింక జోలిపట్టుకుని తిరగాలి. ఇప్పటికే రైతుపై భారం చాలా ఎక్కువగా వున్నది. దీనిని పూండ్చుకొనడానికి ఇంకా అతనిపైనే భారం వేయడానికి ఏ మాత్రం వీలులేదు. ఈ ప్రణాళిక జయప్రదంగా జరగడానికి గాను గత సంవత్సరం మేము కొన్ని సూచనలు చేశాము. ఇప్పుడు నేషనల్ ఎమర్జెన్సీ సందర్భములో ప్రణాళిక జయప్రదంగా నిర్వహించ వలసిన అవసరం ఎంతయినా ఉన్నది. ఆర్థిక మంత్రిగారు యీ విషయాన్ని దృష్టిలో పెట్టుకున్నారనుకుంటాను. అందుకు వారు చాలా పట్టుదలతో, జాగ్రత్తగా ప్రణాళికా లక్ష్యాల సాధనకు పూనుకుంటారని ఆశిస్తున్నాను.

ఈ సంవత్సరం మనం కూడగట్టుకోనవలసిన డబ్బు అసలు 64 కోట్లు అయితే దానిని 62.17 కోట్లకు కుదించారు. కేంద్ర సహాయం 42 కోట్లనుండి 34.40 కోట్లకు తగ్గిందన్నారు, 20.87 రాష్ట్రం సమకూర్చుకోవాలి అన్నారు. రివిన్యూమిగుళ్లు, ఋణాలు, డిపాజిట్లు అంతా 5.87 కోట్లు అన్నారు. రాష్ట్ర విద్యుచ్ఛక్తి సంస్థ ప్రజా ఋణం క్రింద అయిదు కోట్లు సమీకరించా లన్నారు. Deprefciation fund నుండి 40 లక్షలు వస్తుందన్నారు. మొత్తం ఆ విధంగా 11 కోట్ల 27 లక్షలు అవుతుంది. కురదలా 9 కోట్ల 60 లక్షలు. రెండుకోట్లు మోటార్ వెహికిల్స్ టాక్సు, సేల్సుటాక్సు మార్పులవల్ల అన్నారు. నాలుగు కోట్లు నీరాపాపులు, పట్టణములో వ్యవసాయేతర భూములపై పన్నుక్రింద అన్నారు. ఆ బిల్లులు వచ్చినప్పుడు చర్చ చేయవచ్చు. అమ్మకం పన్నుగూర్చి పకడ్బందీగా సవరణలు తెస్తామన్నారు. బిల్లు మాముందుకు వచ్చినప్పుడు వివరంగా చర్చ చేస్తాము. ఈ అమ్మకంపన్ను సవరణ బిల్లు విషయంలో ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు ఈ మధ్యనే ఒక ప్రకటన చేశారు. చిన్న వర్తకులకు యిబ్బంది కలిగించకుండా పెద్దవ్యాపారులపైన భారం పడే విధంగా సవరణ లుంటాయని చెప్పిన విషయం మంత్రిగారి దృష్టికి వచ్చి వుంటుందనుకుంటా. ఈ ఆదేశాన్ని ఎంతవరకు పాటిస్తారో ఈ సమావేశంలో ప్రవేశ పెట్టే బిల్లులో తెలుస్తుంది. ప్రణాళికలో రచించుకున్న లక్ష్యాలను సాధించడానికి, మనముందు వున్న వనరులను చూసుకున్నప్పుడు మనం చాలా అదుర్దా పడవలసిన పరిస్థితిలో వున్నామనే విషయం తెలుస్తుంది. దీనిని గూర్చి మన ప్రభుత్వం చాలా జాగ్రత్తగా పట్టుదలతో వ్యవహరించవలసి వున్నదని మనవిజేస్తున్నాను.

Non-Plan Expenditure క్రింద 4 కోట్ల 70 లక్షలు ఖర్చు అయితే అందులో ఒక జమీందారునకు యిచ్చే నష్టపరిహారం ఒక కోటి నలుబది రెండు లక్షలు. ఇది ఒక పెనుభూతంలా మన వెంట బడుతుంది. అప్పులు పెంచుకోడానికి సిద్ధపడుతున్నాము. కాని జమీందారుల నష్టపరిహారం వెంటంబడి భూతంలాగా యిబ్బంది పెట్టుతుంటే దానిని గురించి ఆలోచించడానికి ఇంతవరకు మనస్కరించలేదు. ప్రివి పర్సులు తగ్గించడానికి లోగడ కేంద్రప్రభుత్వమైనా ఆలోచించింది గాని మన ప్రభుత్వం మాత్రం దీనిమీద చెయ్యివేయడానికి సాహసించడంలేదు. అది వారిమీద ప్రేమో, అభిమానమో లేక, వారంటే భయమో తెలియడంలేదు. దీనిని దృష్టిలో పెట్టుకోవాలని మం త్రివర్గానికి మనవి చేస్తున్నాను. మన మూల విధానాలలో మార్పు లేకుండా ఏదో పెద్దగా చేస్తామనుకుంటే అది వట్టి భ్రమ తప్ప మరొకటి కాదని మనవిచేయవలసివుంది. మన రాష్ట్రంలో ప్రజల మీద వేసే పన్ను చూస్తే మరొక విషయం బోధపడుతుంది. State taxes ఆల్ ఇండియా ఏవరేజి-పర్ కాపిటా 8.74 రూపాయలుంటే ఆంధ్రప్రదేశ్ లో 9.08 రూపాయలు వున్నది. ప్రజలు నుంచి వసూలు చేసే పన్నుల మాత్రం ఆంధ్ర ప్రదేశ్ లో ఆల్ ఇండియా ఏవరేజి కంటె మించుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం నుంచి తెచ్చుకునే గ్రాంట్సులో ఆల్ ఇండియా ఏవరేజికి తక్కువ వున్నాము. మన రాష్ట్రానికి సగటున మనిషి ఒక్కింటికి 2.29 రూపాయలు తెచ్చుకుంటున్నాము. దేశం మొత్తం మీద వున్న రాష్ట్రాలలో కేంద్రం నుంచి డబ్బు తెచ్చుకోవడంలో మనం స్థానంలో వున్నాము. రైతాంగం మీద పన్నులు వేయడంలో మాత్రం మనది ప్రథమ స్థానం. నోరుపెట్టుకొని దబాయించి కేంద్రం నుంచి గ్రాంటులు తెచ్చుకోవడంలో మన శక్తి సామర్థ్యాలు పదవ స్థానంలో వున్నాయి. మేము క్రిందటసారికూడ చెప్పాము. మన పరిస్థితి అసమర్థుని జీవయాత్రలాగా వుందని. ఇది ఎంత కాలం సాగితే అంత కాలం మన రాష్ట్ర వనర్లు అభివృద్ధి చేసుకోడానికి వీలులేదు. దెబ్బతినడానికే అవకాశం వుందని ప్రభుత్వం గమనించాలి. వివిధ పద్దుల క్రింద మన పరిస్థితి ఎట్లా వుందో వాటి విషయం చర్చ వచ్చినప్పుడు చూస్తాము. కాని జనరల్ గా రాష్ట్ర మొత్తం మీద మన పరిస్థితిని బట్టి కొన్ని విషయాలు చెప్పవలసిన అవసరం వుంది. పరిశ్రమల విషయం గత సమావేశంలో నొక్కినొక్కి చెప్పాము. చేతిలో పిట్టను జారవిడుస్తున్నాము. పొదలో పిట్టకోసం వెతుక్కుంటు న్నాము. ఏ పరిశ్రమ అయినా మనకు కళ్ళకు కనబడుతూ వుంటుంది. చేయి జారిపోతూ వుంటుంది. ఈ పరిస్థితి కొనసాగినంతకాలం మన రాష్ట్రంలో అభివృద్ధి వుండదు. ఆంధ్ర ప్రదేశ్ లోని ప్రజానీకంగాని, శాసనసభగాని, ప్రభుత్వంగాని

మన రాష్ట్రానికిని జరిగే అక్రమాన్ని గట్టిగా ఎదుర్కొనే పరిస్థితి లేకపోతే మన పారిశ్రామికాభివృద్ధి ఎండమావులుగానే వుంటుంది. దేశంలో అభివృద్ధి జరుగుతూ వుంటే మన రాష్ట్రానికి కూడ ఏవో కొన్ని వస్తూ వుంటాయి. కాని వెనుకబడిన రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి జరిగి ముందుకు పోవాలంటే కేంద్రం నుంచి మనకు రావలసిన సహాయం ప్రత్యేకంగా రావలసి వుంటుంది. ఈ విషయాన్ని మన మంత్రివర్గం దృష్టిలో పెట్టుకొనవలసి వుంటుంది. ముఖ్య మంత్రిగారు మద్రాసు స్టాక్ ఎక్స్చేంజి సిల్వర్ జూబిలీ సావనీర్‌లో వ్రాసిన వ్యాసంలో చెప్పింది ఉదహరిస్తా.

"With the ground already prepared in the previous plans, the tempo of industrial and economic growth can be fast accelerated and scientific industries involving advanced technology, if necessary with foreign collaboration and technique and finance, will be taken up both in private and public sectors.

చాలా ఆశాజనకంగా చెప్పారు. ఆర్థిక మంత్రిగారు గత బడ్జటు సమావేశం అయిన తరువాత పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ చెప్పినదిచూస్తే అంత ఆశ కనిపించలేదు. వాస్తవ పరిస్థితులు వారి చేతిలో వున్నాయి కబట్టి, బాధ్యతతో మాట్లాడవలసిన వారు కాబట్టి "మనలో పారిశ్రామిక మనస్థత్వం లోపించిందని, ఎంటర్‌ప్రయిజింగ్ స్పిరిట్ తగ్గిందని అంగీకరించక తప్పదని" చెప్పారు. కొత్తగూడెం ఫర్టిలైజర్ ఫ్యాక్టరీ వస్తుందో రాదో తమకు నమ్మకం లేదుఅన్నారు. ఎందుకంటే తాబేలు నడక నడుస్తోంది ఇది. బోధన్‌లో న్యూస్ ప్రింట్ ఫ్యాక్టరీ విషయం నిజాం షుగర్ ఫ్యాక్టరీ వారిని టేకప్ చేయమన్నాము. మళ్ళా ప్రభుత్వం తరపున ఇండస్ట్రియల్ కార్పోరేషన్ను తీసుకోవచ్చుననుకున్నాము. మళ్ళా అది కాదు, ప్రయివేటు సెక్టారుకు ఇవ్వవచ్చునని ఆలోచించాము. ఆఖరకు తీసుకు వెళ్లి ప్రయివేటు సెక్టారుకు అప్పజెప్పాం అయినా—వస్తుందో లేదో నమ్మకం లేదు అన్నారు. ఆర్థిక పరిస్థితి పారిశ్రామిక స్థితిగతులను మెరుగుపరుచుకోవాలనుకుంటే ఇప్పుడుమనం వున్న పరిశ్రమల స్థితి పరిశీలించాలి. కొత్తగా పెట్టబోయే పరిశ్రమల విషయంలో తీసుకోవలసిన జాగ్రతల గురించి ఆలోచించాలి.

జియొలాజికల్ సర్వే విషయం చూద్దాం. పరిశీలనలు పైపైన నడుస్తున్నాయి. బొగ్గు ఎక్కడ వుందని సింగరేణికాలరీస్ కంపెనీ పరిశీలించవచ్చు.

మరొక చోట మరొకరు పరిశీలించ వచ్చు. కాని మనకు విశ్వవిద్యాలయాల పరిశోధనలు వున్నాయి. కేంద్ర ప్రభుత్వ పరిశోధన శాఖలున్నాయి. రాష్ట్ర ప్రభుత్వంలో దీనికి సంబంధించిన డిపార్టుమెంటులున్నాయి. ఇవన్నీ శక్తి యుక్తులను కూడగట్టుకొని రాష్ట్రంలో వున్న వనరుల గురించి సర్వేచేసి పరిశీలించాలి. రెండు ముఖ్య విషయాలు దృష్టిలో వుండాలి. 1) Through geological survey and prospecting. 2) Master Plan for Industries. ఈ సభ ఉపాధ్యక్షులైన మీరు గత సమావేశంలో మనకు ఒక మాస్టర్ ప్లాన్ వుండాలని చెప్పారు. అది తయారు చేసుకొని దానికి అనుకూలమైన వనరుల సమకూర్చుకోవడంలో కేంద్ర ప్రభుత్వం నుంచి గాని, ప్రజల నుంచి గాని తీసుకోవలసిన సహకారం తీసుకోవలసి వుంది. దీనిని దృష్టిలో పెట్టుకోవాలని ముఖ్యంగా మనవి చేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వపు 1951 పారిశ్రామిక చట్టం వున్నది. అందులో మూడు సూత్రాలున్నాయి.

Proper utilization of natural resources; balanced development of large and small industries; proper regional distribution.

ప్రోపర్ రీజనల్ డిస్ట్రిబ్యూషను అవకాశాలను బట్టి, రిసోర్సెస్‌ను బట్టి, పరిశ్రమలను పెట్టే విషయం కేంద్ర ప్రభుత్వం ఆలోచించి చేస్తుందా అంటే చేయడం లేదని మనకు గత అనుభవము వల్ల తెలుసు. అయితే దీనికి మన రాష్ట్ర ప్రభుత్వం కూడ చేయవలసిన కృషి వుంది. సింగరేణి కోల్ కాలరీస్ విషయం చూస్తే మనం ఎంతవరకు కృషిచేస్తున్నామో అర్థమవుతుంది. రెండవ ప్రణాళిక ప్రారంభమయ్యేటప్పటికి సింగరేణి బొగ్గు గనులలో ఉత్పత్తి 1.5 మిలియనుల టన్నులు. రెండవ ప్రణాళికలో అనుకున్న టార్గెట్ అదనంగా 1.5 మిలియనుల టన్నులు పెంచాలని. అందుకు ప్రయత్నం చేస్తే 1960-61 నాటికి 1.1 మిలియనుల టన్నులు మాత్రమే పెరిగింది. అయితే టార్గెట్ ఎందుకు సాధించలేకపోయాము? కారణమేమిటని చూస్తే అభివృద్ధికి వేసుకున్న స్కీమ్సుకు కావలసిన నిధులు సమకూర్చుకోవడంలో దెబ్బతిన్నామని తెలుస్తుంది. 1957, 58 సంవత్సరాల్లో కేంద్ర ప్రభుత్వం నుంచి రావలసిన సహాయం రాలేదు. అప్పటినుంచి కేంద్రానికి మనకు వాదవివాదాలు, తర్జన భర్జనలు జరుగుతూ వాయిదా పడుతున్నాయి. 1959 లోనే వచ్చింది. సమయంలో రావలసిన నిధులు రాకపోవడం వల్ల ఉత్పత్తి లక్ష్యాలు చేరలేక పోయామనే విషయం దృష్టిలో వుంచుకోవాలి. విద్యుచ్ఛక్తి

సప్లయి చేసే విషయంలో చాలా ప్రమాదకరమైన పని జరిగింది. ఎలక్ట్రిసిటీబోర్డు వాగ్దానం చేసిన ప్రైముకు విద్యుచ్ఛక్తి సప్లయి చేయలేకపోయేసరికి దాదాపు 1 లక్షా 30 వేల టన్నులు—ఒకచోట 80 వేల టన్నులు, ఇంకొక చోట 50 వేల టన్నులు ఉత్పత్తి చేసే మైన్సు దెబ్బ తినడం జరిగింది. సకాలంలో విద్యుచ్ఛక్తి సరఫరా చేయడానికి చేసిన వాగ్దానం నెరవేర్చక పోవడం వల్ల నష్టం జరిగిందనే విషయం గమనంలో వుంచుకోవాలి. వైర్‌రోప్ దొరకక యిబ్బంది పడడం జరుగుతోంది. ఫారెన్ కంట్రీస్‌కు ఆర్డర్స్ యిస్తే, అది విదేశాలనుంచి రాకపోతేదేశంలో ఉత్పత్తి చేసే ఫ్యాక్టరీలు లేకపోతే, సింగరేణి కాలరీస్ కంపెనీ ఉత్పత్తి దెబ్బ తింటోందనీ, తామే వైర్‌రాప్ ఫ్యాక్టరీ పెట్టుకుంటాము. దానికి తగిన సహాయం చేయండి అని ప్రభుత్వానికి సూచన చేస్తే గత రెండు సంవత్సరాల నుంచీ కూడ ప్రభుత్వం రిజెక్ట్ చేసిందికాని ఆమోదింపటానికి పూనుకున్న పరిస్థితి లేదు. కేంద్ర ప్రభుత్వ ప్రణాళికా సంఘ సభ్యుడు శ్రీ త్రివేదిగారికి కాలరీస్ కార్మిక యూనియన్ అధ్యక్షుడు శ్రీ విఠల్‌రావుగారు ఒక వుత్తరం వ్రాశారు. సాంకేతికంగా పరిస్థితులు అనుకూలంగా వున్నాయి. రిసోర్సెస్, ఫండ్స్ యిచ్చినట్లయితే మూడవ ప్లానులో అనుకున్న 6 మిలియనుల టన్నులు కాకుండా 9 మిలియనుల టన్నులు ఉత్పత్తి చేయడానికి అవకాశం వుంది. అటువంటప్పుడు టార్గెట్ అంత తక్కువ ఎందుకు పెట్టుకున్నారు అని అడిగితే మేము ఏమి చేస్తాము, కంపెనీ మానేజిమెంటు సాధ్యం కాదని అసహాయతనం తెలియ జేసింది. కాబట్టి 6 మిలియనుల టన్నులు లక్ష్యంగా పెట్టాము అన్నారు.

9 మిలియనుల టన్నులు లక్ష్యంగా పెట్టుమన్న కారణం ఏమంటే దేశం మొత్తం మీద దేశ ప్రయోజనాలను చూసినప్పుడు యిది చాల అవసరం. దక్షిణాదిలో దాదాపు 1975-76 వచ్చేటప్పటికి కేరళ రాష్ట్రంగాని, మద్రాసురాష్ట్రంగాని, మైసూరు రాష్ట్రం గాని, సదరన్ రైల్వేస్‌గాని వారికి కావలసిన మొత్తం బొగ్గు అవసరాలను దృష్టిలో పెట్టుకుంటే 12.8 మిలియను టన్నుల వరకు వారికి కావలసి వస్తుంది. మన రాష్ట్ర అవసరాలు 10 మిలియను టన్నుల వరకు పెరుగుతుంది. ఈ మొత్తం దక్షిణ మండలం అవసరం 1975-76 నాటికి 22 మిలియనుల టన్నుల పైన. కనీసం మూడవ ప్లాను అయేటప్పటికి (1965-66 కు) 9.6 మిలియన్లు టన్నులు దక్షిణాది రాష్ట్రాలకుఅవసరం అవుతుంది. సదరన్ రైల్వేకి అవసరమైన బొగ్గులో 60 % (అంటే 1.1 million tons) ప్రస్తుతం బెంగాలు,

బీహారు రాష్ట్రములనుంచి ఓడల మీద తెచ్చుకోవలసిన పరిస్థితి కలుగుతున్నది. దాని వల్ల shipment charges, రవాణా ఖర్చులు దండుగవుతున్నాయి. రైల్వేల నికరాదాయం తగ్గుతుంది. ఆమేరకు జాతీయాదాయం తగ్గుతోంది. ఈ పరిస్థితిని తొలిగించాలంటే సింగరేణి Collieries ను అభివృద్ధి చేసుకొనడానికి బొగ్గు ఉత్పత్తిని అభివృద్ధి చేసుకొనడానికి తగిన పరిస్థితులను దృష్టియందుంచుకొని అభివృద్ధి చేయాలని నా సూచన. దానిని ప్రభుత్వం పరిశీలించి కనీసం నాలుగవ ప్లానులోనైనా ఇప్పటినుంచి targets పెట్టుకుని management కే తెలియజేయకపోతే వారు వేసుకునే పథకాలకు అవకాశం కుదరదు. ఇప్పటినుంచి మెషీనరీకి ఆర్డరు చేయడానికి అవకాశం కుదరదని మనవి చేస్తున్నాను.

Allied and Axillary industries విషయం చూద్దాం. మన బొగ్గు గనులలో ఉత్పత్తి అయ్యే బొగ్గు non coling అన్నారు. ఉక్కుకి పనికి రాదన్నారు. కాని యిప్పుడు నేషనల్ రిసెర్చిలెబొరేటరీలో non-coling బొగ్గును కూడా ఉక్కు ఉత్పత్తిలో ఉపయోగపరుచుకోవచ్చునని తేలిందని వెలింగ్టన్ లో సైనిక కాలేజీలో మాట్లాడుతూ టాటా ఐరన్ అండ్ స్టీల్ ఇండస్ట్రీస్ మేనేజింగు డైరెక్టరయిన జంహాంగీర్ గాంధీగారు ఈ మధ్యనే అన్నారు. Non-cooking కోల్ ను మనం low temperature carbonization factory కట్టుకుంటే 75 % weight తో ఉపయోగించుకోవచ్చు దానివల్ల రవాణాలో కొంత ఒత్తిడి తగ్గుతుంది. ఆ విధంగా కొన్ని సూచనలున్నాయి. అది allied industry దానిని గురించి వెనక శాసన సభలో ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. మంత్రులు గంభీరమైనఉపన్యాసములుచేశారు. దానిగురించిచేసినకృషిఏమిటో ఆదిఏ stageలో ఉందో చెప్పడానికి ధైర్యం చాలడంలేదు. అక్కడే డీసిల్ ఫ్యూయల్ పరిశ్రమకు కూడా అవకాశం ఉంది. దానిని తయారు చేయడానికి అవకాశం ఉందని మరచిపోతున్నాము. వైజాగ్ లో షిప్ యార్డు ఉన్నది. ప్రక్కనే డ్రైడాక్ కట్టుకుంటే మన ships దూరప్రాంతమైన కలకత్తా dry-dock కు డెలివరీ యివ్వవలసిన అవసరం కలుగదు, మనకు అదే ఖర్చులలో కూడా కొంత కలిసి రావడానికి అవకాశం ఉన్నదని సూచనలు చేయబడ్డాయి. లోగడ ఆలోచన జరుగుతూనే వచ్చింది. ఇంతలో అది కాస్తా మదరాసు పోయింది. ఇక మెరీన్ డీజిల్ ఇంజన్ ఫ్యాక్టరీకి (ప్రొపెల్లింగ్ మెషినరీకి) ప్రయత్నిస్తూ చేశాము. [illegible] అంతమాత్రంతూ దొరకలేదు, రెండవప్రణాళికలో [illegible] [illegible]

చూస్తుండగానే మద్రాసు పోయింది. దానికి స్థల నిర్ణయం కాని పరిస్థితిఉన్నది. రాష్ట్రంలో యితర పరిశ్రమల గురించి ఆలోచిస్తున్నప్పుడు ఉక్కు పరిశ్రమకు మంచి అవకాశం మన రాష్ట్రంలో ఉందని తెలుతోంది. Special alloyed steel ఉత్పత్తికి అవకాశం ఉందని Techno-economic Survey సలహాలో ఉంది. Pig iron plant సాధించడం గురించి ప్రతి సమావేశంలో ప్రశ్నలు వేస్తుంటే 'చూస్తున్నాం, పరిశీలిస్తున్నాం, సమాచారం సేకరిస్తున్నాం, సంప్రదింపులలో ఉంది. అనే సమాధానం తప్పితే పట్టుదలతో గట్టి కృషిచేసి సాధించే దీక్ష కనిపించడం లేదని స్పష్టంగా కనిపిస్తున్నది. అలాగే Heavy Electrical plant వస్తుందో రాదో, మాటలను బట్టి కొంత మెషనరీ పోతుందో మొత్తం ఉంటుందో తెలియదు ఒకసారి విశాఖ అనుకున్నది భోపాల్ పోయింది. లోగడ హైదరాబాదుకు 60 కోట్ల ఖరీదు గల ఫ్యాక్టరీ వస్తుందనుకుంటే అందులో సగం ట్రిచీ తీసుకుని వెళ్ళారు. మిగతావితీసుకొని వెళ్ళకుండా అడ్డంపడ్డాం. ఎంతవరకు వస్తుందనే విషయం తరువాత చూడవలసివుంది. అలాగే విద్యుచ్ఛక్తి విషయంలో మన పరిస్థితులు చాల దారుణంగా ఉన్నాయి. మూడవ ప్లాను చివరకు 500 మెగావాట్లు నాలుగవ ప్లాను చివరికి వేయి మెగావాట్లు కావాలని టెక్నోఎకనామిక్ సర్వేలో చెప్పారు. మనకు కావలసిన లక్ష్యాలను చేరుకోవాలంటే నదీ జలాల నుంచి Hydel schemes తయారు చేసుకోవాలంటే అనేక యిబ్బందులున్నవి. కేంద్రంతో తగాదాలు ఇతర రాష్ట్రాలతో ఉన్న తగాదాలు అట్లా అట్టే పెట్టండి. కనీసం Pit Leads దగ్గర బొగ్గు ఉన్నది కాబట్టి Thermal Station అభివృద్ధి పరచడానికి సకాలంలో తీసుకోవలసిన చర్యలు తీసుకుంటున్నామా ? ఇప్పటికి కొత్తగూడెంలో ఉన్న Thermal Station గురించి World Bank రిపోర్టు సంసిద్ధమయిందా అని సంశయం. రామగుండం గురించి అక్కడ మెషినరీ పరిస్థితులు ఏ స్థాయికి వచ్చాయనేది సందేహముగా ఉన్నది. కాలయాపనవల్ల, విద్యుచ్ఛక్తి కొరత తీర్చడానికి, వ్యవసాయం అభివృద్ధి చేసుకునేందుకు lift irrigation ద్వారా రాయలసీమ కరువు లేకుండా ఉపయోగం చేసుకొనడానికి, బొగ్గు పరిశ్రమలలో మెకనైజేషన్ అభివృద్ధి చేసుకోవటానికి, రాష్ట్రంలో పారిశ్రామిక వేత్తలను ఉత్సాహ పరచి వారికి ఉన్న అనుమానాలను తీర్చి కావలసిన విద్యుచ్ఛక్తి ఉంది ముందుకు రండి అనే సాహసం లేని పరిస్థితిలో విద్యుచ్ఛక్తి స్థితిగతులున్నాయని దృష్టిలో ఉంచుకోవాలి. దానిని కూడా ప్రభుత్వం గమనించాలి. నాగార్జున సాగర్ విద్యుచ్ఛక్తి ప్రణాళిక గురించి దీనిలో ఏమీలేదు.

ఇవన్నీ చూస్తున్నప్పుడు ఒక పెద్ద సందేహం కలుగుతోంది. ఆశలు ఉత్తర ధృవంలో ఉన్నా విధిమాత్రం దక్షిణ ధృవంలో ఉంది. ఇక మనం ఈ రెంటి మధ్యా రబ్బరు బంతిలాగా ఎగిరిపడే ప్రహసనంలో ఉన్నా అడపాతడపా కేంద్రం మీద కేకలు వేస్తాం. మళ్ళా మరచి పోతూ ఉంటాం. ప్రాజెక్టులు పోతూనే ఉంటాయి. పెద్దలు ప్రజలలో ఆందోళన లేకుండా నీళ్ళు జల్లుతూ ఉంటారు. ఉత్తర ప్రత్యుత్తరాల వల్ల సాధించలేక పోతున్నామనేది గమనంలో ఉంచుకుంటే ధన్యులం. నదీ జలాల సమస్య వచ్చే టప్పటికి చాల చిక్కు పరిస్థితులున్నాయి. దాని గురించి జాగ్రత్త తీసుకోవాలి. నదీ జలాల తగాదా విషయంలో వరుసగా గత సమావేశం నుంచి అనేక ప్రకటనలు జరిగాయి. మదరాసు సరిహద్దు వరకు మన నీళ్లను తీసుకొనివెళ్లి తీరుతామనీ ఏదిఏమైనా శ్రీశైలం ప్రాజెక్టు కట్టితీరుతామనీ ముఖ్య మంత్రిగారు ఆనాడు పార్లమెంటు సభ్యుల సమావేశంలో చెప్పారు. కొద్ది వారలలో ఆమోదం వచ్చి తీరుతుంది. clearance from the Centre వారాల్లోనే వుందనీ 1962ఆగస్టు 30వ తేదీన ప్రణాళికా శాఖా మంత్రిగారు హైదరాబాద్ చేంబర్స్ ఆఫ్ కామర్స్ సమావేశంలో చెప్పారు. ఆ నెలలోనే శ్రీశైలం ప్రాజెక్టు వలెనే, పోచంపాడు ప్రాజెక్టు గూడా పురాణగాధగా తయారయిందని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు పత్రికా విలేఖరులతో చెప్పారు. శ్రీశైలం ప్రాజెక్టు భూస్థాపితం అయిపోయిందని శ్రీ ఆలపాటి వెంకటరామయ్య గారు సెప్టెంబరు 17 న చెప్పారు పత్రికా విలేఖరుల గోష్టిలో. ఏది ఏమయినా ఎంత ఎత్తు అయినా కట్టి తీరుతామని ప్రణాళికా మంత్రిగారు సెప్టెంబరు 18 న చెప్పారు. ఎత్తు ఎంత వుండాలనే చర్చలోకి దిగవద్దన్నారు. తక్కువ ఎత్తుతో లక్ష కిలో వాట్లు కంటె రాదనీ లక్షకిలో వాట్లయితే సాంకేతిక శాస్త్రరీత్యా తప్పుఅంటూ అగస్టు నెలలోనే ఆలపాటి వెంకట్రామయ్యా గారి ప్రకటన మన ఇరిగేషను శాఖ మంత్రిగారు శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డిగారు ప్రణాళికా సంఘ సలహాదారు శ్రీ వాగ్ చెప్పారనీ నాగార్జున సాగర్ మొదటి దశతో విరిచినా, గోదావరి జలాలను కృష్ణలోకి మళ్ళించే పథకం అమలు జరిగినా శ్రీశైలం కట్టుకోవడం శుద్ధ దండుగని చెప్పారనీ వారు చెప్పారు. "ఈ ప్రాజెక్టుల్ని సాధించకపోతే రాబోయే తరం వారు సహించరని" సెప్టెంబరు 21 వ తేదీ ఆలపాటి వెంకట్రామయ్యగారి ప్రకటన. రోజుకొక ప్రకటన. ఒకదాని కొకటి సంబంధం వుండదు. ప్రజలను సక్రమంగా ఆలోచింప చేయడానికి కృషి చేయడం లేదు. కేంద్రం నుంచి వచ్చిన మంత్రులు చెప్పే విషయాలు చూద్దాం. శ్రీ లాల్

బహాదూర్ శాస్త్రి 'మీకు ఈ రెండు ప్రాజెక్టులు అత్యవసరం. వాటికి ప్రాధాన్యం యివ్వాలి.' అన్నారు. శ్రీ ఎస్. కె. పాటిల్‌గారు 'కృష్ణా గోదావరి నదులు నా రాష్ట్రంలో పుట్టాయి. పుట్టినా మీకు కన్యాదానం చేశాము. ఎట్లా పలుకున్నా మీకు హక్కు ఉంది." అని చెప్పారు. ఈ ముచ్చటైన మాటలు వింటుంటే 'మాలిన్యం మనస్సులో ఉన్నా మల్లె పువ్వులా నవ్వమన్నారు" అన్నట్లుంది. చెప్పే మాటలకు జరిగే చర్యలకు సంబంధం లేదు. నదీ జలాల తగాదాలలో యిప్పుడొక ప్రమాదం ఉంది మైసూరు ముఖ్య మంత్రి గట్టిగా ప్రయత్నం చేస్తున్నారు వారి ప్రాజెక్టులు కట్టుకొనడానికి. Upper కృష్ణ. భీమ ప్రాజెక్టులు కట్టుకొనడానికి ప్రయత్నం చేస్తున్నారు. మదరాసు నీళ్లు తీసుకొని పోవడానికి గట్టిగా సాధించినట్లు చెబుతున్నారు. ఇలాంటివి జరుగుతున్నప్పటికీ మనం మాత్రం ప్రజలను నిద్రపుచ్చడానికి పూనుకుంటే ప్రమాదం వుంది. జోకొట్టి జోలపాడే పనికాకుండా గట్టిగా నిలబడి సాధించాలని మనవి చేస్తున్నాను. ఇక విద్యా విధానం చాలా చిక్కులతో కూడుకొని ఉన్నది. ప్రభుత్వ విధానాలను చూస్తుంటే వెనకటి ఢిల్లీ పాదుషాలను గుర్తుకు తెస్తున్నారు. Aided Schools నేషనలైజేషన్ అన్నాం. స్కూళ్లన్నీ కూడా ప్రభుత్వ పరం చేసుకోవాలని చెప్పాం. మళ్లీ ఈ మధ్య కాలంలో కొత్త స్కూళ్లను ప్రైవేటు మేనేజిమెంటు క్రింద పెట్టుకోవచ్చునని ఆదేశాలు పంపిస్తున్నాము. విద్యాబోధన ప్రాంతీయ భాషలో జరగాలని శ్రీ శ్రీ మాలి కేంద్ర మంత్రి పదేపదే చెబుతారు.

ప్రాంతీయ భాషలో జరగాలని ఉపన్యాసాలు మనమూ ఇస్తుంటాము. యూనివర్శిటీలో ప్రాంతీయ భాషను అమలు పరచడములేదు. హైస్కూల్సులో పై రెండు తరగతులకు ఇంగ్లీషును పెట్టాలని అంటున్నాము. ఇంగ్లీషు నేర్పే స్కూల్సును కొత్తగా పట్టణాలలో పెట్టాలని అంటున్నాము. మూడవ తరగతినుంచి ఇంగ్లీషు సబ్జెక్టును పెట్టాము. అలానే compulsory primary education ప్రవేశ పెట్టాము. తీసివేశాము. 1600 మంది ఉపాధ్యాయుల్ని బజారుకు పంపినాము. నిర్దిష్టమైన విధానము లేదు. మంత్రి మారితే విద్యావిధానము మారుతోంది. ఆ విధముగా మారితే చాల నష్టము వుందనేది దృష్టిలో వుంచుకోవాలి. ఆర్థిక వనరుల విషయములలో గట్టిగా పని చేయవలసిన అవసరము వుంది. ఈ విషయంలో లోగడ చాల సూచనలు చేశాం. యిప్పుడుగూడా తిరిగి గుర్తు చేస్తున్నా. మన resources position బలపరుచుకోడానికి

economyని ప్రవేశ పెట్టాలి. ఈ విషయంలో లోక్ సభలో ఎస్టిమేట్స్ కమిటీ తన 17 వ నివేదికను సమర్పిస్తూ కొన్ని సూచనలు చేసింది. Work study of various departments, laying down of suitable staffing standards on scintific lines. ఈ సూచనలు దృష్టిలో వుంచుకుని economyని అమలు పరచే విషయములో సలహా లిచ్చేందుకు శాసనసభ కమిటీని నియమిస్తే మంచిది. మన ప్రాజెక్టులను, పరిశ్రమలను అజమాయిషీచేసి సక్రమముగా నడుస్తున్నవా లేదా అని నిరంతరము పరిశీలించే పద్ధతిలో తగిన machinaryని సృష్టించుకోవాలి. Estimates Committee, Public Accounts Committeeలు తమ నివేదికల్లో బయట పెట్టినలొసుగులను సరిచేయవలసిన అవసరము వున్నదనేది దృష్టిలో వుంచుకోవాలి. Tax collection machoaernyని సరిచేయవలసి వుంటుంది. Govt. must bestir themselves move vigourously in collecting arrears. కేంద్రములోని Public Accounts Committee ఇచ్చిన రిపోర్టులోని విషయాలు ఈ మధ్య పత్రికల్లో వచ్చాయి. ఆదాయ పన్నుల విషయంలో సుమారు under assessment 120 కోట్ల వరకు వుందట. Blook log of arrears రు. 258 కోట్లపైన వుంది. ఇందులో Effective time arrears 137 కోట్లు వుంది. ఇవన్నీ పత్రికల్లో వచ్చిన విషయాలు. ఒక విదేశీ కంపెనీ 86 లక్షల రూపాయలు అమ్మకం పన్ను బకాయి యివ్వ తేలింది." నాకు machenery వుంది. ప్రభుత్వము నుంచి డబ్బు రావలసివుంది. అందులో పన్నుబాకీ రాబట్టుకోవచ్చు" నంటూ ఆ కంపెనీ ప్రభుత్వాన్ని మోసం చేసింది. ప్రభుత్వ శాఖలు కళ్లు మూసుకొని కూర్చో వడమువల్ల దేశం విడిచి పోతూపోతూ 86 లక్షలు bankలో నుంచి తీసుకోమని అన్నారు కాని bankలో వున్నవిల్వ రు. 2.50 నయాపైసలు. మన Tax Collection Departments (Income Tax, Sales Tax, Excise Departments) యొక్క సామర్థ్యం దీనివల్ల బోధ పడుతుంది. ఈ ప్రమాద కరమైన లోపాలను సరిచేయకపోతే మనకు రావలసిన resources దెబ్బతింటాయి. మాటి మాటికి రైతుమీద విరుచుకుపడే దుస్థితి పడుతుందనే విషయం దృష్టిలో వుంచుకోవాలి. Prohibition ఒక farce. ఈ farce కొంచెం మానటం మంచిది, లోగడ దీనిపై చాలా చర్చ జరిగింది. బొంబాయి గవర్నమెంటు యొక్క Director of Excise and Prohibition ఒక కమిటీని పరిశీలించమంటే ఆ కమిటీ యిచ్చిననివేదికపై నిన్న నేటక వ్యాసము పత్రికలో పడినది. మన రాష్ట్రములో

కూడ గత సమావేశ సందర్భములో 130 మంది కాంగ్రెసు సభ్యులు సంతకాలు చేసి ఒక విజ్ఞప్తి పంపారు. సభ్యుల అభిప్రాయాన్ని మన్నించి ఈ చాద స్తాన్ని మానుకోవాలి. మరొక విషయం. మన tax structure దీని విషయం లోతుగా పరిశీలించవలసి వుంది. National Emergencyఅని చెప్పి రక్షణనిధి యివ్వని రైతుల్ని జైలులో పెడతారుకాని జమీందారులకు, వారినష్ట పరిహారానికి ఈ national emergency వర్తించదు. వారిఒంటిమీద చెయ్యి వెయ్యరు. నిజాము నవాబుకు 75 లక్షల రూపాయల ప్రివీపర్సు ఇస్తున్నారు. రైతులకు ఎకరాకు ఇంత అని కోటా వేస్తారుకాని నవాబుగారి రాజ భరణంమీద ఏ కోటాలూ వుండవు. అది ఆయనకు చాలడము లేదని లెక్కలు చెప్పాడు గాబట్టి సానుభూతితో నవాబుగారికి అదనంగా ముందేమైనా చెల్లిస్తారేమో అనుమానంగావుంది. ఇతర డిమాండ్సు వచ్చినపుడు తగిన వివరాలు చెపుతాము ..

మన దేశాన్ని ఎదుర్కొన్న క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొనడానికి ఏకముగా నిలబడ్డాము. మాపార్టీ నవంబరు 1 వ తేదీన చేసిన తీర్మానము నూటికి నూరు పాళ్లు దేశభక్తితో కూడిన తీర్మానము అని ప్రధాన పండిట్ నెహ్రూ చెప్పారు. అవసరపరిస్థితుల్లో మన దేశము ఒక్కమాటమీద నిలబడిందని ప్రపంచానికి చాటి చెప్పేందుకు ఆ తీర్మానము సహాయ పడుతుందని చెప్పారు. పార్టీ మొత్తంగా ఆ తీర్మానాన్ని పట్టుదలతో అమలుపరచినది. కొలంబో ప్రతిపాదనల తరువాత, యుద్ధ విరమణ జరిగిన తరువాత, చైనీయులు ఖాళీచేసి తిరిగి వెళ్లిపోయిన తరువాత ప్రపంచ వత్తిడి వల్లగాని, మన నైతిక బలము వల్లగాని వెనుకకు పోయిన తరు వాత ఇంకా ఈ emergencyని ఉపయోగ పెట్టడములో చాల జాగ్రత్తగా ఆలోచించాలి. ఈ emergency powers సామాన్య ప్రజలమీద విరుచుకు పడతాయి. పెద్దవారిమీద పడదు. Income tax ఎగకొట్టినా వారిమీద పడదు. ప్రభుత్వము చెల్లించే కప్పములో మాజీ సంస్థానాధీశ్వరులను 10%ఇవ్వ మని అంటే వాడు ఇవ్వమని అన్నా వారిమీద పడదు. యుద్ధం ముమ్మరంగావున్న సమయంలో సైనికులకు కప్పుకునేందుకు గొంగళ్ల, కాళ్లజోళ్లులేవు అని కేసులువేసి మనోనిబ్బరం చెదర గొట్టినవారి మీది పడదు. మంత్రులు పర్యటనకే పోకుండా, Excise Revenue Department వారు పోకుండా స్వచ్ఛంగా విరాళాలిచ్చిన వారున్నారు.కొత్తగూడెం కార్మికులు ఆదివారము పనిచేసి దేశానికి అవసరమైన బొగ్గుమఅదనంగా ఉత్పత్తిచేశారు. వచ్చినఅదనపుబత్తెంలో నూటికి 75 పాళ్లు దేశ

రక్షణ క్రింద జమకడితే ఒక్క ఆదివారానికి 70,000 రూపాయలువచ్చాయి. లోగడ కేంద్రప్రభుత్వ ఉద్యోగులు సమ్మె చేయటానికిప్రయత్నిస్తేదానిని అణచడానికి ప్రయత్నముచేసింది ప్రభుత్వం. కాని వారు రక్షణ నిధికి దేశ వ్యాపితంగా దీక్షతో ముందుకువచ్చారు. ఉపాధ్యాయులు ప్రతి పాఠశాలనుండి పట్టుదలతో వసూలుచేసి పంపారు. దేశ రక్షణకు కృషిచేసి తటస్థవిదేశాంగ విధానాన్ని నిలబెట్టుకోడానికి, పంచశీలా లక్ష్యాలను చేరుకోడానికి కమ్యూనిస్టు పార్టీ పూర్తిగా సహకరిస్తున్నది. ఈ విషయములో నెహ్రూ మూల విధానాలను బలపరుస్తున్నది. అదే సందర్భంలో ప్రజలపై మోపే అనవసర భారాలను ప్రతిఘటిస్తున్నాముకాని అభివృద్ధి నిరోధక శక్తుల దాడినుంచి మన జాతీయ ప్రజాతంత్ర విధానాలను రక్షించుకోడానికి కమ్యూనిస్టుపార్టీ ఉత్సాహముగా పనిచేయవలసిన సందర్భములో కమ్యూనిస్టు పార్టీ నాయకులనుజైలులో పెట్టారు. జైలునుంచి వారిని విడుదల చేయడముప్రభుత్వము యొక్క తక్షణ బాధ్యత. శాసనసభాధ్యక్షులు ఈ సభాప్రారంభములో మాట్లాడుతూ ప్రతిపక్షనాయకులు, శాసనసభ్యులు మన మధ్యలేకపోవటం విచారకరమనీ వారులేనిలోటు వుందని అన్నారు. మనదేశరక్షణకుపునర్నిర్మాణానికి కృషిచేసుకోవడానికి వారిని విడుదల చేయాలని మనవి చేస్తున్నాను. నన్ను అరెస్టుచేసి నెలా 15 రోజులు జైలులో పెట్టారు. కమ్యూనిస్టులను జైలులో ఎందుకు పెట్టారని అంటే కేంద్ర హోమ్‌మంత్రిగారు చెపుతూ వచ్చిన సమాధానము ఇది. "వీరంతా చైనా దేశానికి అనుకూలము." అని దేశానికి నష్టము కల్గించేవారము అనేమాట వింటుంటె జైల్లోఉన్ననాకు హృదయానికి ముల్లుగుచ్చుకున్నట్లు వుంది. 22 అక్టోబరునాడు పండిట్ నెహ్రూ రేడియో ఉపన్యాసము చేశారు. 24 న పశ్చిమ గోదావరి జిల్లాలో ఒక మీటింగులో మాట్లాడాను. దేశమంతా దేశరక్షణకు ఏకముగా నిలబడాలని విజ్ఞప్తి చేశాను. గుంటూరు పట్టణంలో 25వ తేదీన బహిరంగ సభ జరిపి నిధిని ప్రారంభించినది కమ్యూనిస్టు పార్టీయే. నవంబరు 4న అఖిల పక్ష సమావేశం, 10 వేలమంది బహిరంగసభ నరసరావు పేటలో జరిగినది. ఆర్థికమంత్రిగారికి తెలుసు. పార్లమెంటు సభ్యులు, జిల్లా పరిషత్ చైర్‌మన్ వెంగళరెడ్డిగారు అందులో వున్నారు. మాజీ స్పీకరు నల్లపాటి వెంకటా్రామయ్యగారు వున్నారు. కోలవెన్ను రామకోటేశ్వరరావుగారు పత్రికా రచయిత అధ్యక్షత వహించారు. గుంటూరు నుంచి ఆహ్వానమువస్తే నేనుకూడా వెళ్లి అక్కడ ఉపన్యసించాను. కాని వేళ పడిపోను రోజులు

జైలులో పెట్టి రోజుకు రు. 3 50 నయాపైసలు బేటా యిచ్చారు. దేశరక్షణ నిధిలో కొంత యిలా దుర్వినియోగం జరిగింది. దేశరక్షణకోసం కృషి చేయ వలసిన ఒక పార్టీమీద ఇలాచేయడము అవివేకం గదా ? ఈ అనుభవం దృష్టిలో వుంచుకొని కమ్యూనిష్టు కార్యకర్తల నందరినీ వెంటనే విడుదల చేయటం వివేక మైనదని. మన ప్రణాళికను వ్యతిరేకించిన శక్తులమీద emergency rulesను ఉపయోగించాలికాని కమ్యూనిష్టుపార్టీమీద కాదని మనవి చేస్తున్నాను. కనుక జైలులో పెట్టిన కమ్యూనిష్టుపార్టీ వారిని విడుదల చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ జె. వెంగళరావు (వేంసూర్) :—అధ్యక్షా, ఆర్థిక మంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్టును బలపరుస్తున్నాను అత్యవసర పరిస్థితుల్లో ఇక్కడ సమావేశమైన ఈ బడ్జెట్టును చర్చిస్తున్నాము. ఈ అత్యవసర పరిస్థితులలో నీటి పారుదల, విద్యుచ్ఛక్తి, పరిశ్రమల విషయాలన్నిటిలోను కుంటుపడకుండా కార్యక్రమాలు చేసుకోడానికి ఈ బడ్జెటులో అవకాశము కల్పించుకొన్నాము. దీనికి ఆర్థిక మంత్రిగారిని అభినందిస్తున్నాను. ఈ సంవత్సరములో సంపాదించు కొన్న ఆదాయం గురించి చెప్పారు. అందులో నీరా సొసైటీల ద్వారా కొంత ఆదాయాన్ని సంపాదించుకోబోతున్నామని చెప్పినదానికి సంతోషము. ఇప్పటి కయినా సాహసముచేసి నిర్ణయము తీసుకొన్నందుకువారిని అభినందించక తప్పదు. ఈ నీరా సొసైటీల మీద కొద్దో, గొప్పో ఇదివరకు కొంత ఎవరో తింటూనే వున్నారు అని బహిరంగముగా చెప్పకోక తప్పద . ఈ నిర్ణయము ఎక్కువగా తీసుకొనకపోయినా సాహసించి కొంతవరకయినా ఈ నిర్ణయము తీసుకొన్నందుకు సంతోషపడేవారిలో నేను ఒకణ్ని. అంతేగాక, రెండవ విషయం—ఈ సారి పట్ట ణాలలో వ్యవసాయేతర భూముల మీద పన్ను వేసుకొంటున్నాము. ఇదివరకు వ్యవసాయదారులపై పన్ను వేసినప్పుడు పల్లెటూర్లలో వ్యవసాయం చేసుకొనె రైతులపైననే పన్నుల భారం పడుతున్నది. బస్తీలలో స్థలం కొనుక్కొని గజం. 10 రూపాయలు, 20 రూపాయలకు అమ్ముకొన్నా వారిపైపన్ను లేదనే వినాదం వుంది. అది అన్యాయం. బస్తీలలో వారిపైకూడ కొంత భారం వేయక తప్పదని అలా పన్ను వేయటానికి నిర్ణయించినందుకు సంతోషమే. బహుశా దీనిని బస్తీలలో వుండేవారు ఒప్పుకోరని అనుకొంటాను. కాని అలా వారిపైకూడ వేయటం న్యాయమే.

ఇక sales tax కు సంబంధించి డాక్టర్ లోకనాథన్ రిపోర్టు ఇచ్చిన తరువాత, సమగ్రమైన శాసనం తీసుకువచ్చి కొంత ఆదాయాన్ని తీసుకు రావ

టానికి అవకాశం వుందని చెప్పారు. Sales tax విషయంలో యింకా ఎక్కువ కట్టు దిట్టాలు చేసి లీకేజ్ లేకుండా చేసుకొంటే యింకా 25 శాతం ఎక్కువ ఆదాయం రావటానికి అవకాశం వుందని విశ్వసించే వారిలో నేనొకడను. Sales Tax department పటుతరంగా పని చేయటంలేదని నా అభిప్రాయం. చిన్నవారు, మధ్యతరగతివారు తప్పుకుపోయేవారిని అనేక మందిని మనం చూస్తున్నాము. కొత్త పన్నులువేసి బాధ పెట్టడంకంటే కృష్ణగారు చెప్పినట్లుగా మనకు రావలసిన దానిని గట్టిగా వసూలు చేసుకొంటే బాగుంటుంది. రైతులకిచ్చిన బకాయిలను గోళ్ళూడగొట్టి వసూలు చేస్తున్నారు కాని సేల్స్‌టాక్స్ బకాయి లున్న వారిపై కఠిన చర్యలు తీసికోవటంలేదు. సేల్స్‌టాక్స్, ఆబ్కారీలలో బకాయిలున్న వారినుండి నిర్దాక్షిణ్యంగా వసూలు చేయాలి.

ఒక, పరిశ్రమల గురించి ఆర్థికమంత్రి గారు ఎక్కువగా చెప్పారు. ఆంధ్ర రాష్ట్రంలో వున్న పరిశ్రమలలో సింగరేణి కాలరీస్ ముఖ్యమైనది. రెండవ పంచ వర్ష ప్రణాళిక ఆఖరుకు సింగరేణి కాలరీస్ మూడు మిలియన్ టన్నుల ఉత్పత్తిని సాధించవలసి వుంది. కాని అప్పుడు సాధించలేక ఇప్పటికి సాధించింది. మూడవ ప్రణాళిక ఆఖరునాటికి 6.1 మిలియన్ టన్నుల ఉత్పత్తిని సాధించవలసి వుంది. నిన్ననే ముఖ్యమంత్రి వాటిని చూశారు. కొంతవరకు ఉత్పత్తిని సాధిస్తున్నమాట వాస్తవమే. అంత మాత్రాన సంతోషపడకూడదు. ఉత్పత్తికి తగిన లాభం రాష్ట్రప్రభుత్వానికి, కేంద్రప్రభుత్వానికి వస్తున్నదా అనేది ఎంతవరకు పరిశీలించారని అడుగుతున్నాను అఖిలభారత దేశంలో వున్న కోల్ మైన్స్‌లో సింగ రేణి కోల్‌మైన్స్‌ను పోల్చిచూస్తే టన్నుకు 7 రూపాయలు ఎక్కువగా పెట్టు కొంటున్నాము. అలా ఎందుకు ఎక్కువగా ఖర్చుపెట్టవలసి వచ్చింది ?— Experts ద్వారా దీనివిషయం ఎందుకు ఆలోచించలేదు ?— ఎంత డబ్బు కోల్పోతున్నామో పరిశీలించవలసిందిగా కోరుతున్నాను. సింగరేణి కోల్‌మైన్స్‌లో టన్ను ఒకటికి నికరాదాయం రూ. 1.70 న.పై. వస్తున్నది. పెట్టుబడి లేకుండా రాష్ట్ర ప్రభుత్వానికి రాయల్టి టన్నుకు 1.20 న.పై. వస్తుంది. తనవాటిక్రింద కిందం సంవత్సరం లాభాల ద్వారా 34 లక్షలువస్తే రాయల్టిద్వారా 40 లక్షలు వచ్చింది. పెట్టుబడి లేకుండా రాయల్టి ఎక్కువగా పొందుతున్నాము. భగ వంతుని దయవలన ఆంధ్ర రాష్ట్రానికి లభించింది ఈ పరిశ్రమ. దానిలో పని చేస్తున్నవారిని నిరుత్సాహ పరచటానికి చెప్పటంలేదు కాని దీనిలో సంపాదించవలసిన నంత లాభాన్ని సంపాధించటంలేదని, దుబారా ఎక్కువ అవుతున్నదని చెప్పక

తప్పదు. కోల్ మైన్స్ రూల్స్ ప్రకారం 300 రూపాయల లోపు ఆదాయం కలవారు 4 నెలల బోనస్‌కు అర్హులని వుండగా అంతకంటె ఎక్కువ సంపాదించే వారు జనరల్ మేనేజరు వరకూ మేనేజింగ్ డైరెక్టర్స్ యొక్క అనుమతి పొంది మూడు నెలల బోనస్‌ను పొందుతున్నారు. దానివల్ల ఎంతఖర్చవుతున్నదో పరిశీలించాలి ఎకానమి పేరుతో 4 బడి పంతుళ్ళను తీసేస్తేనో, 5 చప్రాసీలను రిట్రెంచ్ చేస్తేనో, 6 ఎల్. డి. సి. లను తీసేస్తేనో ఎకానమి కాదు. ఇలాంటి పరిశ్రమలలో వృధాగా పోయేదానిని అరికట్టాలి. అర్హత లేనివారు బోనస్‌ల పేర ఎంత తీసుకొంటున్నారో పరిశీలించవలసిందిగా ఆర్థిక మంత్రిగారిని కోరుతున్నాను. సింగరేణి కాలరీస్ విషయంలో జాగ్రత్తగా చేస్తే యింకా రు. 25 లక్షలు అదనంగా లాభం సంపాదించగలమని నేను చెప్పగలను. ఆల్విన్ మెటల్ వర్క్స్, సిర్‌సిల్క్, సిరిపూర్ వంటి బ్రహ్మాండమైన పరిశ్రమలను వెనుకటి హైదరాబాదు ప్రభుత్వం బిర్లాలకు వారి మేనేజింగ్ ఏజెంట్స్‌కు ధారాదత్తం చేసింది. ఈ నాడు మెజారిటి షేర్స్ వారికే ఎక్కువ వున్నాయి. ప్రభుత్వానికి తక్కువ వున్నాయి. 50 పాయింట్స్ పైనవుంటే Estimates Committee ఆధ్వర్యం క్రింద వస్తుందని. అప్పుడు ఆ Committee వారు పరిశీలిస్తూ వుంటారు. గనుక ఆ లోపలే వుండే ట్లుచేసి Estimates Committee పర్యవేక్షణ క్రిందకు రాకుండా చేశారు. ఆ పరిశ్రమలలో వచ్చే లాభాలు బిర్లాకు ఎంతగా వున్నవో మనం పరిశీలిస్తున్నామా ? ఈ రాష్ట్రంలో వున్నవారిలో ఎంతమందికి వాటిలో మంచి ఉద్యోగాలు దొరుకుతున్నాయి ? ఈ రాష్ట్రంలోని ఉద్యోగులకు ఏ grade ఇస్తున్నారు. బొంబాయినుండి వచ్చే మార్వాడీలకు ఏ grade ఇస్తున్నారనే విషయాన్ని పరిశీలించవలసిందిగా కోరుతున్నాను. సిరిపూర్ పేపర్ మిల్‌కు తెలంగాణా ప్రాంతంలోఉన్న అడవులలో వున్న వెదురుకు సంబంధించి మొనాపలి ఇచ్చారు. ఆ వెదురుకు market rate per ton ఎంత వస్తుంది. వారివల్ల డిపార్టుమెంటుకు వచ్చే రాయల్టి ఎంత అనే లెక్కలుచూస్తే Forest Department కు ఎంత నష్టం వస్తుందో మనకు తెలుస్తుంది. ఈ పరిస్థితి చూస్తుంటే కొత్తేరులో వండే వడ్లే గుర్తుగాని దున్నపోతులు ఎన్ని చచ్చాయో లెక్కలేదనే మాట జ్ఞాపకం వస్తుంది. వెదురుపై వచ్చే రాయల్టి మార్కెట్ rate లో వచ్చే నష్టం ఎంతో చెప్పరు. కొత్త పరిశ్రమలను ఇవ్వకుండా కేంద్రం మనకు అన్యాయం చేస్తున్నదని తెలుపుతున్నాము. మనకు అన్యాయం జరుగుతున్నమాట వాస్తవమే. కాని వున్న పరిశ్రమలను సక్రమంగా నిర్వహించగల్గుతున్నామా అని అడుగు

తున్నాను. Industries department వారు తమ ధర్మాన్ని తాము సక్రమంగా నిర్వర్తించటంలేదని అనుకొంటున్నాను. శ్రీకృష్ణగారు చెప్పినట్లుగా మన దగ్గర master plan వున్నదా అని అడుగుతున్నాను. నిన్న ముఖ్య మంత్రిగారు కొత్తగూడెం వచ్చారు. అక్కడ ఆర్థికమంత్రిగారితో మాట్లాడుతూ కొత్తగూడెంలో బేరియం కెమికల్స్ ఫ్యాక్టరి పెట్టుకొంటున్నామని చెప్పారు. వారు ఉత్పత్తికి May నెలలో power కావాలని అడిగితే departmentవారు జులై వరకు సప్లయి చేయను అని అంటున్నారు. క్రొత్త పరిశ్రమలు వస్తే మనకు 1966వ సంవత్సరం వరకూ విద్యుచ్ఛక్తి పవర్ ఎక్కడ వున్నదని అడుగుతున్నాను. మనవద్ద హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టులు లేవు. వున్న ఒక్కటీ కృష్ణా గోదావరి నదీ జలాల వివాదం తేలేవరకూ రాదేమో. 4th grade బొగ్గు—ఎగుమతులకు పనికిరాని బొగ్గు ఎన్నో మిలియన్ టన్నులు రామగుండంలో వుంటే అక్కడ థర్మల్ స్టేషన్ పూర్తి చేయటానికి ఎందుకు ఆలస్యం చేశారని అడుగుతున్నాను. ఇది స్వయం కృతాపరాధం. ఎవరినో నిందించి లాభంలేదు. ఆలస్యంగా ఆలోచించుకొని, ఆలస్యంగా ప్రయాణం సాగించటంవల్ల పరిశ్రమలను నడుపుకోలేని, దానికి తగిన power సప్లయి చేసుకోలేని స్థితిలో వున్నాము. పిగ్ ఐరన్ ఫ్యాక్టరీకి, సిమెంట్ ఫ్యాక్టరీకి, ఫెర్టిలైజర్ ఫ్యాక్టరికి యింకా వేటికో లైసెన్సులు ఇచ్చామని ఆర్థిక మంత్రిగారు చెప్పారు. ఫెర్టిలైజర్ ఫ్యాక్టరీకి లైసెన్స్ ఎంత కాలంలో దొరికింది ? ఉత్పత్తి ఎంతవరకు సాధించవలసివుంది ?—ఇప్పటికి ఒక్క రాయి అయినా అక్కడ కదిల్చారా అని అడుగుతున్నాను. కాంపిటీషన్స్‌లో లైసెన్సులు తీసికోవటం, తరువాత పరిశ్రమను స్థాపించకుండా ఆలస్యం చేయటం, దానివల్ల రాష్ట్రానికి ఎంత నష్టం కలుగుతున్నదో గ్రహించాలని కోరుతున్నాను. పరిశ్రమలకు లైసెన్సులు ఇచ్చినంత మాత్రాన సంతృప్తి పడకుండా వాటిని త్వరితంగా start చేయించి మనం అనుకొన్న లక్ష్యాలను సాధించటానికి ప్రయత్నంచేయాలి. లేకపోతే వాటివల్ల ప్రయోజనం ఏమీ కల్గదని అభిప్రాయ పడేవారిలో నేను ఒకడిని.

ఇక మూడవది Community Development. ఇది ముఖ్యమైన విషయం. పంచాయితీరాజ్ institution లో మన Finance Minister గారు అప్పు డప్పుడు చెప్తూ ఉంటారు. వీటన్నిటికి 75 కోట్ల రూపాయలు ఇచ్చినాము Budget లో అని. సంతోషమే కాని ఒక విషయం ఆలోచించవలసివుంది.

కోరుతున్నాను ఈనాడు రాష్ట్రములో 450 Blocks, సమితులు ఉన్నాయి ఈ సంవత్సర కాలంలో, మొదటి సంవత్సరం ప్రారంభం చేసినటువంటి సమితులు Blocks, వీనికి Stage II అయిపోయి మూడవ stage ఏర్పడు తున్నది. అటువంటప్పుడు, వాటికి stage II complete అయిన తరువాత, వాటికి finance విషయం ఏమిటి? వాటి విషయం ఏమి చేస్తారు? దానికి మన దగ్గర ఒక ప్రణాళిక ఏమైనా ఉన్నదా అని అడుగుతున్నాను. Stage III అయిన తరువాత అసలు సమితులు ఎట్లా నడవాలి? ఒక Blocks headquarters, average మీద ఒక లక్ష, పదివేల రూపాయలు establishment మీద ఖర్చు చేయవలసి యుంటుంది. మిగతా విద్యా విషయము మొదలైన వాటికి కాక, నాల్గవ ప్రణాళికలో మరి వాటికి డబ్బు ఇవ్వడానికి మన దగ్గర ఎంత డబ్బు ఉన్నది? Stage II అయిన తరువాత వీటి పరిస్థితి ఏమిటని ఒకసారి పునరాలోచించ వలసియున్నది. ఈ Blocks అన్నింటిని ఈ రకంగానే ఉంచామంటె, అవి స్వయం పోషకం కాలేవు. ఏకొద్ది Blocks లో తప్ప, majority Blocks లో లక్ష, పదివేల రూపాయలు సంవత్సరానికి వాటికి general revenues లేవు. వారు ఏదో ఉద్యోగస్తుల జీతాలు ఇచ్చుకోవడం, ప్రభుత్వం యొక్క grants కోసం ఎదురు చూస్తూ ఉండడం జరుగుతుంది. మరి stage II అయిపోయిన తరువాత Community Development Programmes కొరకు, funds కు అవకాశం లేదు. ఈ విషయం రాష్ట్ర ప్రభుత్వము ఒకసారి ఇప్పుడే పరిశీలించవలసిందని కోరుతున్నాను. ఎప్పుడో ఒక సంవత్సరం తరువాత పరిశీలించి హడావుడి పడే దానికంటె ఇప్పటి నుండే దీన్ని గురించి ఆలోచించుకోవాలని నేను సూచిస్తున్నాను. రెండవది, విద్యా విషయంలో ఒక మాట చెప్పక తప్పదు. పన్నులు వేసేటప్పుడు, పల్లెటూళ్ళలో ఉన్న రైతుల మీద వేస్తున్నాము. విద్యా వ్యవహారం వచ్చేటప్పటికి ఈ సంవత్సరం బడ్జెట్టులో కోత ఏర్పడింది. Compulsory Primary Education చేస్తున్నామని, 6 సంవత్సరముల నుంచి, 11 సంవత్సరముల వరకు ఉన్నటువంటి విద్యార్థులకు ఉచిత విద్యా విధానాన్ని ఏర్పాటు చేస్తున్నామని పల్లెటూళ్ళలో ఉపన్యాసాలు చేస్తున్నాము, వివాదాలు చేస్తున్నాము. అటువంటప్పుడు ఈ సంవత్సరం 1600 మంది ఉపాధ్యాయులను ఎందుకు retrench చేస్తున్నారు.. అని నేను అడుగుతున్నాను. ఖర్చు తగ్గించడానికి ఎన్నో పనికిరాని Departments ఉన్నాయి,

Small Scale Industries, All India Khadi Boards ఇట్లాంటివి ఎన్నో ఉన్నాయి. పండిట్ జవహర్లాల్ నెహ్రూ గారు కూడా ప్రణాళికలు మనము ఎన్ని చేసుకొన్నప్పటికి, విద్యా విషయంలో మనం cut చేయకూడదు అని చెప్పుతూ ఉంటారు. కనుక, మన ప్రభుత్వము ఎందుకు ఈ Compulsory education మీద cut చేసింది. తరువాత, కొత్తగా మాధ్యమిక పాఠశాలలుగాని High Schools గాని పెట్టకూడదని ఎందుకు నిర్ణయం తీసుకొన్నారో నాకు అర్థం కావడం లేదు. రైతుల మీద పన్నులు వేస్తున్నప్పుడు, వారికి ఆత్మ సంతృప్తి కైనా ఈ కార్యక్రమం చేయాలని మనవి చేస్తున్నారు. Tribal Welfare Departmentలో, tribal welfarer కు ఖర్చు పెట్టేదాని కంటె, ఆ ఉద్యోగస్తులకు ఎక్కువ ఖర్చు పెడుతున్నారు. ఖమ్మంమెట్టు జిల్లాలో ముగ్గురు Deputy Collectors grade లో ఉన్న Tribel Welfaer Officers ఉన్నారు. వారు tribal welfare కు ఖర్చు పెట్టే మొత్తము 50 వేలు అయితే, వారి జీతము లక్షా, 50 వేలు. కనుక, ఇటువంటివి retrench చేయడానికి అవకాశం లేదా, ఒక్క బడి పంతులే మనకు దొరికినారా అని అడుగుతున్నాను. అందువల్ల, ఇది పరిశీలన చేయండి. ఎక్కడ దండుగ Departments ఉన్నాయో, వాటిని తీసి పారేయండి. దేశానికి అత్యవసరమైనటువంటి విద్యావిధానానికి సంబంధించిన దానిని out చేయడం అంటె నిజంగా మనము భవిష్యత్తుకు అన్యాయం చేసిన వాళ్లము అవుతామని అభిప్రాయపడే వారిలో నేను ఒకడిని.

తరువాత old age pension విషయం గురించి, Finance Minister గారు మళ్ళీ ఈసారి పేర్కొన్నారు. కాని, దీనివల్ల వారు పొందినటువంటి ప్రయోజనం ఇంతవరకు కన్పడడం లేదు. ఆ rules and regulations చూస్తే ఆ ప్రయోజనాన్ని పొందేలోపల వాళ్ళు బ్రతికి ఉంటారా, చచ్చిపోతారా అనే అనుమానం కూడా కలుగుతుంది. అందువల్ల ఈ విషయంలో ఆ rules ను సడలించి పేదవారికి తొందరగా, తమ జీవితకాలం లోపలనే ఆ ప్రయోజనం దొరికేటట్లు చూస్తే బాగుంటుంది.

ఈ అత్యవసర పరిస్థితులలో, మన రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వము యొక్క కోరిక ప్రకారం, నిజంగా మన రాష్ట్రంలో అన్ని జిల్లాలలో ఉన్నటువంటి రైతులు, బీదవాళ్లు, కార్మికులు ఎంతో చక్కగా ముందుకు వచ్చి దేశరక్షణ నిధికి సహా

యం చేశారు. ఈ విషయంలో సరియైన response లేదని విమర్శించేటట వంటివారు లేకపోలేదు. కాని ఈనాడు మనము ఈ విషయంలో ఎవరి కంటెను వెను పడలేదని చెప్పవలసి యుంటుంది. నాలుగుకోట్లు వసూలుచేసుకున్నాము. నిజంగా పట్టణాలలో ఉండే ధనవంతుల కంటె, పల్లెటూళ్ళలో ఉన్న రైతులు, కార్మికులు దేశ రక్షణ నిధికి ఎంతో చక్కగా, ఉదారంగా ఇచ్చారు. ఇప్పుడు నాకంటె ముందు మాట్లాడిన మిత్రులు ఈ వసూలు కొన్నిచోట్ల బలవంతంగా జరుగుతున్నవని చెప్పారు. కాని నిజంగా మాజిల్లాలో, నేను చూచినంతవరకు రైతులు ఎంతో ఉదారంగా, బలవంతం లేకుండా ఇచ్చారు. ఒక పక్క పంటలు దెబ్బతిన్నప్పటికి ఇచ్చారు. ఈ సంవత్సరం పంటలు ఒక మాదిరిగా ఉన్నాయని మంత్రిగారు చెప్పారు. ఒకమాదిరిగా కాదు, ఈ సంవత్సరం, వరి పంట బాగా దెబ్బతిని పోయింది. వ్యాపార పంటలు మాత్రం బాగాఉన్నాయి. కనుక రైతుల పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉన్నది. ధరలు చూస్తె ప్రభుత్వము నిర్ణయించి నటువంటి rates ప్రకారం కొనేటటువంటి miller లేడు ఈ నాడు. బహుశ ప్రభుత్వం నిర్ణయించిన రేట్ల వల్ల millers కు లాభము దొరికితే దొరక వచ్చు గాని, కష్టపడి పనిచేస్తున్నటువంటి రైతులకు దొరికేటట్లు లేదు. కాక పోతే, ఈ శిస్తుల కొరకు, మరి ఈ కార్యక్రమాల కొరకు రైతు కొంత ధాన్యాన్ని వారి దయాదాక్షిణ్యాల మీద అమ్మివేయక తప్పదు. ఒక ప్రక్క ధరలు తక్కువగా ఉండడం, రెండవ ప్రక్క పంటలు దెబ్బతినడం, ఈ పరిస్థితులలో రైతులు ఉండి కూడా, ఎంతో ఉదారంగా దేశములో వచ్చినటువంటి ఈ అత్యవసర పరిస్థితుల దృష్ట్యా తమ ధర్మాన్ని నిర్వర్తించారు.

ఇవి కాక ముఖ్యమైన విషయం ఉన్నది; అది మన రాష్ట్ర ప్రజానీకాన్ని కల్లోలపరచేటటువంటిది కృష్ణా, గోదావరిజలాల విషయంలో మనము ఉద్రేకంగా ఉపన్యాసాలు చేస్తె లాభంలేదు. జాగ్రత్తగా మనము ఈ విషయం నుండి తప్పించుకోవాలి. ఆంధ్రుల మీద చుట్టుముట్టు ఉన్నటువంటి రాష్ట్రాలు, కేంద్రం కన్నువేశారు. 1951 Agreement ప్రకారం ఆంధ్రులకు ఉన్నటువంటి అవకాశానికి దెబ్బకొట్టాలనే టటువంటి దృష్టి ఉన్నది. మనము ఈ విషయంలో ఉద్రేకంగా తగాదాలు పెట్టుకుంటే లాభంలేదు. దీనిలో జాగ్రత్తగా తప్పుకొని వెళ్ళవలసిన అవసరం చాలావున్నది. మన శాసనసభలో, ఇప్పుడు, క్రితం సారి అనేక పర్యాయాలు చాలా మంది మిత్రులు ఈ విషయం గురించి మాట్లాడారు. కాని ఈ విషయాన్ని మన మంత్రివర్గానికి, మన ముఖ్య మంత్రిగారికి వదలిపెట్టితే

మంచిది. ఈ రాష్ట్రం యొక్క క్షేమం విషయంలో మనకు ఎంత అభిమానం ఉన్నదో, మనకు ఎంత ఉద్రేకం ఉన్నదో, అంతకంటె ఎక్కువగా మన మంత్రి వర్గానికి, మన ముఖ్య మంత్రిగారికి ఉన్నదని విశ్వసించే వారిలో నేను ఒకడిని. సీలేరు విషయంలో ఇంతకాలం నుంచి **Planning Commission** సభ్యులు ప్రమేయం కలుగజేసు కొన్నప్పటికీ, ఆ సమస్య పరిష్కారం కాలేదు. మన ముఖ్య మంత్రిగారు చాలా జాగ్రత్తగా, ఎంతో సామరస్యంతో, దానిని పరిష్కారం చేశారు. దానివల్ల ఈనాడు మనరాష్ట్రానికి కలుగబోయేటటువంటి విద్యుచ్ఛక్తి లోటును కొంత తీర్చుకొనడానికి 1965-66 నాటికి అది సహకరించింది. రకంగా ఈ నాడు శ్రీశైలం, పోచంపాడు, నాగార్జున రెండవ ఫేజు ఉన్నవి. ఈ అవస్థల నుంచి తప్పించి వాటిని ఒక దశకు తీసుకు రావలసిన బాధ్యత మన నాయకుడైనటువంటి సంజీవరెడ్డిగారి మీద ఉన్నది. ఆయన ఈ కార్యక్రమం చేస్తారనే విశ్వాసం ఉన్నది. అందుచేత అనవసరమైన ఉద్రేకమైన ఉపన్యాసములు చేసి ఇతర రాష్ట్రాలను రెచ్చగొట్టే దానికన్న మన నాయకుని, మన రాష్ట్ర మంత్రి వర్గానికి ఈ విషయంలో మనం సంపూర్ణమైన బలాన్ని చేకూర్చినట్లయితే వారు తప్పకుండా ఈ రాష్ట్రము యొక్క సమస్యలను జాగ్రత్తగా బయటికి తీసుకొని రాగలరనే విశ్వాసం వున్నది. ఆ రకంగా చేస్తారని ఆశిస్తున్నాను. ముఖ్యంగా ఈనాడు మిగతా సమస్యలు ఎన్నో వున్నాయి. మన రాష్ట్రములో అభివృద్ధి కార్యక్రమాలు కొంత కుంటుబడిన మాట యథార్థమే. ఈ అత్యవసర పరిస్థితులలో క్రితం సంవత్సరం కన్నా, ముందు సంవత్సరం కన్నా కూడ అభివృద్ధి ప్రణాళికా కార్యక్రమాల మీద మనము తక్కువ ఖర్చు పెట్టుకొనేటటువంటి అవకాశం ఉన్నది.

కాని ఇక్కడ బడ్జెట్‌లో చూస్తె 10 లక్షలు మాత్రమే మిగులు చూపించారు తిరిగి రివైజ్డ్ బడ్జెట్ వచ్చినప్పుడు ఇంకా ఎక్కువ మిగులుతుందేమో. ఆ డబ్బు ఈ కార్యక్రమాల మీద ఖర్చు పెట్టే అవకాశం ఉన్నది. **Additional assessment** వల్ల వచ్చే ఆదాయం ఇందులో చూపించలేదు. ఇది 6 కోట్లు వరకు వెళ్లుతుందని నాకు నమ్మకం ఉన్నది. మనకున్న లోటు తీర్చుకొని మన కార్యక్రమాలన్నీ సక్రమంగా చేసుకొనవచ్చును. పోచంపాడు, శ్రీశైలం ప్రాజెక్టులకు కూడా కొంత అదనంగా ఖర్చు పెట్టి చేసుకోవలసి యున్నది. ఎక్కువ ఆదాయం వచ్చే పద్దులు, ధనవంతులు ఇచ్చే బకాయిలు పూర్తిగా వసూలు చేసుకొని ఈ కార్యక్రమాన్ని సాగించుకుంటూ, ఈ అత్యవసర పరిస్థితులలో వెయ్యవలసిన

మన రాష్ట్రాన్ని ముందుకు తీసుకు వెళ్ళగలం. ముఖ్యంగా మన రాష్ట్రంలోని పరిశ్రమాభివృద్ధికి ఎక్కువ కృషి చేయవలసి యున్నది. ఇప్పటికే ఈ రంగలో మనం వెనుకబడి యున్నాము. ఇప్పుడున్న పరిశ్రమలకు విద్యుచ్ఛక్తి సరిపోయినంతగా లేదు. కొత్తగూడెం థర్మల్ స్టేషన్ కార్యక్రమం త్వరగా పూర్తిచేసుకొన వలసియున్నది—World Bank యొక్క Clearance లేదని విన్నాము: భవనాల పని ప్రారంభమైనది. గాని అసలు పని ప్రారంభం కాలేదు. 1965 నాటికైనా విద్యుచ్ఛక్తి రామగుండం, కొత్తగూడెంలలో తయారు చేసుకొన గలిగితే కొత్త పరిశ్రమలకు కూడ విద్యుచ్ఛక్తి ఇవ్వగలము. ఈ కార్యక్రమాలు జయప్రదంగా చేయుటకు మంత్రిగారు చూపే పట్టుదలకు ఈ శాసనసభ పూర్తి మద్దతు ఉంటుందని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

Sri C. D. Naidu (Chittoor):— Mr. Speaker, Sir, I congratulate the Finance Minister for having presented a balanced budget, but I am constrained to suggest some drastic modifications in view of the national emergeney. 1963—64, unlike the past 15 years, is an year of gretest struggle for our own survival. The naked aggression of China has opened our eyes and we have to keep our eyes open always hereafter. It is agreed and accepted by all top leaders that the invasion by China is not a border dispute alone, it is not for territory alone but is an invasion aiming at the supremacy of Asia and expansion of communism. The Chinese prepared very well for so many years for war, intruded and invaded India, occupied our land, fought with us and ceased fire also by themselves. At every stage, they had the upper hand. They demanded and dictated to us. In wars, it is a well-known fact that to achieve victory, we have not only to assess the strength of our enemy, but at the same time we have to know also our own strength. There is no use under-estimating the strength of the enemy and over-estimating our own strength, so that now there are two aspects of the matter, one being if the Chinese attacked us again, are we prepared ? Next if the Chinese did not attack at all and they are satisfied with the possessions they have taken in our land, in future, are we prepared to attack them and take the initiative ourselves and them away according to our resolution ? I am very unhappy that these two aspects of the matter have not been fully discussed or even acted upon fully actively and vigorously by our top leaders. In no speech or broadcast we find the definite stand taken by our leaders and our Government in regard to this particular

issue—throwing them away and driving them away from our land at any cost. I am of the opinion that at any cost, we must be united, and all the resources of the State and also of the nation should be pooled together and we should try our best to drive away the Chinese that are in our land. Though there is a declared emergency, the war efforts are not adequate and are also not vigorous. Mere collection of N. D. F. would not win the war and the 40 crores and odd collected so far, would be, in my opinion, in view of this great struggle, a bubble in the mighty ocean. To fight the cunning and at the same time a very powerful China, we have to make every effort. The resources of the country have to be pooled, material of the whole nation has to be mobolised and concentrated, consistently and constantly for a year or two, so that we may be prepared to figt the Chinese. To fight the Chinese a very huge army and huge sum of money is essential not only to get the material required but equip ourselves in a fitting manner to fight the powerful nation, China. Compul ory military training has to be given to all persons between the age of 18 to 35 years and people above 35 years of age will have to look after the administration. I may suggest to the Government that the retirement age of State services may be raised to 58 years as in other States and the Central Government. In this regard, for such a type of war, such a mighty war, we have to sarifice our own little comforts and conveniences relating to our villages, to our constituencies and to our State too. I feel in view of what I have said, in view of the mighty task that is before this nation, considering our prestige and the international status, if we are determined that we should fight the Chinese at any cost, 42.75 crores in the present budget can be set aside for war effort or for the defence of our country. t least, I believe that 25 per cent of expenditure can be cut from every Demand except that of Education, Agriculture Industry and Health in view of this emergency and we can suspend all the Plans and Schemes that are unremunerative for the present and renew them whenever necessary later. Zamindari compensation can be postponed. Buildings and roads unconnected with the defence can be stopped. The major portion of the grants to the Zilla Parishads can be cut. All the material that is available can be taken over by the Government. In fact, it is agreed and accepted that there is a lot of wastage. That part can be cut down and the materials that are available in the Zilla Parishads can be utilised for war efforts also.

Then, Sir, the repayment of the public debt may also be postponed, and a drastic cut can be made in the Demands Nos.53 and 54. I am also of the opinion that even the activities of this Legislative Assembly can be curtailed; it is enough if the Assembly sits for short durations of two sessions in a year. An ordinance can be passed so as to squeeze a large portion of the incomes from the rich people who are not coming forward to pay for the National Defence Fund.

It is being said by our leaders on behalf of the Government, we will go on with the plans; we will go on with our own schemes of development; we will go on with our blocks and with jeeps; we will go ahead with nationalisation and we will go ahead with all our luxurious schemes! I ask, if the Government wants to go on with such huge schemes of development as contemplated, how can we go to war? Both these things cannot be done at the same time; these two things, planning and schemes are inconsistent with the war efforts, as we are doing now. Therefore, the common man is asking: are we fighting the Chinese? When and how? For this, a difinite answer is expected from the Government.

Sir, the hon. Finance Minister has suggested auctioning of neera shops. It is again a farce. Auctioning of neera shops would not fetch revenue, except increasing corruption to a great extent. It is because, in the neera shops only illicit toddy will be sold instead of neera. That is why, honest people may not come forward and bid at the auctions, and naturally the Government may not be able to get the expected revenue. In this connection, I am only unhappy to see that. in spite of the members of the Government party supporting the scrapping of prohibition, the Govehment have not made up their mind to implement what they actually feel in their conscience. I am only sorry for their weak-mindedness.

In spite of the emergency, one sees in the books on China that the Chinese Government propagated very vehemently and vigourously for family planning; family planning is accepted to be very good for the nation. In this respect, I support the view that we are behind 400 years. Not only the Government but the people also should

realize the importance of this aspect, and in this age if we want to survive, if we want to be as active as any other nation, if we want to have our own international status, we have to live like any other powerful nation in the world.

In this aspect of getting more revenues, I may also state that the Government may stop, or at least suspend, nationalisation of the bus routes and auction them. If the bus routes are auctioned, they would really fetch large revenues to the State. I do not mean to say that nationalisation should not be done, but still the Government can suspend it in view of this emergency for a year or two. So, auctioning of the routes at this juncture will fetch revenues and help the nation.

With regard to the gold control order, I am very sorry to mention that it has scared the whole nation. For a comman man, the little gold that he has would help him at times of emergency. Though it is a piece of central legislation, it has thrown out of employment thousands of goldsmiths in our State also. I would request the State Government to provide some relief measures by showing alternative employment to these goldsmiths who are expert craftsmen.

In regard to the river water dispute, we must strictly adhere to the 1951 agreement, and we must also go ahead with our Pochampad and Sreesailam projects. If the State Government finds it difficult to solve this problem with the Centre or other State Governments, I may suggest that a sub-committee of members of the Legislature, belonging to all groups, may be constituted, who would fight out on behalf of our State without fear or favour to regain our rights under the 1951 Agreement so that we would be able to execute not only Pochampad and Sreesailam projects but other projects too.

In as much as there is no emergency now, at any rate as we felt at the time of emergency, I would request that the cases of persons who were imprisoned may be reviewed. This is all the more necessary because even Pandit Jawaharlal Nehru has said that the Defence of India Rules are not strictly followed. Therefore, the Andhra Pradesh Government may kindly review those cases. This would also enable us to assess the actual position of emergency. I would also make an appeal to the Government not to keep them unnecessarily in prison when there is no emergency.

Sir, people have already expressed their love and patriotism in the stand taken by the Government in regard to war with China. And I am confident that in this matter of giving ultimatum to China, men, material and gold from all sources would flow to the factories, in defence of our freedom, honour, integrity and international status of our nation.

Jaihind.

శ్రీ సి. బాల్‌రెడ్డి (పులివెందల):—అధ్యక్షా, ఈ బడ్జెట్‌పై మాట్లాడటానికి నాకి అవకాశ మిచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుతున్నాను, రైతాంగానికి కావలసిన సదుపాయాలు, సౌకర్యాలు గురించి మేము గత బడ్జెట్ సమావేశం లోను, తర్వాతకూడ, చాలాసార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చాము. ఇక్కడ మేము అడిగిన కోర్కెలను ఎంతవరకు తీర్చారో, రైతాంగానికి ఏమి సౌకర్యాలు కలుగజేశారో, మనమెంతవరకు ముందుకు వచ్చామో, తమరు మంత్రుల చేత చెప్పించేటట్లుగాఉంటే, మాకు తృప్తికరంగా ఉంటుంది. రైతులు వెన్నెముకవంటివారని, వారినికష్టపెడితే ఏ ప్రభుత్వము నిలవజాలదని, మన దేశమే నిలబడలేదని మేము పోయిన బడ్జెట్ సమావేశంలోకూడ చెప్పాము.

ఆ సంగతిఅంతా అందరికీ తెలుసు. ఆర్థిక శాఖ మంత్రిగారుకూడ తెలుసుకొనే ఉంటారు. 10 లక్షల మిగులుతో ఈ సంవత్సరం budget ప్రవేశపెట్టినందుకు చాల సంతోషము. ఇంకా కొన్ని విషయాలలో అభివృద్ధికి వచ్చాము. గత సంవత్సరం 116 కోట్లు budget అయితే ఈ సంవత్సరం 118 కోట్లు. గత సంవత్సరం రైతులపైన 10 కోట్లు ఉంటే ఈ సంవత్సరం దాదాపు 17 కోట్లు దాకా పెంచాము. Administration లో ఎక్కువ మందికి ఉద్యోగాలు ఇవ్వడంలో చాల ముందుకు వచ్చాము. మంత్రులుగా కాకుండా, పూర్వం రాజులు మారువేషాలతో పోతూఉండే వారట. ఆ మాదిరిగా మంత్రులుకూడ వెళ్ళి ఈ budget గురించి పల్లెటూళ్ళలో ఏమి అనుకుంటున్నారో, రైతాంగం ఎంత బాధ పడుతున్నదని ఎప్పుడైనా విచారణ చేస్తే ఈవిధంగా పన్నులు వేసే యోచన ఉండదని నా అభిప్రాయం. రైతు భూమిపైన ఆధారపడి ఉంటాడు. రోజూ సేద్యం చేసుకోవాలి. సేద్యంలో ఏమైన లాభాలు వస్తున్నాయా అంటే ఏమీలేదు.

నెత్తిని కూర్చున్న శత్రువు మాదిరి భూమిని విడిచిపెట్టి పోయేందుకు లేదు. దానిపైన ఆదాయం సంపాదిస్తామా అంటే—కరువు అయినా వస్తుంది. లేక పోతే ఎక్కువ వర్షాలువల్ల నష్టమైనా వస్తుంది. ఈ సంవత్సరం దాదాపు అన్ని జిల్లాలలో అని చెప్పలేనుగాని మా కడప జిల్లాలో గత సంవత్సరం క్షామం వచ్చి నప్పుడు ఎకరాకు 10 మణుగులు శనగకాయలు అయితే ఈ సంవత్సరం 9 మణుగులు, 8 మణుగులే వచ్చినాయి. అయితే నివేదికలో చెపుతున్నారు. వర్షాలు బాగా వచ్చినాయి. పైరులు బాగానే ఉన్నాయి" అని. మేము పల్లెలనుండి వస్తున్నాము. ఏ రైతునైనా విచారించండి. గత సంవత్సరంకంటె ఈ సంవత్సరం అధ్వాన్నంగా ఉన్నది. అయితే పన్నులు ఏమైనా తగ్గినాయా ? రైతు భూమిపైనే ఆధారపడి ఉన్నాడు. ఎక్కువ పన్నులు వేయవద్దని మొఱపెట్టు కున్నా పెడచెవిని పెట్టి పన్నులు వేశారు. ఒక పన్నుకాదు. రెండింతలు మూడింతలు నాలుగింతలు అయినాయి. ఆ పన్నులు కాకుండా 4, 5 సంవత్సరాలుగా ఉన్నటువంటి అప్పులన్నీ తీర్చాలి అంటున్నారు. ఇవన్నీచేరి 50 రూపాయలుకట్టవలసిన రైతు రు. 600, 700 ఈసంవత్సరం పన్నుకట్టవలసివస్తున్నది. ఈపన్నులేకాదు Sales Tax ఎక్కిస్తాము అంటున్నారు. ఇంకా యితరత్రాపన్నులు ఎక్కిస్తాము అంటున్నారు. ఏ పన్ను వచ్చినా రైతుపైనే పడుతున్నది. Block లలో తీసుకుంటే—రోడ్డు వేయాలన్నా, school కట్టాలన్నా దానిలో అర్థభాగం మీరే పెట్టుకోవాలి అంటున్నారు. ఏ విధంగా చూచినా రైతుపైన యిన్ని పన్నులు పడి యింతభారం వహించే రైతుకు ఏ విధంగా సంతోషం కలుగజేస్తారు అనిప్రశ్నిస్తున్నాము. రైతుకు ఏదైనా సదుపాయం చేస్తున్నారా అంటే ఒకటీ లేదు. చాల ఏండ్లనుంచి current కావాలని కోరుతున్నాము. Current లేదు, చాలతక్కువగా ఉన్నది, ఎక్కడనుండి తెస్తాము అని మంత్రులు చెపుతున్నారు. మేము చెప్పేదికూడ అదే. పెద్దపెద్ద ప్రాజెక్టులు కడుతున్నారు. ప్రాజెక్టు క్రింద కాలువలు ఏర్పాటు చేస్తున్నారు. ఆ కాలువల క్రింద ఉండే రైతాంగానికి కొంచెం తగ్గించి కాలువల ఆధారం ఏ విధంగాను లేనటువంటి రైతాంగానికి Electricity సదుపాయం చేయవలెనని పలుమారులు చెప్పుకున్నాము. కాని ఆ తారతమ్యం అట్లనే వుంచినారు. పల్లెలకు ఏ మాత్రం కూడ విద్యుచ్ఛక్తి సరఫరా చేసేది లేదు అని ఈసారి budgetలో చెప్పినారు. ఇది చాల ఘోరంగా ఉన్నది. ఒక ప్రక్క రైతులు ఎక్కువ పండించాలి, ఉత్పత్తి

చేయాలి. దేశానికి మరింత సరఫరా చేయాలని చెపుతూ యింకో ప్రక్క ఎక్కువగా పన్నులు చెల్లించాలని చెపుతున్నారు. అన్ని విధాల రైతులపైన ఆధారపడి నప్పుడు వారికి సదుపాయం చేసేదానికి ఆలోచనచేసి బావులకు ఎక్కువగా సబ్సిడీలు యివ్వండి. 2 వేల రూపాయలు యిస్తారు. అవి చాలవు. కొన్నిచోట్ల కుంటలు కట్టిస్తాము అన్నారు. అటువంటిచోట బావులు అవసరంలేదు. ఎక్కడైతే పంటలులేవో, నీరు లేదో అటువంటిచోట్ల ఎక్కువగా బావులకు విద్యుచ్ఛక్తి సరఫరాచేసి సహాయం చేయాలి. అటువంటప్పుడే రైతు వెన్నెముక విరిగిపోతున్నప్పటికీ కొంచెం అయినా సంతృప్తికలిగి దేశాన్ని నిలిపేదానికి సహాయపడతాడని నేను విన్నవించుకుంటున్నాను. Cooperationలో Credit Societies ఉన్నాయి. ఇప్పుడు రైతాంగానికి ఏ విధంగా కూడ అప్పుపుట్టే వీలు లేకుండా పోయింది. ఇంతకుముందు భూములు ఆయకం పెట్టి, లేకపోతే అంతో యింతో బంగారం ఉంటే దానిని కుదువపెట్టి డబ్బు తెచ్చుకునేవారు. ఇప్పుడు అదికూడ లేకుండా పోయింది. చీమ అంత బంగారం లేకుండా సీమ చేరుతుందని బ్రహ్మంగారు చెప్పారు. అవసరం కొద్దీ తీసుకున్నారు. అటువంటప్పుడు, ఎక్కడైనా కుదువపెట్టి తెచ్చుకునే దానికి భూములకు యిచ్చేది యివ్వకుండా పోయిరి. వారి దగ్గర బంగారము లేకుండా పోయింది. రైతు పెట్టుబడి పెట్టి ఎక్కువ పండించాలంటే వీలులేకుండా పోతోంది. సొసైటీల ద్వారానైనా వారు అడిగినప్పుడు డబ్బు యిచ్చేదానికి సదుపాయం చేస్తారా అంటే - అటువంటి సదుపాయాలు చాల తక్కువగా ఉన్నాయి. వారు అప్పుయిచ్చే డబ్బు చాల తక్కువగా ఉన్నది. Credit Societies ప్రతిపల్లెలో ఒకటి ఉండాలి. ఉన్నప్పటికీ యింకా కష్టము ఉన్నది. 1000 రూపాయలు, 500 రూపాయలు కావాలంటే జిల్లా Central Bank కు పోవాలి. 1000 రూపాయలు కావాలంటే. 500 రూపాయలు కావాలంటే యిద్దరు డైరెక్టరులకు చెప్పి 10, 15 రూపాయలు ఖర్చు పెట్టుకొని తేవాలంటే అది యింకా కష్టంగా ఉన్నది. ఇప్పుడు సమితులు ఉన్నాయి ఆ సమితుల ద్వారా డబ్బు యిప్పించడం గాని, తాలూకా ఆఫీసులో ఏదైనా సదుపాయం చేస్తే treasury లో అప్పు దొరికేదానికి, అభివృద్ధి చెందేదానికి వీలు వుంటుంది. అటువంటి పరిస్థితులు కలుగజేస్తారని ఆశిస్తున్నాను. ముఖ్య Industries కొరకు చాల డబ్బు ఖర్చు పెడుతున్నామని చెబుతున్నారు. ఆంధ్రదేశంలో industries గురించిన plan గాని, survey గాని ఏమిలేక...

అని నేను అనుకుంటున్నాను. ఇతర రాష్ట్రాలలో ముందుగానే తయారు చేసిపెట్టుకున్నారు. ఏదైన industry పెడదామనుకుంటే చటుక్కున అద్దం చూపించినట్లు చూపిస్తారు అంతా తయారుగా ఉన్నామని. మనకు అటువంటి దేమిలేదు. ఇతర industries యెన్నో ఉన్నాయి. ఏస్‌బెస్టాస్ ప్రపంచం మొత్తములో యెక్కువగా పులివెందలలోనే దొరుకుతుందని చెప్పుకుంటూ ఉంటారు. గత సంవత్సరము నుంచి చెపుతున్నాము. Survey చేయించి ఒక plan వేయించి ప్రతిది ఏర్పాటు చేసి ఉంటే యేదైనా సదుపాయం కలిగినప్పుడు ఏర్పాటుచేస్తారని విన్నవించుకుంటూ ఉంటే యింతవరకు అటువంటి పొపాన పోలేదు. ఇదే విధంగా యితర industries అభివృద్ధిచేసేదానికి ఏర్పాట్లు చేయకనే survey చేయకనే మనం అంతా వెనుకబడి ఉన్నామనే ఆలోచనసరైనదికాదు. Industries ఎన్నో ఉన్నాయి. బోధన్‌లో పెద్ద Sugar factory ఉన్నది. సింగరేణి గురించి వెంగళరావుగారు చెప్పారు. Sugar factory మొదలైన ఫ్యాక్టరీలలో మనం అనుకున్నంత లాభాలు రాలేదని విచారంగా ఉన్నది. దానికి కారణాలు ఏమిటి? అక్కడ ఉన్నటువంటి administration లోపమా? యెక్కువగా లాభాలు సంపాదించే దానికి ఎక్కడ లోటు ఉన్నది? తప్పుపనులు జరుగుతున్నాయంటే విచారించి జరుగకుండా జాగ్రత్తగా పనిచేసి industries అన్నిటికంటెముందుకు పోవాలని కోరుతున్నాను. Administration గురించి మిగతా మిత్రులంతా చాల మంది చెప్పినారు. కొంత staff యెత్తివేయాలి. తాలూకా ఆఫీసులో తాసిల్దారు ఉంటాడు. ఆయన లేకపోతే Treasury Officer ఉండేవాడు. ఇప్పుడు అదివేరు, యిదివేరు చేసినారు. దానివల్ల ఏమిలాభాలు కలుగుతున్నాయి? ఉద్యోగాలు ఎక్కువ అయ్యేది తప్ప నాకేం కనబడడంలేదు. Municipalities, Local Administration రెండుగా విభజించారు. ఇదివరకు Local Administration కు Deputy Director ఒక ఆయన 4 జిల్లాలకు ఉండేవాడు. ఇప్పుడు అట్లా కాకుండా Municipalities కు ఒక Deputy Director, ఒక Commissioner ఉంటూ ఉన్నారు. వారి క్రింద staff. రెండు మునిసిపాలిటీలు చూసేదానికి ఒక Deputy Director [illegible] తోస్తుంది. ఇవన్నీ administration చేసేవారికి [illegible] ఉంటుంది. [illegible] యిచ్చినా [illegible] కొంతవరకు [illegible] తప్పనిసరి [illegible] ఉన్నది. Welfare Department గురించి వెంగళరావుగారు చెప్పారు.

వాళ్ళకు యిచ్చేదానికంటే ఖర్చు యెక్కువ అవుతోంది. ఇక Health విషయం కడప జిల్లాలో కలరా చాలా యెక్కువయిపోయింది. చాలమంది చనిపోయినట్లు కూడా ప్రకటించారు. దానికి తోడు Small-pox మరింత ఎక్కువై పోయింది. ఇంతకు ముందు నేను అసెంబ్లీలో ప్రశ్నకూడా అడిగినాను. మేము Health Department వారి దగ్గరకు పోయి కలరామందు తెప్పించమని అడిగితే — ఇంతకుముందు మద్రాసు నుంచి వచ్చేటప్పుడు wire యిస్తే next dayకు వచ్చేది, యిప్పుడు హైదరాబాద్ నుంచి రావాలంటే చాల కష్టంగా ఉన్నది, ఎంత మొఱ పెట్టుకున్నా కావలసినంతమందు రావడం లేదు అనే complaint ఎక్కువగా ఉన్నది. అదంతా విచారించి జిల్లాలకు కావలసిన సదుపాయాలు చేయాలని కోరుతున్నాను.

మాకు సంబంధించిన విషయమొకటి నేనిక్కడ చెప్పదలచుకున్నాను. కొంతమందికి దానిని బయటకు చెప్పడానికి బాధాకరంగా వుంటుందేమో గాని చెప్పక తప్పని పరిస్థితి ఏర్పడడం వలన నేను చెబుతున్నానని మనవి చేస్తున్నాను. మంత్రులకు ఇళ్లు వున్నాయి. వారికి కావలసిన సదుపాయాలన్నీ వున్నాయి. హాస్టల్‌లో మా పరిస్థితి మాత్రం చెప్పుకోడానికి కూడ వీలులేకుండా వుంది. మా పరిస్థితి కాస్త ఆలోచించి హాస్టలు రూమ్సులో సదుపాయాలు, అక్కడ మాకు హోటల్ సదుపాయాలు ఎక్కువగా చేయవలసినదిగా కోరుతున్నాను. మాకు హోటల్ అవస్థ చాలా ఎక్కువగా ఉన్నది. దానిని ముందు పరిశీలించ వలసిందిగా కోరుతున్నాను.

ప్రొహిబిషన్ గూర్చి మంత్రులు చెప్పారు. ప్రొహిబిషన్ తీసివేస్తె 10, 11 కోట్ల వరకు వస్తుందనే విషయం అందరికీ తెలిసినదే. ఇక విద్యా విషయాన్ని గూర్చి చెప్పవలసివుంది. దాని క్రింద యీ సంవత్సరం బడ్జెటులో కేటాయింపులు తగ్గించినట్లు చెప్పారు. ఒక వైపున ట్రైనింగ్ స్కూలు ఆవశ్యకత గూర్చి చెబుతూ మరొక వైపున ట్రైనింగు అయి వచ్చిన టీచర్స్‌ను తీసివేస్తుండడం ఏమిటో నాకు అర్థం కావటంలేదు. సమితులు, జిల్లా పరిషత్తుల క్రిందకు విద్యా విధానం రావడం వలన అనేక బాధలు వస్తున్నాయి. దీనివలన స్కూల్స్‌లో రాజకీయాలు ప్రవేశించాయి. పార్టీ పద్ధతులు ప్రబలు తున్నాయి. హెడ్‌మాస్టరును టీచర్సు, టీచర్సును, హెడ్‌మాస్టర్ కొట్టడంవరకు యిది వెళ్లింది. ఇది చాలా అవాంఛనీయమైన విషయం. జిల్లా పరిషత్తు నుండి

దీనిని తీసివేసి D.E.O. క్రింద వుండడం గాని, లేక ప్రభుత్వమే నేరుగా నడపడం గాని చేయవలసిందిగా కోరుతున్నాను.

రెవిన్యూ కలెక్షన్స్ విషయమున్నది. మాకు మూడు వంతుల ప్రకారం వసూలు చేస్తున్నారు. తెలంగాణాలో మాత్రం ఒకే దఫా కట్టమంటున్నారు. ఇది చాలా విచిత్రంగా వుంది, ఇక్కడ కూడా సంవత్సరానికి మూడు వంతుల ప్రకారం కట్టుకుంటే రైతాంగానికి సౌకర్యంగా వుంటుంది, ఆ విధంగా చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ, ఈ అవకాశాన్ని యిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటూ యింతటితో సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ యస్. ఆర్. దాట్ల:—అధ్యక్షా, ఈ బడ్జెటు లోటును పూర్తి చేసుకొనే మార్గాలలో నీరా పాపులను అమ్మడం ఒకటిగా సూచించారు. దాని ఆచరణలో గీత కార్మికుల శ్రేయస్సు దృష్టిలో వుంచుకొనడం చాలా అవసరం. కపీసం కల్లుపైనైనా నిషేధం తొలగించకపోతే ఈ సమస్య పరిష్కారం కాదు. ఎక్సయిజ్ డిమాండుసభ ముందుకు వచ్చినప్పుడు ఆ వివరాలలోకి వెళ్ళి మాట్లాడతాను. ప్రస్తుతం మాత్రం మా జిల్లాకు సంబంధించిన కొన్ని విషయాలు ప్రభుత్వ దృష్టికి తీసుకురావలెనని యనుకుంటున్నాను. దేశరక్షణకు సిపాయిలు యుద్ధరంగంలో పోరాడడం ఎంత అవసరమో అలాగే అధికోత్పత్తికి రైతు పొలంలో, కార్మికులు కర్మాగారాలలో చేయవలసిన కృషి కూడా అంత అవసరమనే విషయంతో మేము ఏకీభవిస్తాం. రక్షణ నిధికి విరివిగా యివ్వడం అవసరమని మా పార్టీ చేస్తున్న దోహదం మీకందరికీ తెలిసినవిషయమే. "చాలా తక్కువ వ్యవధిలో మనము మొదటలో సంకల్పించుకొన్న మూడున్నర కోట్ల రూపాయలు రక్షణ నిధికి ప్రజానీకం యిచ్చినందుకు" ఆర్థిక మంత్రిగారు ధన్యవాదాలు తెలిపారు. అందుకు సంతోషం. ఇదే సమయంలో మా జిల్లాలో జరిగిన కొన్ని సంఘటనలు ప్రభుత్వ దృష్టికి తీసుకురాదలచుకున్నాను. మొదటి సారిగా ప్రజానీకం ఎవరూ అడక్కుండానే ఒక్కొక్క రూపాయి అన్నారు. తరువాత ఎకరానికి అయిదు రూపాయిలన్నారు. దానికీ ప్రజానీకం సంతోషంగానే యిచ్చారు. తిరిగి వెంటనే పది రూపాయలను నిర్ణయించారు. మామూలు పరిస్థితులలో అయితే పశ్చిమ గోదావరి జిల్లాలో పది రూపాయలు కాదు, పదిహేను రూపాయలైనా ప్రజలెంతో సంతోషంగా యిస్తారు. కాని యీ సంవత్సరం అక్కడున్న పరిస్థితులేమిటి ?

పల్లసాగు 50 వంతులు తెల్లకంకి తెగులుతో, కొల్లేరు, ఎర్ర కాల్వల ముంపుతో, మొత్తం జిల్లాలో మెట్ట సాగులో 60 వంతుల వరకు పంట పోయింది ఈ పరిస్థితిని గమనించకుండా అక్కడ నిర్బంధంగా వసూలు ప్రారంభించారు. ప్రభుత్వం దీనికి సంబంధించి పంపిన సర్క్యులర్స్ కూడా నా వద్ద వున్నాయి. నర్సాపురం తహసిల్దారు గారు, బి. డి. ఒ. గారు కలిసి వి. ఎల్. డబ్ల్యు లకు, రెవిన్యూ ఇన స్పెక్టరు పంపిన ఒక సర్క్యులర్ తమకు చదివి వినిపిస్తాను.

> "National Defence Fund contribution should be collected on a flat rate of not less than Rs. 5 per acre. This rate should not be relaxed under any circumstances."

రెండవది. తహసిల్దారు గ్రామాధికార్లకు పంపిన సర్క్యులర్. R.O.C. 7658/62 dated 4-1-63. దానిలో-సదరు మొత్తం పల్లపు భూములలో ఎకరానికి పది రూపాయల వంతున, మెరక భూములలో అయిదు రూపాయల వంతునను contribution తీసుకొనడానికి జిల్లాకలెక్టరువారుసూచించియున్నారు. ఆ ప్రకారమే మీరు వసూలు చేయవలయును. అని నరసాపురం బి. డి. ఒ. గారు పంచాయితీ అధ్యక్షులకు V. L. W. లకు బ్లాకులోని 19 గ్రామాలలో 2 లక్షల 93 వేల రూపాయలు వసూలు చేయాలని సర్క్యులర్ పంపారు. ఈ విధంగా జిల్లా కలెక్టరు సమక్షం నుండి క్రింది అధికార్లకు స్పష్టంగా సర్క్యులర్స్ వెడుతున్నాయి. ఆయా ప్రాంతాలలోని ప్రత్యేక పరిస్థితులను దృష్టిలో పెట్టుకోకుండా బలవంతంగా వసూలు చేయడానికి ప్రయత్నించడంమంచి పద్ధతి కాదని మనవి చేస్తున్నాను. ఎప్పుడైతే బలవంతంగా వసూళ్లు ప్రారంభిస్తారో వెంటనే ప్రజల్లో దేశాన్ని రక్షించాలనే భావంపోతుంది. దానివలన మనకు తీరని నష్టం కలుగుతుంది. బలవంతమైన వసూళ్ళు కూడదని మన నెహ్రూ గారు చెబుతున్నారు. బలవంతపు వసూళ్ళను ఆపుచేయించడానికి వెంటనే చర్యలు గైకొన వలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అంతేగాక మరొక విషయాన్ని కూడా యీ సందర్భంలో గమనించవలసివుంది. ఈ వసూళ్ళను రక్షణకమిటీ చేయడంగాకుండా వరసగా జిల్లాలోవున్న ప్రతిఆఫీసరు యిదేపనికై తిరుగుతున్నారు. రెవిన్యూ ఆఫీసర్సు, హైవేసు యింజనీర్సు, పంచాయతీ ఆఫీసర్సు ఒకరేమిటి అంతా దీనికోసం తిరుగుతున్నారు. దీనివలన రైతు పరిస్థితి ఎంత యిబ్బందికరంగా తయారవుతుందో గమనించవలసినదిగా కోరుతున్నాను.

స్కూలులోని ప్రతిపిల్లవాని నుంచి ఒక రూపాయి చొప్పున వసూలు చేయాలన్నారు. పదిరోజులు పోయిన తరువాత మళ్లా తల ఒక్కంటికి 2 రూపాయలు యివ్వాలని నిర్ణయించారు. ఒక్కొక్కనికి 3—4 మంది పిల్లలు వుంటే వారిని చదివించుకోవడమే కష్టమయ్యే పరిస్థితిలో, పేదవారుంటే ఒక్కొక్క కొడుకుకీ లేక కూతురికి 2 రూపాయల చొప్పున యిచ్చుకోవాలంటే ఎట్లా? బడి పంతుళ్లు నిర్బంధం చేయలేరు. దౌర్జన్యాలు చేయలేరు. పరిషత్తులు, సమితుల ప్రశిడెంట్లు వీరిని దూషించడం, ట్రాన్స్ఫర్స్ చేస్తామని బెదిరించడం జరుగుతోంది. ప్రజలలో యీ నిర్బంధం పట్ల విపరీతమైన వ్యతిరేకత ప్రబలుతోంది. అటువంటి నిర్బంధాలను మానిపించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను దేశంలోని ప్రజలందరినీ సమీకరించాలని ఒక ప్రక్క చెబుతూ, రక్షణకమిటీలు, వాలంటీరు దళాలు లేబరు బ్యాంకులు మున్నగునవి పర్పాటు చేయాలనే ప్రయత్నంలో మన రాష్ట్రంలో ముఖ్యంగా మా జిల్లాలో ప్రజలను ఐక్యపరచడానికి బదులు విచ్ఛిన్నంచేసే పద్ధతిలో స్థానిక కాంగ్రెసువారు ప్రవర్తించడం చాల దారుణమైన విషయం. భీమవరం తాలూకా నౌడూరు పంచాయతీబోర్డు అధ్యక్షుడు కమ్యూనిస్టు. రక్షణనిధి కావాలని చెప్పినవెంటనే ఎకరానికి 5 రూపాయలచొప్పున వసూలు చేసి 24 గంటల్లో రక్షణనిధికి సమర్పించారు. అందుకు వీరవాసరం బ్లాకు మొత్తం మీద ఆ పంచాయతీకి మొదటి బహుమతి వచ్చింది. అటువంటి ఆ పంచాయతి అధ్యక్షులను మొదట బ్లాకు రక్షణ కమిటీలో వేశారు. తరువాత గ్రామ రక్షణ కమిటీలో పర్పాటుచేశారు. ఆ తరువాత పమి సర్క్యులర్స్ వచ్చాయోగాని వారిని తీసేశారు. నర్సాపురం తాలూకాలో చించినాడ గ్రామ పంచాయతీ అధ్యక్షుడు వరుసగా మూడు టరములనుంచి వుంటున్నాడు. ఎంత ప్రజాభిమాని గాకపోతే మూడవ టరంలోకూడ అధ్యక్షుడుగా వుంటాడో గమనించండి. అట్లాగే జిన్నూరులో లక్ష్మీనరసింహరాజుగారు ఎక్స్-ఎం. ఎల్. ఎ. మూడు టరములనుంచీ ప్రశిడెంటుగా వుంటున్నారు. ఆ పంచాయతికూడ ప్రథమ బహుమతి పొందినది వారు గట్టిగా కృషిచేశారు. అటువంటి వారినికూడ రక్షణ కమిటీలోకి తీసుకోలేదు. వీరు మా జిల్లాలో కమ్యూనిస్టు పార్టీ వర్కింగు కమిటీ సభ్యులు, వీరెవ్వరినీ తీసుకోకపోయినా మాకు బాధలేదు కాని చాలమంది కాంగ్రెసు వారినే తీసుకోక పోవడం చాల అన్యాయం. తణుకు బ్లాకులో 15 గ్రామాలున్నాయి. అందులో 9 మందిని అసలు రక్షణ కమిటీలోకి తీసుకోలేదు. పంచాయతీల సమితి అధ్యక్షులనే తీసుకోలేదు. సదరు తణుకు సమితి అధ్యక్షులు కాంగ్రెసు

సభ్యులు అయిన వేల్పూరు మున్సబుగారు రాష్ట్ర వ్యాపితంగా పేరున్నవారు. వారినికూడ ఎలిమినేట్ చేశారు. ఒక కంట్రాక్టరును, ఒక గుమాస్తాను, ఒక ఎం. ఎల్. ఎ. గారి బావమరిదిని వేసుకోవడం జరిగింది. దాని ఫలితంగా తణుకు తాలూకాలోని అత్తిలి, పెనుగొండ బ్లాకులలో 2 లక్షలకుపైగా రక్షణనిధికివస్తే తణుకులో సంజీవరెడ్డిగారు టూర్ వచ్చినప్పుడుకూడ 26 వేలు మాత్రమే కలక్షన్ అయింది. ఇప్పుడు 60-70 వేలవరకు కలెక్షను అయిఉండవచ్చు స్థానిక కాంగ్రెసువాదులు ప్రస్తుతం ఎం. ఎల్. ఎ. కు వ్యతిరేకులు కాబట్టి ఎలిమినేట్ చేసేశారు, ఇదీ వున్న పరిస్థితి. చైనావారు యుద్ధం ప్రారంభించిన క్షణం నుంచి మేము మాజిల్లాలో యుద్ధకృషి చేస్తూనే వున్నాము. కామ్రేడ్ రామం గారు వారి ఆరోగ్యం బాగా లేకపోయినప్పటికి గ్రామాలు తిరిగి కృషిచేశారు. పాలకొల్లులోను, భీమవరంలోను మీటింగులుపెట్టి ఉపన్యాసాలు చేశారు. ఏమి చెప్పారో ప్రభుత్వానికి సి. ఐ. డి. ల ద్వారా తెలిసేవుంటుంది. రక్షణ కృషిలో నిమగ్నులై వున్న అటువంటి నాయకులను అరెస్టు చేశారు. ఇప్పటివరకు విడుదల చేయలేదు. ఆరోగ్యం బాగుండకపోయినా విడుదల చేయక పోవడం న్యాయంకాదు. వెంటనే విడుదల చేయాలని మనవి చేస్తున్నాను. దేశభక్తికి హక్కు ఒక్క కాంగ్రెసువారి భుక్తియేకాదు. ఈ హక్కు ప్రజలందరికి భుక్తమనే విషయం గమనించి ప్రజలందరినీ సమీకరించే విధానం అవలంబించాలని మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

గోదావరి ఆనకట్ట విషయం వున్నది. మెరకలేసింది. ఎత్తు చాలినంత లేదు. దీని వలన ఉభయగోదావరిజిల్లాలకు నష్టమనే సంగతి అందరికి తెలుసు. షట్టర్సు వేయాలనే ప్రయత్నం వుంది. శుక్షికలుగా నిలుస్తాయా అనేది వున్నది. సంజీవరెడ్డిగారికికూడ ఉభయగోదావరి జిల్లాలకు నష్టం జరుగుతోందనే సంగతి తెలుసు. ఎ. సి. సుబ్బారెడ్డిగారు ధవిళేశ్వరంలో ఎం. ఎల్. ఎ. లను, ఎం. ఎల్. సీ. లను, రైతాంగాన్ని పిలిచి తర్జనభర్జనలు చేశారు. బారేజి అవసరమని వారుకూడ అనుకుని డబ్బుకొరత గురించికూడ మార్గం ఆలోచించారు. మా అదృష్టవశాత్తు రైల్వేవారు గోదావరికి బ్రిడ్జి కట్టడం కోసం నిర్ణయించారు. ప్రభుత్వం ఆ బ్రిడ్జి, ఆనకట్టకలిపి రోడ్ రెగ్యులేటెడ్ బ్రిడ్జి వేసినట్లయితే మన ప్రభుత్వానికి కొంత ఖర్చుకూడ కలిసివస్తుంది. అప్పటికి ప్రజలు, ప్రభుత్వానికి

కావలసిన డబ్బు యివ్వడానికి సిద్ధంగా వున్నారు. అప్పు ఎంత, కంట్రిబ్యూషన్ ఎంత అనే తర్జనభర్జనలు యిప్పుడు అక్కరలేదు. మన ప్రభుత్వం సెంట్రలు గవర్నమెంటులో వెంటనే మాట్లాడి బ్రిడ్జి, ఆనకట్టల నిర్మాణం సమన్వయం చేసినట్లయితే ఉభయగోదావరిజిల్లాలకు మంచి ఉపయోగకరంగా వుంటుంది.

శ్రీ బి. శ్రీరామమూర్తి (విజయనగరం):—అధ్యక్షా, ఈ బడ్జట్ ప్రతిపాదనలను సమర్థిస్తూ నేను కొద్దిపాటిమాటలు మాత్రం మనవి చేయాలని ఉద్దేశపడుతున్నాను. ప్రభుత్వం చేసే మంచి పనులజాబితా తీసుకొని ప్రత్యేకించి ప్రతి ఒక్కటీ చెప్ప వలెననే కోరికలేదుకాని ముఖ్యమైనవి చెబుతాను. కన్స్యూమర్స్ కో-ఆపరేటివ్ స్టోర్స్ గురించి చెబుతాను. ప్రభుత్వోద్యోగులకు ఆహారదినుసులు, తదితర వస్తువులు సరసమైన ధరలకు అందించటానికి ప్రభుత్వం ప్రయత్నించడం ఎంతైనా సబబుగా. సమంజసంగా వుంది. ఇది జిల్లాకేంద్రాలకుమాత్రమే పరిమితం కాకుండా 50 వేల జనాభాకుమించిన ప్రతిపట్టణానికి విస్తరింపచేయడానికి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంకూడ ఎంతైనా సబబైనది, సమంజసమైనది. సామాన్యమైన ఉద్యోగులకు సరసమైన ధరలకు పదార్థాలు దొరకడానికి, ధరలనదుపులో పెట్టడానికి ప్రభుత్వం చేసిన యీ కృషి చాల సబబుగా వున్నదని యింకొకమారు మనవి చేస్తున్నాను. ఇదిగాక, ఫుడ్‌రిజర్వ్స్ పెంచడానికికూడ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగింది. రెండున్నర లక్షల టన్నులఆహారధాన్యాలు నిలవచేయడానికి ప్రభుత్వం సేకరించడంకూడ యిందుకుతోడ్పడుతుంది. నేషనల్ ఎమర్జన్సీ దృష్ట్యా పొదుపు ద్వారా కొంత డబ్బు సాధించాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. ప్రభుత్వం కార్యాలయాలఖర్చులో సుమారు ఒక కోటిరూపాయల వరకు ఆదా చేయడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం ఎంతైనా సబబుగా వుంది. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలలో ముఖ్యమైనది, అవసరమైనది మరొకటున్నది. అది దేశరక్షణనిమిత్తం ప్రాణదానంచేయడానికి పూనుకున్న రక్షణసిబ్బందికి, వారికి కుటుంబాలకు కావలసిన వసతులను కల్పించడం, వారి బిడ్డలకు ఉచితంగా విద్యా సౌకర్యం కల్పించడంతోపాటు ప్రభుత్వం స్వాధీనంలో వున్న భూములను యుద్ధంముగిసిన తరువాత తిరిగివచ్చే రక్షణసిబ్బందికి యివ్వడం. ప్రభుత్వం తీసుకున్న యీ నిర్ణయాలు సరియైనవి, హర్షించవలసినవి. రక్షణ కృషిలో రాష్ట్రంలోని యావన్మంది ప్రజలు చాల ఉత్సాహంతో పాల్గొని అను

కున్న టార్గెటుకుమించి రక్షణనిధికి సమర్పించారు. టార్గెటుకుమించి అనతి కాలంలోనే వసూలు చేసినందుకు ప్రభుత్వాన్ని అభినందించవలసియున్నది. ఆంధ్రప్రభుత్వాన్ని, ముఖ్య మంత్రిగారిని, దేశంలో యీ కార్యక్రమానికి పూను కున్న వివిధ సంస్థలను, ప్రజలను అభినందించ వలసివుంటుంది. నా ముందు మాట్లాడిన మిత్రులు చాలా విచారకరమైన విషయం ఒక్కటి చెప్పారు. ప్రభుత్వం జబర్దస్తీతో, బలవంతంతో ప్రజలనుంచి డబ్బు వసూలుచేసే కార్య క్రమానికి పూనుకోవడం ఎంతైనా శోచనీయం అన్నారు. సామాన్యంగా targets నిర్ణయం చేయనిదే మనం సాధించే ఫలితాన్ని measure చేయడం కష్టం. డబ్బు ఎంతవసూలు చేయాలనే నిర్ణయాన్ని ఆర్డర్ల రూపంలో క్రిందికి పోవడం జరుగుతుంది. ఎకరానికి యింతవసూలు చేస్తే బాగుంటుందని ఒక్కొక్క తాలూకాలో నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. ప్రజల ప్రతినిధులు తీసుకున్న అటువంటి నిర్ణయాలను అందరికీ అందజేయాలికదా. అట్టి నిర్ణయాన్ని ఉద్యోగస్థులకు అందజేస్తే అది బలవంతానికి నిర్బంధానికి తార్కాణంగా మాట్లాడితే చాల విచారకరమైన పరిస్థితి. ఈ రకమైన అనుమానాలను ప్రకటించడం ద్వారా వేరే రకమైన అనుమానాలకు ఆస్కారం కల్పించవద్దని మనవి చేస్తున్నాను. బలవంతంతో సంబంధం లేని కార్యక్రమాన్ని ఊహించలేని వారికి N.D.F. వసూళ్ళు చేయడం సరియైనఉదాహరణగా వారికి తెలియపరుస్తున్నాను. ప్రతి గ్రామంలో యింతడబ్బు యిస్తున్నారండి తీసుకొనివెళ్లండి అని ప్రజలు ఆహ్వానించగా వెళ్లి వసూలు చేస్తున్నారు. దానికి అందరూ హర్షించవలసి ఉంది. రాష్ట్రంలో బంగారు పనులు చేసేవారు చాలామంది కొంతవరకు యిబ్బంది పడ్డారు. వారు సుమారు పదివేల మంది ఉండవచ్చు. వారిగురించి ప్రభుత్వం శ్రద్ధ తీసుకోవలసిన అవసరం ఉంది. వారు ఇక తయారు చేయవలసినవి చేతితో చేయడం సాధ్యంకాదు. వారికి ట్రెయినింగు ఉండాలి. ఉన్నప్పటికీ కొంత హెచ్చు విలువయిన మెషినరీ ఉపయోగిస్తేగాని తయారు చేయలేరు. మెషినరీ యిబ్బందులను తీర్చడానికి కో-ఆపరేటివ్ సొసైటీలను పెట్టడంద్వారా అటువంటి అవకాశం వారికి కలుగచేయాలి తప్ప వేరే సాధ్యంకాదు. ఇండస్ట్రియల్ కోఆపరేటివులను ప్రతి ప్రాంతంలో ఏర్పాటు చేయడానికి వీలుంటుంది. అటువంటి కోఆపరేటివులలో ట్రంకు పెట్టెలు, బకెట్టులు తయారు చేయాలి. వారికి గొడుగు ఊచలు తయారు చేయడంలో ప్రావీణ్యం ఉంది. కాబట్టి షేరుకేపిటల్ పెట్టుకొని

కోఆపరేటివ్స్‌లో చేరడానికి సిద్ధంగా ఉన్న సందర్భంలో ప్రభుత్వం ముందుకు రావాలని, సహకరించాలని నేను కోరుతున్నాను. వారికి ప్రత్యేకించి కొత్తగా వృత్తి ఉపాధులు కల్పించడానికి, అర్హులైన యితర రంగాలలో ఉద్యోగావకాశాలు కల్పించడానికి ప్రభుత్వం పూనుకోవాలని యీసందర్భంలో మనవి చేస్తున్నాను. రాష్ట్రమొత్తం ఆర్థిక పరిస్థితి చూసుకుంటూ ఆర్థికశాఖ మంత్రిగారు మాట్లాడుతూ నాకు చాల సంతృప్తికరంగా ఉన్నాయన్నారు. నేను వారి ఆశాభావాన్ని పూర్తిగా పంచుకోవడం కష్టం. వారితో సంపూర్ణంగా అంగీకరించలేను. ఉన్న పరిస్థితులు చాలా భిన్నంగా ఉన్నాయి. పారిశ్రామిక ఉత్పత్తి తగ్గిపోయింది. కుంటుపడిందని వ్యవసాయకంగాఉత్పత్తి తగ్గిందనే విషయం లెక్కల ద్వారా తెలిసిపోయింది. పారిశ్రామికంగా 1959 నుంచి 1960 వరకు 20 పాయింట్లు తగ్గుతూ వస్తోంది. 1960 నుంచి61 లో 20పాయింట్లు పెరిగితే 61నుంచి62వరకు 15పాయింట్లు ఉత్పత్తి పెరిగింది. ఆ విధముగా పెరుగుదలస్థాయి పడిపోయింది. అదేరకముగా ఆహారధాన్యాల ఉత్పత్తిలో కూడా పరిస్థితి కనిపిస్తున్నది. 1958-59లో ఇండెక్సు 181.6 ఉంది 1959-60లో 180.07ఉంది. 1960-61లో 171.43 ఉంది. అందుచేత ప్రతి సంవత్సరం తగ్గుతూ ఉన్నది. ఈ సంవత్సరం 4కోట్ల ఎకరాలను సాగులోకి తీసుకువచ్చారు. దానిలో అదనంగా పండిన పంట ఒకలక్ష టన్నులు మాత్రమే. అందుచేత productivity చూస్తే ఎక్కువ ఎకరాలను సాగులోకి తెచ్చినా తక్కువ yield వచ్చిన పరిస్థితి చూస్తే అది సంతోషించవలసిన విషయం కాదు. 1961-62లో target 43.6 టన్నులు అనుకున్నాం. పండినది 35.97వేల టన్నులు మాత్రమే. 7,620 టన్నులు అనుకున్నదాని కంటె తక్కువ సాధించిన విషయం తెలిసినదే. ఉత్పత్తి పెరగలేదా, deteriorate కాలేదు. అంటే దానివల్ల తృప్తిలేదు. Rate of growth తక్కువ, tempo of progress చాలా తక్కువగా ఉండడం ఆందోళనకరమైన పరిస్థితి. అంతేకాదు. ఒక ప్రక్కనుంచి ఎంత స్వల్పమైనా పెరిగిన ధరలు మరింత పెరిగాయి. నిరుద్యోగం పెరిగింది. రెండింటినీ కలిపి చూసుకుంటే మరింత ఆందోళనకరమైన పరిస్థితి.

(*Mr. Speaker in the Chair*)

Notified vacancies గత సంవత్సరం కంటె యీసంవత్సరం తగ్గినవి. అందుచేత ఒక complacent attitudeకి అవకాశం లేదు. దీనిని తీవ్రమయిన పరిస్థితిగా భావించి పరిష్కరించడానికి పూనుకోవాలని మాత్రం మనవి చేస్తు

న్నాను. Emergency వచ్చిన సందర్భంలో plan amountsను re-allocation చేయవలసిన అవసరం గురించి కేంద్రంనుంచి వచ్చిన తాకీదును పురస్కరించుకుని కొన్ని నిర్ణయాలు తీసుకున్నారు. ఆ రకంగా చూస్తే చాల త్వరితగతిని పారిశ్రామికంగా, వ్యవసాయికంగా ఉత్పత్తిని అధికతరంచేయాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని సాధించడానికి ప్రస్తుతం ఉన్న బడ్జెటు సొమ్ము లేక ప్లాను సొమ్ము ఏరకంగా అనుకూలమైన పద్ధతిలో re-allocation జరిగింది అనేది చూసుకోవాలి. అనుమానం ఉన్న, నచ్చని విషయాలను మనవి చేస్తున్నాను. వ్యవసాయ కార్యక్రమం క్రింద గత సంవత్సరలో 13.47 కోట్లు ఖర్చు చేస్తే ప్రస్తుతం 13.03కోట్లకు అంచనా తగ్గింది. పవరుకు యిదివరకు 4.23 కోట్లు అయితే ఈ సంవత్సరం 3.2 కోట్లకు తగ్గింది. పరిశ్రమలకు గత సంవత్సరం 4.32కోట్లు అయితే యీ సంవత్సరం 3.26 కోట్లకు తగ్గింది. ఇరిగేషనుకు గత సంవత్సరం16.54కోట్లు అయితే యిప్పుడు 16.63కోట్లు అంచనా. అనగా సుమారు 9లక్షలుమాత్రమే పెరిగింది. అదే రకంగా అగ్రికల్చరల్ రిసెర్చికి 1963-64 సంవత్సరంలో 17 లక్షలు ఖర్చు పెట్టదలచారు. మైనరు ఇరిగేషనుకు 62-63లో 4.70 కోట్లు రూపాయలు ఖర్చు చేస్తే 63-64లో 4.17 ఖర్చు చేయడానికి నిర్ణయం చేయబడినది. ఈసొమ్ము కూడా తగ్గింది. ఈరకముగా మొత్తం తక్కువ అయినప్పుడు అనుకున్న ఫలితాన్ని సాధించడం సాధ్యం కాదు. రైతాంగానికి ఋణాలను అధికంగా యివ్వడానికి ప్రభుత్వం చేస్తున్న కృషి హర్షించదగినది. నూతిని త్రవ్వడానికి రెండు వేలు యివ్వాలని సంకల్పం. Advances to cultivation గత సంవత్సరం రు. 6.97కోట్లు ఉండగా యీసంవత్సరం 6.76 కోట్లకు తగ్గింది. అందుచేత తగ్గినటువంటి మొత్తం పెంచిన ratioలో సదుపాయాలు అందడం సామాన్యంగా సాధ్యంకాదు. పొదుపు గురించి administration క్రింద 62-63లో 31.26 లక్షలు ఖర్చవుతుందని అదనంగా saving కోటి రూపాయలని నిర్ణయం తీసుకోబడినది.

అందుచేత ఇది ఏరకముగా వచ్చినదో తెలియదు కాని మొత్తానికి saving వుంటుంది కాబట్టి ఇది చాల మంచిదయిన పరిస్థితే. Public debt విపరీతముగా పెరుగుతున్నది. పెరగడము మాత్ర మేకాదు. దీనివల్ల debt service క్రింద చాల మొత్తము ఖర్చు చేయవలసి వస్తోంది. గత సంవత్సరము 21.84 కోట్లు ఖర్చు చేస్తే ఇప్పుడు 23.52కోట్లు ఖర్చుచేయవలసి వుంటుంది. బడ్జెటులో అయిదవ వంతు

ఈ significant portion పాతబుణాల మీద వడ్డీలు చెల్లించే దానికి ఖర్చు అవడము చాల విచారకరమయిన విషయము. ఈ రకముగా చూసుకొన్నప్పుడు దీనివల్ల వచ్చే ఫలితము ఆమేరకు వుంటుందా అని ఆలోచిస్తే అది అనుమానాస్పదముగా వున్నదని గత సంవత్సరము చేసిన చర్చలలోనే తేలిపోయినది. ఉదాహరణకు నాగార్జున సాగర్ ప్రాజక్టు తీసుకొంటే గత బడ్జెటు సందర్భములో మాట్లాడుతూ ఆర్థిక మంత్రిగారు ఇలా అన్నారు. సుమారు 1.56 కోట్లు వడ్డి క్రింద చెల్లించవలసి వుంటుంది. This can never be covered by direct attemps from the project అని అన్నారు. ఇది ఏరకముగా ఎదుర్కొంటున్నాము అని ఆలోచించవలసి వుంటుంది. ఈ సంవత్సరము river valley projects క్రింద ఒక irrigation projectsకే 3.39 కోట్లు interest చెల్లించవలసివుంటుంది. Electricity projects మీదరావలసిన return వున్నదా లేదా అంటే they are not in a position to meet even 50% liability అని గతసారి ఆర్థిక మంత్రి గారు చెప్పారు.

ఒక ప్రక్క హెచ్చు investment చేస్తున్నాము. దాని మీద వున్న debt services అధికమవుతున్నవి. Returns తగ్గుతున్నందువల్ల ఆందోళనకరముగా వుంది. దీనిని గురించి పరిశీలన చేసేదానికి యోచనచేయడము మంచిదని మనవి చేస్తున్నాను. Financial returns of the products ను పరిశీలన చేయుటకు ఒక Research Programme Committeeని ఏర్పాటుచేస్తే బాగుంటుందని ప్లానింగు కమీషను చెప్పింది. ఆ రకముగా నిర్ణయం తీసుకొంటే బాగుంటుందని మనవి చేస్తున్నాను. ఒక ప్రాజెక్టు పూర్తి అవడానికి 10 సంవత్సరాల నుంచి 5 సంవత్సరాలకు తగ్గించడానికి అవకాశము ఉన్నప్పుడు ఈ capital investment debt capital క్రింద తయారు కావలసిన పరిస్థితి వుండదు. By proper phasing of the product, with the help of the technology ఈ situation ను solve చేయడానికి కావలసిన ప్రయత్నము serious గా చేయాలని మనవి చేస్తున్నాను. ప్రణాళిక గురించి కూడ తీవ్రముగా ఆలోచించ వలసి వస్తోంది. మూడవ ప్రణాళికలో చేద్దామను కొన్న ఖర్చు పూర్తిగా చేయగలుగుతామా లేదా అనే అనుమాన పరిస్థితి ఏర్పడుతున్నది. ఈ సంవత్సరము కేంద్రమునుంచి 42 కోట్లు వస్తుందని అనుకొంటే 34 కోట్లుమాత్ర మేవచ్చినది. మనము మూడవప్రణాళికా కాలంలో

ఖర్చు చేద్దామనుకొన్న 305 కోట్ల రూపాయలే తక్కువ. అసలు ఇదికూడ ఖర్చు చేయలేని అవస్థ మనకు కలుగుతుందా అనే భీతి ప్రతి ఒక్కరితోను వున్నది. ఈ సంవత్సరము ఖర్చుచేద్దామని అనుకొన్న 34 కోట్లు కలుపు కొన్నపుడు కేంద్రము యిచ్చిన మొత్తము సుమారు 95 కోట్లు వరకు అవుతుంది. ఇంక 105 కోట్లు కేంద్రము యివ్వవలసి వుంటుంది. ఆ ఖర్చు రెండు సంవత్సరాలలో 52 కోట్లుపై చిల్లర కేంద్రము ఇవ్వవలసి వుంటుంది. అంతవరకు ఇవ్వడము సాధ్యము కాకపోతే మనము ఏమి అవుతాము. మన తాలూకు out lay ని తక్కువగా వేసుకొన్నాము. ఇది కేంద్రానికి తెలియపరచినది. కేంద్రానికి నచ్చ చెప్పడానికి చేసిన ప్రయత్నము ఈ సభకు తెలుసు. 2వ ప్రణాళిక కన్న 3వ ప్రణాళిక 73 % మాత్రమే హెచ్చువుంది. కాని మద్రాసు ప్రణాళిక 75% హెచ్చుగా వుంది. మైసూరు ప్రణాళిక 78% హెచ్చుగా ఉంది. కేరళ 113% హెచ్చుగా వుంది. మన ప్రణాళిక out lay తక్కువేకదా. జనాభా దామాషాను బట్టి చూసుకొన్నపుడు మన తాలూకు ప్రణాళిక out lay 320 కోట్లు ఉండవలసినది. 305 కోట్లు మాత్రమే పెట్టుకొన్నాము. మైసూరుకు 207 కోట్లు వుండవలసినది. 240 కోట్లు పెట్టుకొన్నది. కేరళ 147 కోట్లు వుండ వలసి వుంటే 175 కోట్లు ఉంది. జనాభా దామాషానుబట్టి వుండవలసిన స్థాయిలో వుండలేక పోయాము. కేంద్రప్రభుత్వము నుంచి మనకు65% మాత్రమే సహాయము వస్తుంది. ఒరిస్సా ప్రభుత్వానికి 85% వస్తుంది. ఉత్తరప్రదేశ్‌కు 75% వస్తుంది. మధ్యప్రదేశ్‌కు 69% వస్తుంది. కాని మనకు వస్తున్న సహాయము చాలతక్కువ. అదికూడ రాని పరిస్థితులవల్ల కేంద్రము మన రాష్ట్రాన్ని చిన్నచూపు చూస్తుందని ఆలోచన చేయవలసి వుంటుంది. ఏ ప్రాజక్టు మనము తలపెట్టినా కేంద్రము అభ్యంతరము తెలుపుతున్నది అనే భయము కలుగుతోంది. Marine Diesel Engine factory విషయములో మన ప్రభుత్వానికి కబురయినా చేయకుండా ఈ రాష్ట్రము నుంచి మద్రాసుకు తరలించుకొని పోయిన పరిస్థితి ఏమీ బాగా లేదు. 11 ఇరిగేషన్ పథకాలకు కేంద్రము నుంచి technical clearance రాక వుండిపోయినవి. అభివృద్ధి కోసం చేసిన తీర్మానాలకు తిరుగు రసీదు ఇవ్వని పరిస్థితి దాపురించినది. ఈ పద్ధతి బాగాలేదని సింథటిక్ డ్రగ్ ఫ్యాక్టరీకు స్థాపన సందర్భములో కేంద్రమంత్రి ఎదుట ఘాటుగాచెప్పడము జరిగింది. ఆంధ్రరాష్ట్రము ఉనికివి విస్మరిస్తోందని విమర్శించినతము ఖండించడము జరిగింది.

Heavy electricals విషయములో ముందుగా ప్రజలకు మంత్రిగారు తెలియపరచడము ఎంతయినా సంతోషించవలసిన విషయము. ఒక్క మారు ఆంధ్ర ప్రజలు ఆందోళన చేసిన ఫలితముగా ప్రయోజనము కల్గింది. సరియైన టైముకు ముఖ్యమంత్రిగారు ప్రధాన మంత్రికి ఉత్తరం వ్రాయడము జరిగింది. కొంత ఆందోళన జరిగితే తప్ప కేంద్రము వినలేదేమో అని అనుమాన పరిస్థితులను పునరాలోచించు కోవలసి వుంటుంది. Industrial Development Corporation కొన్ని పరిశ్రమలు పెట్టేదానికి లైసెన్సులు వచ్చాయని ఆర్థికమంత్రిగారు చెప్పారు. సంతోషముగా వుందని చెప్పారు. పారిశ్రామికముగా అభివృద్ధి జరుగుతున్నందుకు సంతోషమే. గతబడ్జెటు సమావేశములో మనముఅనుకొన్నాము. Gas industry కి, Electrical motors కి licence ల కొరకు apply చేసి ఏమి అయినదో తెలియడము లేదని అనుకొన్నాము. వాటి గురించికూడా తేల్చుకొంటే మంచిది. ప్రతి సందర్భములోను మనకు చుక్క ఎదురు అనుకోవలసి వస్తోంది. దీనికి కావలసిన అంకెలు మనదగ్గర వున్నవి. 1953 నుంచి 1961 వరకు మన ప్రభుత్వము 361 అప్లికేషన్సు సిఫార్సు చేస్తే 170 లైసెన్సుల మాత్రమే కేంద్రము మంజూరు చేసినది. 1952 నుంచి 1959 వరకు కేంద్రము మంజూరు చేసిన లైసెన్సులు చూసుకొంటే అందులో 33 శాతము బొంబాయికి పోయాయి. 15% బెంగాలుకు, 4% మాత్రమే ఆంధ్రలో యివ్వడము జరిగింది. Central sector లో చూస్తే మొదటి రెండు ప్రణాళికా కాలములలోను బెంగాలులో 187.88 కోట్లు ఖర్చుచేసినది. ఒరిస్సాలో 238 కోట్లు ఖర్చు చేసినది. మధ్యప్రదేశ్‌లో 194.55 కోట్లు ఖర్చు చేసినది. మద్రాసులో 78.86 కోట్లు ఖర్చు జరిగింది. మన రాష్ట్రములో చెప్పుకోతగ్గ ఖర్చు చేయనందుకు విచారముగా వుంది. 1959 నాటికి Central sector లో 29 ప్రాజక్టుల పై మొత్తము 800 కోట్లు ఖర్చు చేయడము జరిగింది. మనరాష్ట్రములో మొత్తము 14 కోట్లు ఖర్చు జరిగింది. అందులో 12 1/2 కోట్లు ship building yard క్రింద 1 1/2 కోట్లు ప్రాగాటూల్స్ క్రింద పోయింది. ఇది చూస్తే కేంద్రము ఇక్కడ చేసే ఖర్చుచాలా తక్కువగా వుందని తెలుస్తున్నది. ఎంతగోడు చేసినా మన అభిప్రాయాన్ని ప్రక్కకు నెట్టుతోందనేది తేలుతోంది. అందుచేత ఈరకంగా వున్నప్పుడు కేంద్రంమీద కావలసిన వత్తిడి తీసుకురావడం తప్ప వేరే మార్గంలేదు. వాటికోసం మనం స్ట్రాంగ్ కేస్ ఒకటి తయారుచేసుకో

వలసివుంది. ఈ మధ్యనే మూడవ పంచవర్ష ప్రణాళికలో ప్రత్యేకించి రీజినల్ ఇమ్‌బాలెన్స్‌ను పోగొట్టటానికి ప్రయత్నించటానికి పూనుకోవాలని కేంద్ర ప్రభుత్వం మూడవ పంచవర్ష ప్రణాళికలో ప్రత్యేకమైన అధ్యాయం కేటాయించి దానిమీద డిటైల్డ్‌గా డిస్కస్ చేయటం జరిగింది. ఈ మధ్య ప్రతికలలో ఎకనమిక్‌గా బాక్‌వర్డ్‌గా వున్న ప్రాంతాలకు ప్రాధాన్యం ఇవ్వాలని, బాక్‌వర్డ్‌నెస్‌కు క్రైటీరియా ఇవాల్వ్ చేసి ప్రతి రీజియన్‌లోనూ, ప్రతి రాష్ట్రంలోనూ గమనించాలని నిర్ణయం తీసుకోవటం జరిగిందని వార్తవచ్చింది. మన రాష్ట్రంలో డిఫరెంట్ యాంగిల్స్‌నుండి, డిఫరెంట్ పొజిషన్‌లో మనం తీసుకొన్న నిర్ణయాలను వారికి తెలియచేసి వాటిని వారు ఒప్పుకోకపోతే వాటిని బేసిక్ చేసుకొని ఎసంబ్లి ముందుపెట్టిఆందోళన చేయవలసినపరిస్థితి వుంది. అన్నియాంగిల్స్‌లో చూసినప్పుడు వారుఅనుకొన్న క్రైటిరీయాలో నేను కొన్నిఅంశాలను తీసుకొన్నాను. జాతీయ ఆదాయం తీసుకొన్నప్పుడు పశ్చిమ బెంగాల్‌లో 461 కోట్లు వుంటే పంజాబులో 432 కోట్లు, మహారాష్ట్రలో 388 కోట్లు, గుజరాత్‌లో 391 కోట్లు, మద్రాసులో 359 కోట్లు, అస్సాంలో 330 కోట్లు, బీహార్‌లో 297 కోట్లు వుంటే ఆంధ్రలో 295 కోట్లు మాత్రమే వుంది. తలసరి ఆదాయం పెరుగుదల చూసుకొంటే రెండవ పంచవర్ష ప్రణాళికాంతానికి ఆంధ్రప్రదేశ్‌లో 17.7 పర్సెంటు పెరిగితే ఒరిస్సాలో 59.9 పర్సెంటు, మధ్య ప్రదేశ్ లో 27.9 పర్సెంటు, పంజాబ్‌లో 27.6 పర్సెంటు, రాజస్థాన్‌లో 18.8 పర్సెంటు. మద్రాసులో 22.1 పర్సెంటు. హిమాచల్‌ప్రదేశ్‌లో 38 4 పర్సెంటు పెరిగింది. తలసరి ఆదాయం మిగిలిన రాష్ట్రాలలో పెరుగుతున్నప్పుడు మనం కూడ ఆస్థాయిని మైన్‌టెన్ చేయవలసివుంది. ఇక విద్యుచ్ఛక్తి వినియోగం చూస్తే రెండవ పంచవర్ష ప్రణాళిక అంతానికి చూస్తే ఆంధ్రరాష్ట్రం 15 యూనిట్లు కన్స్యూమ్‌చేస్తే మద్రాసు 60 యూనిట్లు, కేరళ 30, మైసూరు 35 యూట్లు కన్స్యూమ్ చేస్తే ఆలిండియా యావరేజ్ 45 యూనిట్లు వున్నది, మూడవ ప్రణాళిక అంతానికి మన తాలూకు లక్ష్యం 45 యూనిట్లు సాధించాలని, అప్పుడు ఆలిండియా యావరేజ్ లక్ష్యం 95 యూనిట్లు అవుతుంది. ఏ రకంగా చూసినా మనం వెనుకబడివున్నాము. 1959-60 సంవత్సరంలో దేశం మొత్తంమీద అమలు చేసిన విద్యుచ్ఛక్తి 12,300 మిలియన్ కిలోవాట్స్ అయితే షుమారు 65 పర్సెంటు బొంబాయి, మద్రాసు, బెంగాల్, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాలలో ఖర్చు అయింది. ఆంధ్రలో 510 మిలియన్ కిలోవాట్స్ వినియోగిస్తే

బొంబాయిలో 3,373, వెస్ట్ బెంగాల్‌లో 1,343, మద్రాసులో 1,430, ఉత్తర ప్రదేశ్‌లో 889, మైసూరులో 841 మిలియన్ కిలోవాట్ల విద్యుచ్ఛక్తి వినియోగించబడ్డది. వ్యవసాయకంగా మన రాష్ట్రం అతి ప్రధానమైనదయినప్పటికి నీటిపారుదల విషయంలో కూడ మనం వెనుకబడి వున్నట్లు ఇచ్చిన అంకెలవల్ల తెలుస్తున్నది. 1960-61 వ సంవత్సరంలో ఇచ్చిన అంకెల ప్రకారం సేద్యం అయిన మొత్తం విస్తీర్ణములో నీటి పారుదల వున్న శాతం మన రాష్ట్రంలో 27.29 పర్సెంటు, బెంగాల్‌లో, 32 పర్సెంటు, బీహారులో 48పర్సెంటు అస్సాంలో 50 నుండి 52 పర్సెంటు వరకు, పంజాబ్ జమ్ము కాశ్మీర్ రాష్ట్రాలలో వుంది. ఈ వివరాలన్నీ చూస్తే మనం అన్నిటిలో వెనుకబడి వున్నామని తెలుస్తున్నది. ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని, వివిధ రంగాలనుండి మన కేస్‌ను కేంద్రానికి ప్రెజెంట్‌చేసి అవసరమయితే ఆందోళన చేయవలసివుంది. కేంద్రం ఇంకా నిర్ణయం చేయకుండా వున్న ప్రాజెక్టులు వున్నాయి. మనం వాటి గురించి వత్తిడి చేయవలసి వుంది. సెంట్రల్ సెక్టార్‌లో ఇంకా నిర్ణయం కాని స్టీల్ ప్లాంట్స్, ప్రెసిషన్ ఇన్‌స్ట్రుమెంట్స్ (Steel plants, precision instruments) హెవి స్ట్రక్చరల్ ఇండస్ట్రీస్ యాటామిక్ పవర్ స్టేషన్స్, మొదలైన ఇండస్ట్రీస్ వున్నాయి. మన రాష్ట్ర అవసరాలను దృష్టిలో పెట్టుకొని వాటికి ప్రయత్నంచేయటం ప్రధాన భాగమని నేను అభిప్రాయపడుతున్నాను. అవసరమయితే వాటికొరకు ఆందోళన చేయటానికి కూడా మనం సిద్ధపడాలి. ఇక ఇంటర్నల్‌గా చూసుకొన్నప్పుడు మనం అనుకొన్న ఫలితాలు సాధించలేక పోతున్నాము. అదనంగా కొంత పన్ను వేసుకొని ఆదాయాన్ని ఎక్కువ చేస్తేతప్ప మనం.అనుకొన్న కార్యక్రమం సాధ్యం కాదెమోననిపిస్తుంది. ఆర్థికమంత్రిగారు తమ ప్రసంగంలో నాలుగుకోట్లు అదనంగా సేకరించవలసి వుందని చెప్పారు. అది నిజమే. ఈ సందర్భంలో వారి దృష్టి ఒక విషయం తీసుకు రాదలచుకొన్నాను. మన ప్రభుత్వానికి అదర్ దాన్ గవర్నమెంటు బాడీస్ (other than Government bodies) నుండి 1959 మార్చికి నాటికి రావలసిన మొత్తం నాలుగున్నర కోట్ల రూపాయలువుంది. సేల్స్ టాక్స్ ద్వారా రావలసిన ఎరియర్స్ కోటి ముప్పైఎంతొమ్మిది వేల పై చిల్లరవుంది. డైరెక్టరు ఆఫ్ మైన్స్ అందు జ్యూయలజికి కొన్నిలక్షలు రావలసివుంది. ఈ విధంగా మనకు రావలసిన ఎరియర్స్ కొన్ని కోట్లు వున్నాయి. వాటిని ముందుగా చేయటం ప్రథమ కార్యక్రమంగా పెట్టుకోవాలి. ఇలాంటి విపత్కర పరిస్థితులలో ఇవ్వ లేని వ్యక్తి కూడ తన కష్టార్జితంలోనుండి ప్రభుత్వానికి కొంత దానం చేస్తున్న

ప్పుడు, విరాళాలు ఇస్తున్నప్పుడు గవర్నమెంటుకు రావలసిన బకాయిలను ఇవ్వ దగిన పెద్దవారినుండి వసూలు చేయటానికి వెనకాడవలసిన అవసరంలేదు. అలా వసూలు చేస్తే మనకు అవసరమైన మొత్తంలో కొంత భర్తీచేయవచ్చును. ఈ సందర్భంలో మా జిల్లా గురించి ఒక మాట మనవిచేసి సెలవుతీసుకొంటాను. కేంద్రప్రభుత్వం ఈ రాష్ట్రాన్ని ఏ రకంగా చూస్తున్నదో అదేరకంగా మన రాష్ట్ర ప్రభుత్వం మా జిల్లాను చూస్తున్నదనే అనుమానం మా జిల్లాలో అందరకూవుంది. మొదటి రెండు ప్రణాళికలలో మా జిల్లాలో అమలుజరిగిన అభివృద్ధి కార్య క్రమాలు చూస్తే చాల తక్కువ. మొదటి ప్రణాళికలో గంభీరగడ్డ ప్రాజెక్టును అమలు చేయటం ద్వారా 5,19 వేల ఎకరాలకు మాత్రమే ఉపయోగం కలిగింది. రెండవ ప్రణాళికలో డెంకాడ ఆనకట్టను బాగుచేశారు. అది మొన్న వర్షాలకు కొట్టుకుపోయింది. దానిని మేము మర్చిపోవచ్చునేమో. ఈబడ్జెటులో దానికి ప్రొవి జన్ వున్నట్టు కన్పించలేదు. దీనిగురించి ఆలోచించవలసిందని కోరుతున్నాను. అవి కాక ఇంకా కొన్ని ప్రాజెక్టులు వున్నాయి. శారదా నదిమీద, చంపావతి నదిమీద రిజర్వాయర్స్ కట్టాలని కోరటం జరిగింది. తాండవ నదిమీద రిజర్వాయర్ కట్టా లని కోరాము. వాటి గురించి ప్రభుత్వం శ్రద్ధ తీసుకోవాలి. ప్లాన్‌లో చేరిన ఒక్క ప్రాజెక్టు తాండవ నదిమీద రిజర్వాయర్ కాస్తా కేంద్రం టెక్నికల్ క్లియరెన్స్ లేదన్న కారణం చేత ఆగిపోయింది. మూడవ పంచవర్ష ప్రణాళికలో నైనా వెనుకబడిన శ్రీకాకుళం, విశాఖపట్టణం జిల్లాలకోసం ప్రత్యేకించి కృషి చేయాలి. మూడవ పంచవర్ష ప్రణాళికలో వ్రాసిన అంశాలను మర్చిపోవటం సబబు కాదు కదా. ఆ జిల్లాల గురించి ఏమీ చేయకపోతే ఇంతకుమించిన ఆందోళన ఆ జిల్లాల నుండి రావాల్సివుంటుంది. కనుక అటువంటిదానికి తావులేకుండా ప్రభుత్వం ఆ జిల్లాల పట్ల శ్రద్ధ చూపించి కార్యక్రమాలు తలపెట్టటానికి పూనుకోవాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ యం. రాంగోపాల్‌రెడ్డి (మైడారం) :— అధ్యక్షా, ఫైనాన్స్ మినిష్టరు గారు ప్రవేశపెట్టిన ప్రతిపాదనలను కొంత బలపరుస్తూ కొంత వ్యతిరే కిస్తున్నాను. ఇప్పుడు ఒక కమ్యూనిస్టు సభ్యుడుమాట్లాడుతూ రక్షణనిధి బలవంతంగా వసూలు చేశారని చెప్పారు. నేను రెండు జిల్లాలలో రెండు మూడు లక్షలమందిని కలుసుకొన్నాను. కరీంనగర్ జిల్లా వెనుకబడిన జిల్లా, రాజకీయంగా చైతన్యం లేని

జిల్లా. అక్కడ ఎటువంటి వత్తిడి లేకుండానే వసూళ్లు జరిగాయి. ఎక్కడైనా ఏదైనా బలవంతం అనేది జరిగివుంటే ఆ లోపం అక్కడ వున్న ప్రతినిధులది కాని స్థానికంగా వున్న ఆఫీసర్లది కాదని మనవిచేస్తున్నాను. ఇక ఫైనాన్స్ మినిష్టర్ గారు ప్లానింగ్‌కు 305 కోట్ల రూపాయలు కావాలన్న విషయాన్ని తెలిపారు. దానిని నేనూ ఒప్పుకొంటున్నాను. జాతీయ అత్యవసర పరిస్థితులలో పన్నులు విధించవలసిన అవసరంవుంది. దానిని కూడా నేను సంపూర్ణంగా సమర్థిస్తున్నాను. కాని మనం వేటివల్ల ఉత్పత్తిని పెంచాలనుకొన్నామో దానిలో మనం విఫల మయ్యామని కేంద్రం ఒప్పుకొన్నది. వారేగాక మన గవర్నమెంటులోకూడ ముఖ్య మైనవారు కాంగ్రెసు శాసనసభ్యులుకూడ ఈ విషయాన్ని అంగీకరిస్తున్నారు.

వ్యవసాయోత్పత్తి తగ్గింది. వేము రెండు పనులు అప్పజెప్పితే, ఒకపని సక్రమంగా చేసినారు. రెండవ పని ఏమో సక్రమంగా చేయలేదని నేను ఆరోపిస్తు న్నాను. వ్యవసాయోత్పత్తి తగ్గుదలతో పాటు జాతీయాదాయం తగ్గిందన్న సంగతి అందరికి తెలుసును. దీనిపట్ల, మననాయకులు గుల్జారీలాల్‌నందాగారు, శ్రీమన్నారాయణగారు చాలా ఆందోళన వ్యక్తంచేస్తూవున్నారు. వ్యవసాయోత్పత్తి తగ్గిందనేది అక్షరాలా నిజము. ఉత్పత్తి అన్నిచోట్ల తగ్గింది. దానికి కారణాలు ఏమిటి, ఎవరు దానికి బాధ్యులు అన్నది ముఖ్య విషయం. గత సంవత్సరం, వ్యవ సాయం ఆరంభము కాబోయేముందు 5 కోట్లు, 50 లక్షలు రైతులవద్ద నుంచి వసూలు చేయడం అనేదే దీనికి ముఖ్యమైన కారణం. రైతులు ఆ మొత్తం ఇచ్చి నారంటే, వారి దగ్గరఉన్న surplus amount కాదు అది. వాళ్లు వ్యవసాయా నికి వాడే పైకం అది. రైతులవద్ద ఇంతపెద్ద మొత్తము వొత్తిడిచేసి వసూలు చేసినారు. అదే సమయంలోనే నేను విన్నవించుకొన్నాను. ఈ వేళమాకు 5 కోట్ల రూపాయలు వసూలు చేస్తున్నారు. ఈ 5 కోట్లుకు, 25 కోట్ల రూపాయల ఉత్పత్తి తగ్గుతుందని మనవిచేశాను. ఎందుకంటె, పెట్టుబడి తగ్గితే, దాని అయి దింతలు ఉత్పత్తి తగ్గుతుంది. ఇది Finance Minister గారికి అందరికి తెలిసిన విషయమే. అందువల్లనే ఆ అయిదు కోట్ల రూపాయలకు, 25 కోట్ల రూపాయల పంట తగ్గిందని నేను ఘంటాపథంగా చెప్పుతున్నాను. ప్రతి నాయకుడు శ్రీ S.K. పాటిల్‌గారి నుంచి, village level నాయకుడివరకు అధికాహారోత్పత్తి కావాలని సాధన సంపత్తి కావాలని ఒకటేగోల చేస్తున్నారు. కాని ఉత్పత్తి కావా లంటే, దానికి తగినసాధన సంపత్తికావాలి. ఎట్లాఅయితే, రణరంగంలోకి పోయే

ఒక సిపాయికి మందుగుండు, బట్ట మొదలైనవి ఇచ్చి నాయనా ఇదిగో ఇవి తీసుకొని యుద్ధంచేయి, నీ దేశముకొరకు నీవు పోరాడు అంటే అతడు విజయవంతముగా కొట్లాడి విజయంసాధిస్తాడు. అదే విధంగా రైతుకుసమయానికి ఎరువులు, విత్తనాలు, వ్యవసాయ పనిముట్లు, tractors, క్రిమి కీటకాలు చంపే మందులు ఇవన్నీ ప్రభుత్వము రైతుకు అందజేస్తున్నదా. ఆ విధంగా వారికి కావలసిన సాధన సామగ్రి, అందజేయకపోతే, అధికాహారోత్పత్తి గురించి ఎన్ని ఉపన్యాసాలుచేసినా, ఎన్ని ఉపదేశములు చేసినా ప్రయోజనం లేదు. కనుక ఈ ఉపన్యాసాలకు, ఉపదేశాలకు స్వస్తి చెప్పి రైతులకు కావలసిన ఋణాలు, విత్తనాలు, ఎరువులు మొదలైనవన్నీ ఇచ్చి, ఇదిగో మీకు కావలసినవన్నీ తీసుకొని field లోకి పొండి. ఇప్పుడు ఈ అత్యావసర పరిస్థితులలో మీరు అధికంగా పండించే బాధ్యత మీమీద వున్నది. మీరు ఆ విధంగా చేయాలిఅంటే, చేయగలుగుతారు. రెండవది మన పారిశ్రామిక ఉత్పత్తి కూడా పెరగాలి. అది పెరగకపోవడానికి యెన్నో కారణాలున్నాయి. ఇప్పుడు ఈ రాజమండ్రి ఆంధ్ర పేపర్ మిల్స్ ఉన్నది. 1959-60 figures చూస్తె, 2500 టన్నుల కాగితము ఉత్పత్తి చేసినప్పుడు 3 లక్షల, 17 వేలు ఆదాయంవచ్చింది. చాలాబాగానే ఉంటిది. తరువాత ఉత్పత్తి 2,827 టన్నులకు పెరిగింది. ఆదాయంమాత్రం సరిగా సగానికిసగం అయిపోయింది. తరువాత, ఉత్పత్తి పెరిగే బదులు, తగ్గి 2470 టన్నులు అయింది. అంటె 400 టన్నులు దాదాపు తగ్గింది. అందువల్ల అసలులాభము అనేదిలేకుండా, 2 లక్షల, 35 వేల రూపాయలు నష్టంవచ్చింది. అధ్యక్షా, ఇదిచాలా విచారకరమైన విషయం. దీన్ని గురించి immediate గా enquiry చేయవలసిన అవసరం ఉన్నది. ఈ నష్టానికి బాధ్యులైనవారిని suspend చేయవలసిన అవసరం ఉన్నది. ఈనష్టాన్ని గురించి యేవివరణ యివ్వలేదు. ఎలాటి comments చేయలేదు. కారణంతెలుపవలెనని మంత్రిగారిని కోరుతాను. ఉత్పత్తి తగ్గింది, ఆదాయం తగ్గింది, ఆర్థికమంత్రిగారు యిచ్చిన figurs రుజువు చేస్తున్నాయి. 1961-62 లో ఆదాయం 85కోట్లు, 1962-63 లో 116 కోట్లు, సరె చాలా బాగా పెరిగింది; మనఉత్పత్తి పెరిగిందని అనుకొంటున్నాము. 1963-64 లో 118 కోట్లు అంటె, 2 కోట్లుపెరుగుదల అన్నమాట. దీనికి కారణం కేంద్రం వచ్చే సహాయం తగ్గిందని అన్నారు. అయినా మొత్తంపైన ఆదాయం చాలాతగ్గింది. అందువల్ల ఈ విషయంలోచాలా శ్రద్ధ వహించాలి.

ఇక కొంతమంది ఈ prohibition ను scrap చేయాలని అంటున్నారు. ఆ మాట ప్రతిపక్షాలు అన్నా లేక గౌతు లచ్చన్నగారు అన్నా ఏమీ యిబ్బంది వుండేది కాదు. కాని కాంగ్రెసు పెద్దలే 116 మంది శాసనసభ్యులు సంతకాలు చేసినారు. Prohibition విఫలం అనడానికిగాని, లేక ఆ కార్యక్రమం కుంటు పడడానికి ఈ 116 మంది కాంగ్రెసుశాసనసభ్యులే కారణమని మనవి చేస్తున్నాను. ఎందుకంటే, అధికార పార్టీకి చెందిన 116 మంది శాసనసభ్యులు కాంగ్రెసు పార్టీలో 60 percent mejority గా ఉన్న సభ్యులు ఈ విధంగా సూచన చేయడం తప్పు. ఈ తప్పు సూచనవలన కొందరికి, మద్యనిషేధచట్టం రద్దు కాగల దని ఆశ కలిగినది. వారే యీచట్ట విరుద్ధ కార్యక్రమాలకు లోనవుతున్నారు. ఈ విధమైన సూచన కాంగ్రెసు మూల సిద్ధాంతానికే విరుద్ధము, దాని constitution కే విరుద్ధము. అందువల్ల ఈబడ్జెటు సెషను అయిన తరువాత, అటువంటి శాసన సభ్యులను, ఇకముందు ఎప్పుడు ఈ విధంగా సూచనలు చేయకుండావుండే విషయం ఒక నెల రోజులపాటైన suspend చేస్తె బాగుంటుందని మనవి చేస్తున్నాను ఆ విధంగాచేస్తె ఇకముందు చట్టవిరుద్ధ చర్యలు రద్దు అవుతాయి.

ఇక savings విషయమై, ఒకకోటిరూపాయలు మిగులుతుందని Finance Minister గారు చెప్పినారు. ఒక కోటి ఆదాయం అంటే, ఒక వ్యక్తికైతే చాలా పెద్దగా కన్పడుతుంది గాని, మొత్తందేశం దృష్ట్యాచూస్తె 118 కోట్ల రూపాయలు బడ్జెటులో, ఒక కోటి అంటే కుండెడు నీళ్ళలో ఒక తేనెబొట్టు కల్పినరీతి అవుతుంది. ఈపొదుపు ఎక్కువగా చేయవలసి వచ్చేది. ఎందుకంటే, గవర్నమెంటుకు ఎక్కువఆదాయంవచ్చేది పన్నులుద్వారా అయినా, పొదుపు అతిముఖ్యం. ఆదాయం అధికం కావాలి. వేసిన పన్నులమొత్తానికి మొత్తం వసూలు చేయాలి. పొదుపులో కూడా ప్రభుత్వం విఫలమైందని చెప్పవలసియున్నది. ఏదో పొదుపుచేయాలన్న ఉద్దేశంతో 1600 teachers ను తొలగిస్తె అది పొదుపుకాదు. ఉదుతభక్తిపొదుపు అని మనవిచేస్తున్నాను. Revenue Board మీద సంవత్సరానికి 50 లక్షల రూపాయలు వృధాగా ఖర్చు పెడుతున్నారు. దానిని రద్దుచేస్తె ఆడబ్బు అంతా మిగులుతుంది. కాని ఒకేసారి రద్దుచేస్తె, నిరుద్యోగ సమస్య వస్తుందనుకొంటే. క్రిమేణాదాంట్లో ఉద్యోగస్తులు retire అయినకొద్ది ఆస్థానాలను భర్తీ చేయకుండా ఉంటే సరిపోతుంది. ఆ 50 లక్షల రూపాయిలు ప్రభుత్వానికి మిగులుతుంది.

తరువాత, దేశ రక్షణనిధికి తోడ్పడినవారిని Finance Minister గారు అభినందించారు. కాని వారు ప్రత్యేకమైన కృతజ్ఞత తెలుపవలసియుండినది. పొరబాటు చేశారని అనుకొంటున్నాను. ఇప్పుడు 3 1/2 కోట్లు వసూలు వలన ఆంధ్రప్రదేశ్ ఒకదినపు ఆదాయంఇచ్చినట్లే అవుతుంది. కాని బోధన్‌లో అక్కడి కార్మికులు, మజదూర్ సంఘము leaders, S. B. గిరిగారు ఒకేసారి 4 లక్షల రూపాయలు అనగా ఒక నెల జీతము ఇచ్చినారు. అది ఒక ప్రత్యేకమైన విషయం. అదేవిధంగా అక్కడ రైతులు 4 లక్షల రూపాయలు సంజీవరెడ్డి గారిని రెండవ సారి పిలిచి ఇచ్చినారు మొత్తం రైతులు, కూలీలు కలిసి 8 లక్షలురూపాయలు యిచ్చారు. ఒక నెల ఆదాయం, వారు ఇచ్చినప్పుడు, వారికి ప్రత్యేకంగా కృతజ్ఞత తెలుపవలసిన బాధ్యత ప్రభుత్వంపై వున్నది. కనుక దయచేసి Finance Minister గారు, వారిముగింపు speech లోనైనావారికి ప్రత్యేకంగా కృతజ్ఞత తెలుపవలెనని కోరుతున్నాను.

ఇక వస్తువుల ధరలు పడిపోయినాయని, ముఖ్యంగా ఆహార ధాన్యాల ధరలు పడిపోయినాయని ఒక ప్రక్క రైతులు ఆందోళన చేస్తూవుంటే, ఇంకొక వైపు వినియోగదారులు ఆహారధాన్యాలు ధరలు మిన్ను ముట్టినాయని American, Russian rockets చంద్రమండలానికి చేరితే మన ధరలు సూర్య మండలానికి చేరుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనికి కారకులు ఎవరు ? ఇటు రైతులకు తక్కువ ధరయిచ్చి అటు వినియోగదార్లకు ఎక్కువ ధరలకు సరుకు సరఫరాచేసి అమిత లాభాలు ఆర్జించుచున్నారు. అవినీతి ధాన్య వ్యాపారుల వల్ల జరుగుతున్నది. ఇది చాల విచారకరమైన విషయము. అటు వంటి వారిపైన కఠినమైన చర్య తీసుకోకపోవడం విచారకరము. Chief Minister గారితో మనవి చేసుకున్నాను. ఇటువంటి వారిని emergency laws క్రింద జైలుకు పంపుమని. ఇంతవరకు అది చేయలేదు. ఇప్పుడైనా Finance Minister గారు ఒక అయిదు మందికో, 10 మందికో కఠినశిక్ష విధిస్తే బాగుం టుంది. పెద్దపులికి నరమాంసము తినకూడదని చెప్పుట సులభము కాని వ్యాపార స్థులను మానుకొమ్మనుట కష్టసాధ్యము. అటువంటి వాళ్లకు గవర్నమెంటు బుద్ధి చెప్పాలి. కనీసం ఇప్పుడైనా వారికి బుద్ధి చెప్పినట్లైతే లోపాన్ని తీర్చిదిద్దిన వారౌతారని మనవిచేస్తూ ముగిస్తున్నాను.

శ్రీఉప్పల మల్‌చూరు (సూర్యాపేట) :—అధ్యక్షా, మంత్రిగారు 1963-64 బడ్జెటునుప్రవేశపెట్టి తమ ఉపన్యాసములో అనేకవిషయాలు చెప్పారు. అయితేనేను ఈ బడ్జెట్ మీద మాట్లాడేటప్పుడు, గత సంవత్సరంలో బడ్జెట్ ప్రవేశపెట్టి నప్పుడు, ఏ విషయాలైతే, నాకు దొరికిన 5, 10 నిమిషాలలో చెప్పానో, ఆ విషయాలే తిరిగి ఈ సంవత్సరం లేవనెత్తవలసిన అవసరం ఉన్నది. ఎందువల్ల నంటే, ఆ సమస్యలు ఇదివరకు పరిష్కారము కాకుండా అట్లాగే ఉండిపోవడం, మేము వాటిని గురించి మరీమరీ చెప్పుతూ ఉండడం వాటిని పాటించకుండా, సభ్యులు ఏమి చెబుతున్నారో ఆ విషయాలు వాస్తవమా కాదా అనేది విచారించ కుండా మేము చెప్పే మాటలన్నిటిని పెడచెవినిబెట్టి, తమ ఇష్టం వచ్చినట్లుగానే తాము అనుకున్న ప్రకారంగానే చేసుకొంటూపోతూ ఉన్నందువలన పరిస్థితులు ఆ విధంగానే ఉంటున్నాయి.

ఆ విధంగా ఇప్పుడు బడ్జెట్ ఇచ్చారు. గత బడ్జెట్సులో చేసిన కేటాయింపు లకు, ఈ బడ్జెటులో చేసిన కేటాయింపులకు తేడా చూపినప్పుడు నాకు ఒక అనుమానం ద్యోతకం అవుతుంది. ఈ బడ్జెటు ప్రవేశ పెట్టుతూ ఈ నాడు దేశంలో అత్యవసర పరిస్థితులు ఏర్పడినవని, దానివల్ల దేశాన్ని పటిష్టతరం చేసుకొనుటకు, ప్రజాస్వామాన్ని రక్షించుకొనుటకు దేశరక్షణ బాధ్యత మన పైన ఉన్నదని, అందుకు ప్రజాళిక ఖర్చులో కొంత వరకు తగ్గించి రక్షణా వసరాలకు ఖర్చు పెంచుకుంటున్నామని చెబుతున్నారు. దేశరక్షణకు విషయ ములో ప్రజలు ఏకోన్ముఖులై ప్రమాదం ఎదుర్కొనుటకు సిద్ధమయి నారు. ఈ ప్రభుత్వము తమ పాత్ర ఎంతవరకు నిర్వహిస్తుంది అనేది వేరే విషయమయినా ఒకటి రెండు మాటలు ఈ పద్దుల విషయంలో ఎంత తక్కువ చేశారో చెప్పి తరువాత దేశ పరిస్థితులను గురించి, గ్రామాలలో జరిగే విష యాల గురించి చెబుతాను. మన బడ్జెటులో పెద్ద ఆదాయం చేకూర్చేది— భూమి శిస్తు. రైతుల నష్టకష్టాల గురించి గతములో శిస్తులు ఎక్కువ చేసినప్పుడు అనేక సందర్భాలలో చెప్పి యున్నాము. మన ఆదాయాన్ని సమకూర్చుకొను టకు భూమి శిస్తు పెంచబడుతున్నా, రైతాంగంపైన వేసిన భారంతోపాటు వారు నిర్వహించే పనులకు సరిపోవునంత అవకాశాలు కల్పిస్తున్నారా అనేది చూసినప్పుడు శిస్తులను మాత్రం పెంచి వారి భారాన్ని ఎక్కువచేస్తూ వారిని అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారనేది స్పష్టమవుతుంది. ఈనాడు మనం

చట్టాలు గాని, రూల్సు గాని, గ్రామాలలో అమలుజరిగే తీరుచూస్తే వారిని అనేక బాధలకు గురి చేస్తున్నారు. 50 ఎకరాలలోపు ఆయకట్టువున్న చెరువుల క్రింద 50 పర్సంటు పెంచమని చట్టము చేస్తే గ్రామాలలో అమలు జరపటం చూస్తె గవర్నమెంటు శిస్తు రూపాయికి రూపాయి పెంచిందని ఇదివరకు 20 రూ. కట్టే వాటికి ఇప్పుడు రూ. 40 లు కట్టమని వసూలు చేస్తున్నారు. 50 ఎకరాలు తక్కువున్న కుంటలు 20 ఎకరాలకు నీరు ఇచ్చేవి వుండి, ఎప్పుడో నాల్గు సంవత్సరాలకు అప్పుడప్పుడు అధిక వర్షాలు కురిసినప్పుడు రైతులు దాని ప్రక్కన ఉన్న మెట్ట భూములు సేద్యం చేసు కుంటే అది కూడ లెక్కలోకి తీసుకొని, దాని average తీసి ఆ చెరువు 50 ఎకరా లకు మించినదానికి కేటగిరీ అమలుజరిపి శిస్తులు వసూలు చేస్తున్నారు. అది examine చేయకుండ, గజెట్ నోటిఫికేషన్ రాకుండా రూల్సుకు వ్యతిరేకంగా రైతులను నిర్బంధించి ఆవిధంగా శిస్తులువసూలు చేస్తున్నారు. అది అపమని దానిని గురించి represent చేస్తె వినకుండా ఆఫీసర్సు తమకు strong orders ఉన్నవని వసూలు చేయుట ఆపేదిలేదని నిర్బంధంగా వసూలు చేస్తున్నారు. ఈ విధంగా ఒక వైపున అధిక శిస్తులు, మరొక వైపున జాతీయ రక్షణ నిధి, క్రిందమీదపడి దేశాన్ని రక్షించుకోవాలని కట్టుకున్నారు. సుభిక్షంగా ఉన్నదేశం ప్రమాదంలో పడిపోతుందని, ఎమర్జెన్సీ వచ్చిందని, దేశాన్ని రక్షించుకోవాలని, కొన్ని రోజులు మానవులుగా బ్రతకాలని, ఈ భారాన్ని మోస్తుంటే ఈ బడ్జెటులో వ్యవసాయానికి సంబంధించిన పద్దు, కోఆపరేటివ్ సొసయిటీసుకు సంబంధించిన పద్దు చూస్తె తక్కువ చేశారు. గ్రామాలలో దేశం మొత్తంమీద జనాభాలో నూటికి 46 గాని, లేక 36 గాని ఉన్నటువంటి వెనుకబడిన కులాల వారికి,—సాంఘిక సంక్షేమ పద్దుకు గతములో 3 కోట్ల 40 లక్షలు కేటాయిస్తె ఈ సారి 3 కోట్ల 33 లక్షలకు తగ్గించారు. కోఆపరే టివ్‌కు గతములో 176 లక్షలకు తగ్గించారు.

పరిశ్రమలు ఉన్నవి. మన దేశం పారిశ్రామికవంతం కావాలి. పరిశ్ర మలు పెంచాలి అంటున్నప్పుడు ప్రణాళికలో చూసినా, రెవిన్యూ అకౌంటులో చూసినా, తక్కువ చేశారు. దీని ఫలితంగా చిన్న పరిశ్రమలు, కుటీర పరిశ్రమలు, గ్రామాలలో వెనకబడిన కులాల వారికి, హరిజనులు, చాకలి, కుమ్మరి, మంగలి—మొదలైన వారికి కుటీర పరిశ్రమలు స్థాపించి బాగు

చేయాలనుకొన్నప్పుడు గత సంవత్సరం సాంఘిక సంక్షేమానికి 1 కోటి కేటాయిస్తే రివైజ్ చేసి 62-63 లో 76 లక్షలకు తగ్గించారు. ఈ సారి 59 లక్షలు కేటాయించటం జరిగింది. భూములు లేక గ్రామాలలో కూలి, నాలి, చేసుకొని బ్రతికే వారికి ఈ కొద్దిమొత్తంతో ఎన్ని కుటీర పరిశ్రమలు నిర్మించి వారి జీవన ప్రమాణం ఏవిధంగా పెంచగలరు ? ఆ విషయాలు ఆయా డిమాండ్సు వచ్చినప్పుడు వివరంగా చెబుతాను. ఇప్పుడు భారతదేశంలో ఏర్పడిన అత్యవసర పరిస్థితులలో, దేశానికి వచ్చిన ప్రమాదం తొలగించడానికి, దేశాన్ని సుభిక్షం చేసుకొనుటకు అధికోత్పత్తిని చేయాలని కేంద్ర ప్రభుత్వం వారు చెప్పారు. అధికోత్పత్తి ఉద్యమంలో పాల్గొనాలని, వలంటీర్సుగా తయారు కావాలని దేశంలో ఉన్న జనాభా అంతా దీనిలో పాల్గొనాలని కేంద్ర ప్రభుత్వం ఒక సర్క్యులర్ జారీ చేసింది. దానికి అమలు జరపటానికి, ఆ ఉద్దేశం నెరవేరటానికి మన ప్రభుత్వం ఒక సవరణచేసి ఒక జి. ఒ. జారీచేశారు. దానిలో ఒక సందేహం రావచ్చును. పంచాయితీ కమిటీల అధ్యక్షులు unsuitable అనుకున్నప్పుడు అనగా వారు పనిచేయరని, చేతకాదని, డబ్బు వసూలు చేయలేదని ఏదయినాపని చేయించటానికి ఆటంకం పరుస్తాడని అనుకొన్నప్పుడు—ఎవరయినా దొరికితే తొలగించటానికి ఈ అవకాశం తీసుకొనవచ్చుననే ఉద్దేశంతో దానికి unsuitable అనే పేరు పెట్టి సర్క్యులరు జారీచేశారు. ఈ జాతీయ అత్యవసర పరిస్థితులలో అంతా ఏకమై అధికోత్పత్తిని పెంచి, జాతీయ రక్షణావసరాలను పెంచి, ఇతర దేశాల వారు ఎవరైనా మన మీద దాడి సలిపినప్పుడు దానిని తిప్పికొట్టటానికి సన్నద్ధులం కావాలని భారత కమ్యూనిస్టు పార్టీ ఒక పిలుపు ఇచ్చింది. దాని ప్రకారం గ్రామాలలో రక్షణ నిధులను వసూలు చేయటం, రక్షణావసరాలను పెంచుకోవడం, ఎవరయినా ఈ దేశాన్ని, ప్రజా స్వామ్యాన్ని అంతం చేయాలని సామ్రాజ్యవాదులకు అంటకట్టాలని ప్రయత్నం చేస్తుంటే అటువంటి rightist reactionaries యొక్క ప్రయత్నాలను కూలదోసేందుకు మేము గ్రామాలలో ప్రజానీకాన్ని సమీకరించుకుంటూ మేము పని చేసుకుంటూ ముందుకు పోతున్నాము. అన్‌సూటబుల్ అని పేరుపెట్టి కమ్యూనిస్టుపార్టి అధికారంలో ఉన్న పంచాయితీబోర్డులన్ని నెగ్‌లెక్ట్ చేశారు. ఎందుకు నెగ్‌లెక్ట్ చేయవలసి వచ్చింది?

ఎవరు మా కంటె ఎక్కువ రక్షణ నిధి వసూలు చేస్తున్నది ? ఎవరు మాకంటె ఎక్కువ అధికోత్పత్తి చేయిస్తున్నది ? ఎవరు మా కంటె ఎక్కువ దేశరక్షణకు ప్రజలను సమీకరిస్తున్నది ? ఎవరు మా కంటే ఎక్కువగా రైతులను కూడగట్ట గలుగు తున్నారు ? కాంగ్రెస్ నాయకుడు అధ్యక్షుడుగాఉన్న పంచాయితీ బోర్డు గ్రామంలో కంటె, కమ్యూనిస్టుపార్టీకి చెందిన వారు అధ్యక్షుడుగా ఉన్న పంచాయతీబోర్డు గ్రామంలోనే అధికంగా రక్షణ నిధి వసూలైంది. సూర్యాపేట పంచాయితీ సమితి అధ్యక్షుడు కాంగ్రెస్ నాయకుడు. ఆయన గ్రామంలో వెయ్యి రూపాయలు రక్షణనిధి వసూలైంది. మా గ్రామములో పంచాయితీ బోర్డు ప్రెసిడెంట్ కమ్యూనిస్టు. అక్కడ కొద్దిమంది రైతులు కాంగ్రెస్ అను కూలురు అయినప్పటికి, ఎక్కువ మంది కమ్యూనిస్టు పార్టీకి చెందినవారు. అక్కడ రక్షనిధి 2, 500 రు. వసూలైంది.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—మీ ఊళ్ళో పాపులేషన్ ఎంత ?

శ్రీ ఉప్పలమల్చూర్:—మేము పాపులేషన్ ప్రకారం వసూలు చేయ లేదండి. ఆదాయంలేని వారిని, కూలివారిని మినహాయించి, మిగతా వారినుండి వసూలు చేశాము. అయినప్పటికీ, 2 వేల రూపాయలు వసూలుచేశాము. చెన్ను పాడు గ్రామంలో ఒక్కరు కూడ కాంగ్రెస్ వారు లేరు. ప్రభుత్వం యిచ్చిన సర్క్యులర్ ప్రకారం అక్కడ ప్రజలు దేశరక్షణకు, అధికోత్పత్తికి కృషి చేయ నక్కరలేదా ? అక్కడ జాతీయ అవసరాలు తీర్చటానికి, ప్రజలను దేశరక్షణకు సమీకరించటానికి కమ్యూనిస్టుపార్టీతో సహకరించవలసిన అవసరం ఉన్నదా ? లేదా ? ఆ గ్రామంలో జాతీయ రక్షణ కమిటీ అధ్యక్షులుగా పెట్టటానికి కమ్యూనిస్టులు కానివారు ఒక్కరుకూడ లేరు. అధ్యక్షుడుగా పెట్టటానికి కాంగ్రెసు వారు ఒక్కరు కూడ దొరకని ఆ ఊళ్ళో వెయ్యి రూపాయలు రక్షణనిధి వసూళ్ళు చేసి పంపాము. సర్వారం అనే గ్రామంలో దేశముఖ్‌లు, జమిందార్లు, తుపాకలు భుజాలమీద పెట్టుకుతిరిగే మహానాయకులు ఉన్నారు. దేశరక్షణకు వారి ఆస్తిలో సగం తీసుకొన్నప్పటికీ ఏమాత్రం తరగనంతటి ఆస్తి వారికి ఉంది. కాని ఆ గ్రామం నుండి 5 వేల రు. కూడ రక్షణనిధి రాలేదు. ప్రభుత్వం వోడిపోయిన నాయకులతో గ్రామాలలో ఎమర్జెన్సీ రక్షణ కమిటీలు పెట్టి, వాటిని పంచాయితీ బోర్డుకు పోటీ కమిటీలుగా తయారుచేస్తే పరిస్థితి

యీ సర్క్యులర్ వల్ల జరిగింది. గ్రామ పంచాయితీని నడిపే అధికారం పంచాయితీ అధ్యక్షునికి గాని, బోర్డుకు గాని లేదనిచెప్పి, యీ అత్యవసర కమిటీలే నడపటానికి ప్రయత్నిస్తున్నవి. ఎక్కడయినా తెలియని పంచాయితీ అధ్యక్షుడుంటే, యీ అత్యవసర కమిటీ పంచాయితీ దస్తరం కూడ తెప్పించి మినిట్స్ వ్రాసి, తీర్మానం చేసిన సంఘటనలు కూడ ఉన్నవి. ప్రభుత్వం ఏర్పాటు చేసిన యీ ఎమర్జెన్సీ కమిటీలవల్ల జాతీయ ఆదాయం గాని, ఫుడ్ ప్రొడక్షన్ గాని పెరగటానికి సాధ్యంకాకుండా ఉంది. ఈ కమిటీల ఉద్దేశ్యం జాతిని కూడగట్టటంకాదు. జాతిని విచ్ఛిన్నం చేయటమే వాటి పని. నేషనల్ ఎమర్జన్సీ వల్ల దేశంలో ప్రజలంతా ఏకమైనారని ఆర్థిక మంత్రిగారు చెప్పారు. కాని ఒకవైపు కమ్యూనిస్టులను, అధికారంలోఉన్న పంచాయితీలను, సమితులను నెగ్‌లెక్ట్ చేస్తున్నారు.

పంచాయితీ కమిటీలో ఆరుగురు సభ్యులుంటారు. అధ్యక్షుడు అన్‌సూటబుల్ అయితే—మిగిలిన వారంతా కూడ అన్‌సూటబుల్ యేనా? మొత్తం పంచాయితీ కమిటీ సభ్యులందరిని—సర్‌పంచ్‌ని—నెగ్‌లెక్ట్ చేసి, వేరే రక్షణ కమిటీలను పెట్టి, గ్రామకక్షలను పెంచటానికి, పంచాయితీబోర్డు అధికారములను కుదింపజేయటానికి, అధికార వికేంద్రీకరణను కుదించటానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. ఈ అవకాశాన్ని తీసుకొని దేశంలో ఉన్న కమ్యూనిస్టు పార్టీని తుడిచివేయాలనేది ప్రభుత్వ ఉద్దేశ్యంతప్ప, వేరే ఉద్దేశ్యం కనబడటంలేదు. కమ్యూనిస్టుపార్టీని నెగ్‌లెక్ట్‌చేసి అమర్జెన్సీ కమిటీలో తమ ఇష్టంవచ్చిన వారిని వేసుకొని జాతిని కూడగట్టటం, ఫుడ్ ప్రొడక్షన్ పెంచటం, దేశరక్షణకు తోడ్పడటం సాధ్యం కాదనేది ఇప్పటికైనా ప్రభుత్వం గుర్తించి, యీ విషయంలో తన వైఖరిని పునరాలోచించుకోవాలని కోరుతున్నాను. ప్రభుత్వం మా సహకారం కోరినా, కోరకపోయినా, మేము దేశరక్షణకు, ఉత్పత్తి పెంచటానికి, ప్రజలను ఐక్యపరచటానికి, రక్షణనిధి వసూలుచేయటానికి కృషిచేస్తూనే యున్నాము. ఇక ముందు కూడ చేస్తాము. మేము దేశం కొరకు, దేశరక్షణ కొరకు, ప్రాణాలు ఇవ్వటానికి కూడ సిద్ధంగా ఉంటే, సహకారాన్ని ఎందుకు తీసుకోవని గ్రామాలలోని రక్షణ కమిటీ వారిని, కాంగ్రెస్ నాయకులను అడిగితే—గవర్నమెంటు అట్లా చెప్పింది కాబట్టి చేస్తున్నామని చెలుతున్నారు. ఈ విషయంలో కమ్యూనిస్టుపార్టి వారిని నెగ్‌లెక్ట్ చేయటం సరైనదికాదు.

జాతీయ రక్షణనిధికి కాంగ్రెస్‌పార్టీ నాయకులే కృషి చేయాలంటే— వారు లేనిచోట్ల ఎట్లా ? మాకు అధికారం ఇస్తేనే చేస్తామని చెప్పటంలేదు. మమ్మల్ని నెగ్‌లెక్ట్ చేయకండి అని మాత్రమే చెబుతున్నాను. మమ్మల్ని కలుపుకోటానికి ప్రయత్నం చేయండి. లేబర్ బ్యాంకులు పెట్టి లేబర్‌చేత ఒకరోజు పని చేయించుకొని ఆ జీతం దేశరక్షణనిధికి లేబర్ బ్యాంకులో వేసే పద్ధతి ఉంది. లేబర్ ఒకరోజు పోయి లేబర్ బ్యాంకు పని చేస్తే, ఆ యజమాని నాగా పెట్టుకుంటాడు. అందువల్ల ఆ లేబర్ బ్యాంకులోకి వచ్చి పనిచేసేదిలేదు. అటువంటి పరిస్థితులు గ్రామాలు ఎదుర్కొంటున్నవి. మేము సర్క్యులర్స్‌ను, కూలీలను సమీకరించి " ఇది ఏ దొర కొరకో చేసేది కాదు " యీ లేబర్ బ్యాంకులకు ఇస్తున్న రోజు భత్యం ఎవరూ తీసుకొనేది కాదు. ఆ డబ్బు దేశాన్ని రక్షించటానికి. దేశ అవసరాలు తీర్చటానికి; దేశంమీద ఎవరయినా దాడిచేస్తే ఎదుర్కొనటానికి— అందువల్ల యీ లేబర్ బ్యాంకులలో చేరాలి " అని చెప్పాము. కాబట్టి ప్రభుత్వం యీ సర్క్యులర్‌ను పునరాలోచించి, దానిని సరిదిద్దాలి.

ప్రభుత్వం ఒక పాలసీగా తీసుకొని కమ్యూనిస్టుపార్టీ సభ్యులను నెగ్‌లెక్ట్ చేయవలసిన అవసరంలేదు. అందువల్ల ప్రభుత్వము ఈ విషయంలో తిరిగి తమ వైఖరిని పునరాలోచించుకోవాలని కోరుతున్నాను—హరిజనుల ఇండ్ల స్థలాల గురించి మనవి చేస్తాను—హరిజనుల ఇండ్ల స్థలాలు గురించి మేము గత పది సంవత్సరాలుగా పదే పదే ప్రభుత్వానికి తెలుపుతూనే ఉన్నాము. హరిజనులకు సాగు చేసుకోడానికి భూమి ప్రభుత్వము ఇవ్వదు అన్నది తేలిపోయింది. ఇక వారు కూలీ చేసుకొని బ్రతకటమే వారి పుట్టుకతో వచ్చిన హక్కు. కనీసం వారు తలదాచుకోటానికైనా గృహ వసతి కల్గిస్తారా అంటే లేదు. వీళ్ళకు ఇళ్ళ స్థలాలు ఇచ్చిందిలేదు. వాళ్ళకిళ్ళ స్థలాలు ఇస్తామని ప్రభుత్వం వారు ప్రచారం చేస్తున్నారే గాని—ఎక్కడ ఇస్తున్నారు ? సూర్యాపేట తాలూకాలో హరిజనులు ఇళ్ళ స్థలాల కొరకు 1952 లో పెట్టుకున్న దరఖాస్తులు 94 అయితే ఇప్పటికి పరిష్కారము అయినవి 24 మాత్రమే—ఉపనాబాద్‌లో హరిజనులకు భూమి కేటాయించటానికి గత సంవత్సరములో గెజిట్ నోటిఫికేషన్ అయినది. జిల్లా కలెక్టర్ ఆ భూమి చక్ చేశారు. ఆ భూమి ఎక్వయిర్ చేశారు. వారికి ఇవ్వటానికి డిక్లరేషన్ కూడా చేశారు. కాని ఇప్పటి మంత్రిగారు ఇచ్చిన స్టేఆర్డర్ వల్ల వారు ఆ భూమిలో గుడిసెలు కూడా వేసుకోడానికి వీల్లేకుండా పోయింది.

తుమ్మలపాలెం గ్రామంలో 1956 లో హరిజనుల కొరకు స్థలం ఇవ్వటానికి ఒక రైతు ఒప్పుకున్నాడు. ఆ భూమి కాదు, ఇంకో భూమి కావాలన్నారు. అది కాదు ఇంకొకటి అన్నారు. ఆ భూమి హరిజనుల కొరకు తీసుకోటానికి పంచాయితీ కమిటీ కూడా ఒప్పుకొన్నది. ఫలానా భూమి ఫలానా హరిజనులకు ఇవ్వాలని తీర్మానంచేసి పంపింది. కాని అది గెజెటులో ఇంతవరకు రాలేదు ఆ భూమి అక్కడి రయితులు ఇవ్వటానికిసిద్ధంగాఉన్నారు. కాని దానిని ఎక్వయిర్ చేయటానికి ప్రభుత్వం సిద్ధంగాలేదు. అది డిప్యూటీ కలెక్టరేట్‌లో ఆగిందని ఒకరు చెబుతారు, సోషల్ వెల్‌ఫేర్ డిపార్టుమెంటు దగ్గర డబ్బులేక ఇది ఆగిపోయిందా అంటే—అసలు ఈ విషయమే తమ దగ్గరకు రాలేదని వారంటారు. హరిజనులకు ఇళ్ళ స్థలాలు ఇచ్చే సమస్య ఈ విధంగా ఉన్నది. ఈ విధంగా ఈ case యిట్లా ఉన్నది. ఇండ్లస్థలాల గురించి ప్రభుత్వం యిప్పటిదాకా శ్రద్ధ తీసుకోలేదు. హరిజనులకింతా బాగు అయిపోయిందనా ? విద్యా వసతులు ఎక్కువ కల్పించబడినాయనా? హరిజనుల పిల్లలందరికి విద్య వచ్చింది వారు విజ్ఞానవంతులైనారనా? 10 సంవత్సరాలు గడచి పోయింది నా వాళ్ళు యింకా వెనక్కు పోతున్నారు. ఈ budgetలో ఈ పద్దు మీద తక్కువ కేటాయించడానికి కారణం ఏమిటి? ఎందుకు తక్కువ చేయాల్సి వచ్చింది. సంజీవయ్యగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు హరిజనుల కుటీర పరిశ్రమ అయిన tanning industry ని investigate చేసి master plan తయారు చేశారు. ఆ master plan ఏమి అయింది? వెట్టి చేసుకొని, చెప్పులు కుట్టుకొని రైతుల పాదాల దగ్గర బ్రతుకుతున్నామనుకొనేటటువంటి స్వభావాన్ని వదలించి స్వతంత్రంగా పరిశ్రమ పెట్టుకొని జీవిద్దామనుకొన్న ఆ పరిశ్రమకు master plan తయారుచేసి 3 ఏండ్లు అయింది. ఆ plan ఏమైంది? ఇప్పటిదాకా దానిని ఎందుకు అమలుజరపలేదు ? దానిని అమలు జరిపితే కనీసం బ్రతికేటందుకు ఆధారమైనా దొరికేది. దానిని యింతవరకు అమలుజరపకుండా కేటాయించిన కోటి రూపాయలు తగ్గించి 76 లక్షల రూపాయలు చేశారు. దానిని యిప్పుడు 59 లక్షలు చేశారు. అటువంటప్పుడు యింకా ఆ పరిశ్రమ ఉంటుందని మేముఎట్లా అనుకోవాలి? కుమ్మరి పరిశ్రమ ఉన్నది. Cooperative society పెట్టి వాళ్ళకు జీవనోపాధి కల్పిస్తే బాగా ఉంటుంది. 15 సంవత్సరాల నుంచి ప్రజాపరిపాలన సాగుతూ ఉన్నప్పటికి యిప్పటికీకూడ మాలలు, మాదిగలు, చాకలి, కుమ్మరి అనేవారివెట్టిజను

గుతూనే ఉన్నది. కనీసం వెట్టి చేయించే పద్ధతినైనా మానిపించడానికి ప్రభుత్వం ఎందుకు పూనుకోవడంలేదు. ఇప్పటికే మాదిగాయన గొలుసు పట్టుకొని లాగుతూనే ఉన్నాడు. సున్నపు పాడి తీసుకొని పోయి చాకలి ఆయన నంబరు రాళ్ళకు వేస్తూనే ఉన్నాడు. ఎందుకు జరుగుతున్నది యిది? దీనికి ఏమైన ప్రతిఫలం యిస్తున్నారా? ఏమి లేదు. సేత్‌సింధీలకు ఏదో జీతం కల్పించారు. వారుకూడ యిదివరకు వెట్టి చేసేవారు. ఇదివరకు 3 రూపాయలు జీతం ఉంటే మీకు మాన్యాలు ఉన్నాయి భూమి ఉన్నదని ఆ మూడు రూపాయలు పటేలు తీసుకొనేవాడు. ఇప్పుడు ఆ భూములు పట్టాలు అయినాయి. వారికి 18,16 రూపాయలు జీతం వస్తున్నది. వీరికి అదేమిలేదు. భూములపేరు చెప్పి వెట్టి చేయించుకుంటూనే ఉన్నారు. ప్రభుత్వం కనీసం ఆ భూములను పట్టాఎందుకుచేయరు ? ఈనాములు రద్దు చేసి మీకు పట్టా యిచ్చాము. మీరు మానవులుగా జీవించండి. కులాలను బట్టి వెట్టి చేయాల్సిన పనిలేదు. మంగలి, మాదిగ, మాల అనే తారతమ్యం లేదు. మనం అంతా ఒక్కటే. మీ మీవృత్తులను చేసుకొని బ్రతకండి అని ప్రభుత్వం ఒక నిర్దుష్టమైన programme ఎందుకు పెట్టదు? అదిచేస్తే ఈ బానిసత్వమైన పోతుంది. ప్రభుత్వం గంజినీళ్ళు కల్పించకపోయినా, యిండ్లు యివ్వకపోయినా పిల్లలకు ఎక్కడనో సంపాదించుకొని పెట్టుకోవలసిన అవసరం ఉండదు. ఒక రోజల్లా చావడి ముందు కూర్చుని, లేక పటేల్ యింటిముందు కూర్చుని పట్వారి యింటిముందు కూర్చుని, పల్లెటూళ్ళకు వెళ్ళి శిస్తు వసూలు చేసుకు రావలసిన అవసరం ఏమి ఉన్నది. శిస్తు వసూలు చేసుకొనివస్తే దానికి తగిన ప్రతిఫలం యివ్వడం లేదు. ఎందుకు తీసుకురాలేదని పటేల్ పట్వారీ తన్నడం అక్కడ రైతు తన్నడం ఈ పరిస్థితి గ్రామాలలో యింకా ఎందుకు జరుగుతున్నది ? ఇవన్నీ ప్రభుత్వానికి తెలియనటువంటి విషయాలా? మంత్రిగారే స్వయంగా ఒప్పుకున్నారు. ఇప్పటికి కూడ దీనిని రూపుమాపడానికి ప్రభుత్వం ఎందుకు పూనుకోవడంలేదు? వ్యవసాయ కూలీలు ఉన్నారు. వారికి కనీస వేతనాల చట్టం చేయాలని ఎప్పటి నుంచో మొత్తుకుంటున్నాము. చేశారు దానిని ఎందుకు అమలు జరపకుండా ఆపు చేశారు. రైతులకు వ్యతిరేకంగా కూలి ఎక్కువ కావాలని సమ్మె చేసినా, లేక మేము ఈ పనులు చేయమని వ్యతిరేకించినా, emergency పేరు చెప్పి జైళ్ళల్లో పెట్టిస్తారా? అటువంటి పరిస్థితి ఏదైన ఉన్నదని నోరు మూసుకొని కూర్చుంటే మా జీవితం గడుస్తుందా? ఇటువంటి పరిస్థితులన్నీ చాల ఉన్నాయి.

శ్రీ పేట బాపయ్య (తిరువూరు):—అధ్యక్షా, ఈ అత్యవసర పరిస్థితులలో ఆర్థిక శాఖామాత్యులు 10 లక్షల రూపాయల surplusతో budget ప్రవేశపెట్టినందుకు వారిని అభినందిస్తున్నాను. మొన్నటివరకు ఆంధ్ర దేశాన్నంతా ఆందోళనపరచిన రామచంద్రపురం భాకి విద్యుత్ విద్యుచ్ఛక్తి ప్రాజెక్టు విషయంలో, అది మూయకుండా మన ముఖ్యమంత్రిగారు కృషి చేసి, ఆ ఆందోళనను తగ్గించినందుకు ముందుగా వారిని అభినందిస్తున్నాను. నదీజలాల సమస్య గురించి కూడ ఎంతో కాలం నుంచి ఆందోళనపడుతున్నాము. మహారాష్ట్ర, మైసూరు ప్రభుత్వాలు పట్టుదల పడుతున్నా మద్రాసు కూడ కృష్ణ నుంచి మాకు మంచి నీళ్ళు రావాలని పట్టు పడుతున్నప్పటికి గుల్హాతీ కమిషన్ మనకు వ్యతిరేకంగా report తయారుచేసినప్పటికీ మన ముఖ్యమంత్రిగారు మన ప్రభుత్వం చాక చక్యంతో 1951 ఒప్పందానికి ఏమిలోటు రాకుండా మనం తలపెట్టిన నాగార్జున సాగర్ శ్రీశైలం పోచంపాడు మొదలైన ప్రాజెక్టులన్నీ నిర్విఘ్నంగా సాగేటట్లు వారు కృషిచేస్తారని మన అందరికి నమ్మకం ఉన్నది. ఆ విషయంలో ఏ మాత్రం వెనుకంజ వేయకుండా పట్టుదలగా పని చేయాలని మన ముఖ్యమంత్రిగారిని, ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ మధ్యన నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎడమ కాలవ 51వ మైలు వరకు మాత్రమే ఈ తృతీయ ప్రణాళికాకాలంలో అవుతుందని ఆ తరువాత ఆగిపోతుందని, అంతవరకు మాత్రమే 1966 సంవత్సరానికి నీళ్ళు లభ్యం అవుతాయని, నందిగామ తిరువూరు తాలూకాలకు వచ్చేటప్పటికి చాల ఆలస్యం అవుతుందని డా. కె. ఎల్. రావుగారు నందిగామ తాలూకాలో conference పెట్టి చెప్పారు. మీరంతా కోటి,కోటిన్నర రూపాయలు betterment tax యివ్వవలసి ఉంటుందిగదా, ఆడబ్బు అంతా వసూలు చేసి మీ ప్రాంతాలలో మీరే కాలవలు త్రవ్వుకొని పని పూర్తి చేసుకున్నట్లయితే నేను కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడుతాను. ఇంకా 4 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టినట్లయితే నందిగామ తాలుకాకు కూడ వస్తుంది. నందిగామ తాలూకాలో ఉండే భూములన్నిటికి కూడ 1966 నాటికే supply అవుతుంది. 1966 నాటికే ఎక్కువ పంటలు పండించుకోడానికి అవకాశం ఉంటుంది. మీరు ఆ ప్రయత్నం చేస్తారా అని ఆ conferenceలో అడిగారు. రైతులందరు ఒప్పుకున్నారు. వారు ఎంతో పట్టుదలగా ఉన్నారు. ఎందుచేతనంటే 1966నాటికి ఎడమ కాలవ నీళ్ళు అన్ని చోట్లకు ఏ విధంగా supply అవుతాయో అదేవిధంగా నందిగామ తాలూకాకు కూడ supply అవుతాయి. 1966 నుంచి ఎక్కువ పంటలు పండించుకోవచ్చునని

ఉత్సాహంతో మేము ఆ విధంగా చేసుకుంటాము. కనీసం ఎకరానికి 100 రూపాయల చొప్పున collect చేసుకొని Engineers చెప్పిన ప్రకారం ఆ కాలవలు మా స్వంత బాధ్యత పైన త్రవ్వుకొంటాము అని తీర్మానం చేసి డా. కె. ఎల్. రావుగారికి మాట యిచ్చారు. వారు ఈ విషయం ప్రధాన మంత్రిగారితో మాట్లాడినామని, ఇదంతా జరుపు తామని కూడ పత్రికలలో వచ్చింది. అది కూడ జరుగుతుంది అనుకుంటాను. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కూడ పట్టుదలతో పని చేయవలసిందని కోరుతున్నాను. ఆంధ్రదేశం వ్యవసాయకదేశం. వ్యవసాయం మీదనే ఎక్కువగా ఆధారపడి ఉన్నది. మన ఆర్థిక మంత్రిగారు తమ ప్రసంగంలో ఈ సంవత్సరం కొద్దిగా అక్కడక్కడ కొన్ని ప్రాంతాలలో పంటలు కొంచెము తక్కువైనాయి అని చెప్పారు. కొంత ప్రాంతంలో కాదు. అన్నిచోట్ల ఈ సంవత్సరం పంటలు తక్కువైనాయి. ఆంధ్ర రాష్ట్రానికంతా ధాన్యాగారం అని చెప్పేటటువంటి కృష్ణ గుంటూరు గోదావరి జిల్లాలోనే పంటలు తక్కువైనాయి. సగానికి సగం పంటలు తక్కువైనాయి. గోదావరి జిల్లాలో 20 బస్తాలు పండేచోట 10 బస్తాలు పండింది. అదేవిధంగా కృష్ణా జిల్లాలో ఉన్నది. అదేవిధంగా గుంటూరు జిల్లాలో ఉన్నది. అన్నిచోట్ల ఈ విధంగా పంటలు తక్కువ పండినాయి ఇది ప్రభుత్వం చేయవలసిన సహాయం చేసినది. అధిక వర్షాలు తెగుళ్ళ మొదలైన వాటివల్ల పంటలు తక్కువ పండినవి. అంతేకాకుండా ఈ సంవత్సరం రైతుకు గోడదెబ్బ, చెంపదెబ్బ అనే విధంగా వచ్చింది. తక్కువ పంటలు పండినది. పండిన వాటికైనా ధర ఉన్నాదా అంటే అదిలేదు. గతసంవత్సరం ఈ కాలంలో ఉన్నధరకు యిప్పుడు ఉన్నధరకు ఎంతో వ్యత్యాసం ఉన్నది. గత సంవత్సరం బస్తా 26, 27 రూపాయలుంటే ఈ సంవత్సరం 20 రూపాయలకు కొనేవారు కూడాలేరు. మిల్లర్సు కూడా కొనడానికి డబ్బులేదు అంటున్నారు. రయితు పరిస్థితి చాల భయంకరంగా తయారయింది. ఈ సమయంలో ప్రభుత్వం రైతుకు కట్టుబాటు అయ్యే ధర కొరకు ప్రయత్నించ వలసి వుంది, లేకపోతే రైతాంగం ఎంతో దెబ్బతింటుంది. దీనివలన వచ్చే సంవత్సరం కూడా వారు ఎక్కువ పండించలేని స్థితిలోకి దిగిపోతారు. దేశ రక్షణకు అధికోత్పత్తి చాలా అవసరమనే సంగతి మనకందరికీ తెలుసు. అధికోత్పత్తిని సాధించాలంటే ఎరువులు, యితర సౌకర్యాలు అవసరం. అందుకు రైతు ఎంతో ఖర్చు

పెట్టాలి రైతుకు వుత్సాహంలేందే, కట్టుబాటు అయ్యే ధరలేనిదే ఏవిధంగా పండిస్తాడు, ఈ విషయాలన్నీ జాగ్రత్తగా ఆలోచించవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. ఎరువులు రైతుకు సకాలంలో అందడంలేదు. ఈ సంవత్సరం తప్పక సకాలంలో అందుతుందని వ్యవసాయశాఖా మంత్రిగారు చెప్పారు. అందుకు సంతోషం. పంపకంలో చాలా లోపాలు జరుగుతున్నాయి, సింధ్రీ మొదలయిన ప్రాంతాల నుండి మనకి ఎరువులు వస్తూవుంటాయి.అవి ఆయా జిల్లాలకు వస్తాయి. అక్కడ నుండి తీసుక వెళ్లి పంపకంచేయడం నిమిత్తం కేంద్రం టన్నుకు 30రూపాయల చొప్పున ఖర్చులకు గాను యిస్తుంది. జిల్లాలోని మార్కెటింగ్ కో-ఆపరేటివ్ సొసైటీలుగాని,గ్రామాలలోని కో-ఆపరేటివ్ స్టోర్సుగాని దీనినిపొందుతూవుంటాయి. ఈ సంవత్సరం మాత్రం కృష్ణా జిల్లాలో జిల్లా మార్కెటింగు సొసైటీ ఒక తీర్మానం చేసింది. ఆ తీర్మానంలో వారు ఆయా ప్రాథమిక సంఘాలకు ఎనిమిది రూపాయలు మాత్రమే యిస్తామని స్టేషన్ నుండి సరుకుతెచ్చుకునేమిగతా ఖర్చునంతా వేరేభరించి తెచ్చుకుని పంపకం చేయాలని చెప్పారు. దీనివలన వారికి చాలా నష్టం వస్తుందనే విషయం ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. ఏగ్రామ సంఘం కూడా అంత ఖర్చును భరించగల స్థితిలోలేదు. దీనివలన జరిగేదేమిటంటే జిల్లా మార్కెటింగు సొసైటీల నుంచి గ్రామ సంఘాలు తీసుకువెళ్లలేకపోవడం వలన ఆ సరుకు అక్కడనే వుండి పోవడం ఆయా బస్తాలలోనే గ్రామాలకు పంపకంచేసినట్లు వ్రాయడం బ్లాకు మార్కెట్టులో అమ్ముకోవడం జరుగుతుంది. ఈ విషయమై కూడా ప్రభుత్వం చాలా జాగ్రత్తగా ఆలోచించాలని కోరుతున్నాను.

ఇది వరకు భూమి తనఖాబ్యాంకులలో రైతులు పాత అప్పులు తీర్చుకొనడానికి ప్రొవిజన్ వుండేది. ఇప్పుడు పాత అప్పులు తీర్చుకొనడానికి డబ్బు యివ్వమంటున్నారు. వ్యవసాయ నిమిత్తం భూములు బాగుచేసుకోవడానికి మాత్రమే యిస్తామంటున్నారు. రైతు పాతఅప్పులు తీరందే ఉత్సాహంగా పని చేయలేడు. కనుక పాత అప్పులు తీర్చుకొనడానికి కూడా కొంతవరకు ప్రొవిజన్ కల్పించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మంత్రి గారు తమ వుపన్యాసంలో మనం నాలుగుకోట్ల రూపాయలు సంపాదించుకోవలసి వున్నదని, అందుకు రెండు మార్గాలున్నాయని చెప్పారు. అందులో ఒకటి నీరా, షాపుల అమ్మకం. 1921 నుండి కాంగ్రెసులో వున్న మా

జోటి వారు దీనిని అంగీకరించరని నేను అనుకుంటాను. నీరా షాపులు అమ్మకం అంటే పూర్తిగా ప్రోహిబిషన్ రద్దు చేయడమన్న మాట. నీరా షాపులు పెట్టినప్పుడు కొంతవరకు ప్రొహిబిషన్ రద్దు అయిపోయినట్లు అయింది. నీరా షాపుల అమ్మకం అంటే వారు తప్పక అందులో కల్లు అమ్మాలి. లేకపోతే అందులో వారికేమీ మిగులదు. షాపులు అమ్మి వారి నుండి ప్రభుత్వం కొంత డబ్బు తీసుకున్న తరువాత అందులో వారు ఏదిఅమ్మినా వూరుకోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. కాబట్టి యిది ప్రమోషన్ తీసివేయడం అనే దానిక్రిందకు వస్తుంది. ఇంతకన్నా ప్రమోషన్ సక్రమంగా అమలుజరపలేక పోయినాం అని ఒప్పుకొని దానిని తీసి వేస్తేకొంతవరకు ప్రజలకు చెప్పుకొనడానికైనా అవకాశం కలుగుతుంది. ఆ విధంగా గాకుండా indirect గా దానిని చేయడం వలన కాంగ్రెసు అపహాస్యం పాలు అవుతుందని మీ ద్వారా మంత్రి గారికి మనవిచేస్తున్నాను. "పట్టణాలలో వ్యవసాయేతర భూములపై పన్నులు" అన్నారు. వ్యవసాయేతర భూములు అంటే ఏమిటి ? ఒకరికి ఒక వెయ్యి గజాల కాంపౌండు వుంటుంది. దానిలో ఒక వందగజాలలో డాబావుంటే తక్కిన ఆ కాంపౌండులో ఆ యింటివాడకం నిమిత్తం వున్న భూమి వ్యవసాయేతర భూమి క్రిందకు వస్తుందా వివరంగా తెలియుట లేదు. అదే అయితే యిది మిక్కిలి ఆందోళనకు కారణ మవుతుంది. దీనిని గూర్చి వివరంగా చెప్పవలసివుంది.

బెజవాడ ప్రక్కన మొగల్రాజపురం వుంది. పటమటలంక వున్నది. పటమట వుంది. అచ్చట భూములమీద రైతులు వ్యవసాయం చేస్తూ యుండేవారు. పట్టణం పెరిగినకొద్దీ ఆ భూములన్నీ మునిసిపాలిటీలలోకివచ్చి యిళ్ళు కట్టుకోడానికీ, పరిశ్రమలు పెట్టుకోడానికి ఉపయోగ పడుతున్నాయి. వ్యవసాయంలో వుండేటప్పుడు ఎకరం 400—500 రూపాయలు ఖరీదుచేసే భూమి, ఖరీదు ఒక్కసారే నాలుగైదువేలకు పెరుగుతోంది. నిరుటి సంవత్సరం వేయి రూపాయలమ్మిన భూమి యీ సంవత్సరం పది, పదిహేను వేలమ్మే పరిస్థితికి వచ్చింది. ఇట్లా భూముల ధరలు అదనంగా పెరిగిన వాటిమీద కొంత పన్ను వేస్తే బాగుంటుంది కాని పట్టణాలలో యిండ్ల చుట్టుప్రక్కలవుండే భూముల మీద పన్ను వేస్తే అది విపరీతంగా వుంటుంది. ఈ విషయం మంత్రి గారు మళ్ళా ఆలోచించాలి. 50 వేల జనాభాకు పైగా వున్న పట్టణాలకు కన్స్యూమర్స్ కో-ఆపరేటివ్ సొసైటీలు పెట్టడానికి ఏర్పాటు చేశారు. ఇవి సామాన్య ప్రజానీ

కానికి అంగుబాటులో వుంటాయి. సంతోషమే. కాని కేవలం పట్టణాలకే పరిమితం చేయడం బాగుగాలేదు. కరువు పంటలు పండే గ్రామాలలోనే ఎక్కువగా వుంటున్నది. పట్టణాలలో ఎంత బీదవాడైనా రోజుకు రెండు మూడు రూపాయలు—ఏ రిక్షా తోలో—సంపాదిస్తాడు. ఎక్కువ డబ్బు వస్తుంది కాబట్టి ధరలు ఎక్కువ అయినా కాలం వెళ్ళిపోతుంది. గ్రామాలలో బీదవారికి ఎల్లకాలం పనులుండవు. కొన్ని సీజనులలో మాత్రమే వారికి పనివుంటుంది. ప్రతి గ్రామంలో యీ సొసైటీలు పెట్టడానికి వీలులేకపోయినా ఏ నాలు గైదు గ్రామాలలో ఒక ఏరియా నిర్ణయించి పది ఇరవై వేల జనాభా వున్నప్పుడు ఆ గ్రామాల మధ్యగా ఉన్న ఒక గ్రామంలో దొక సొసయిటీ ఏర్పాటు చేసినట్లయితే బాగుంటుంది. గ్రామాలలోని బీద వారికి లాభదాయకంగా వుంటుంది. ఈ విషయం కూడ మంత్రి గారు ఆలోచించాలని కోరుతూ నేను సెలవు తీసుకుంటు న్నాను.

శ్రీ బి. నాగభూషణరావు (వరంగల్లు):—అధ్యక్షా, ఆర్థిక శాఖామాత్యులు ప్రవేశపెట్టిన బడ్జటును నేను కొంతవరకు ఉత్సాహంగా తీసుకుంటూ కొన్ని విష యాలలో వున్న లోపాలను సభముందు వుంచదలచుకున్నాను. మన రాష్ట్రం వ్యావ సాయరాష్ట్రమని చెప్పుకుంటున్నాము. దానికి కావలసిన హంగులు, ఏర్పాట్లు యీ బడ్జటులో చూపించబడ్డాయి. మనరాష్ట్రంలో చాలబస్తీలుకూడ వున్నాయి. అవికూడ సక్రమంగా అభివృద్ధి కావడానికి తగు ప్రణాళికలు వేయాలనేదికూడ మరువగాని విషయం. నేను ఒక పట్టణనియోజకవర్గంనుంచి వచ్చినవాడను. పట్టణావృద్ధికోసం యీ బడ్జటులో ఎంత కేటయింపు జరిగింది ; పట్టణాలలో వుండే వివిధ తరగతుల ప్రజలకు సౌకర్యాలు కలుగజేయడంలో వున్న లోపాలను తమ ముందు వుంచదలచుకున్నాను.

(*Mr. Deputy Speaker in the Chair*)

పట్టణాలలో పెద్దపెద్ద వ్యాపారస్తులుంటున్నారు. ఫినాన్సు కార్పొరేషనుల ద్వారా, ప్రభుత్వం నుంచి, సహకార సంస్థల ద్వారాను వారికి కొన్ని సౌకర్యాలు లభిస్తున్నవి. వారి దగ్గర నుంచి సేల్సు టాక్సు, ఇన్‌కం టాక్సు తీసుకోవడంలో ఒక గొప్పలోటు జరుగుతున్నది. అనఫిషియల్ ఛార్టర్డు అక్కౌంటెంట్సును పెట్టి వారి అక్కౌంట్సు ఆడిట్ చేయించినట్లయితే ప్రభుత్వానికి కొన్ని లక్షల

రూపాయల ఆదాయం వస్తుంది. పెద్ద కోటీశ్వరులు, లక్షాధి కారులు వెనుక వారి ఛార్టర్డు అక్కౌంటెంట్సు వుంటారు. వారు తప్పు లెక్కలు వ్రాసి తక్కువ ఇన్‌కంటాక్సు పడేటట్లు చేయగలుగుతారు. ఉదాహరణకు మా వరంగల్ పట్టణంలో లక్షల రూపాయలు సంపాదించేవారున్నారు. వారు చెల్లించే సేల్సు టాక్సులు, ఇన్‌కం టాక్సులు, బహు స్వల్పం. వారు పది వంతులకంటె తక్కువగా చెల్లిస్తున్నారు. వరంగల్లులో ఇన్‌కంటాక్సు చెల్లించే పంతుళ్లు 20-30 మంది వుంటే లక్షలు సంపాదించేవారిలో ఇన్‌కంటాక్సు చెల్లించేవారు 20-30 మంది కూడ వున్నారో లేరో తెలియడంలేదు. వారిని వదిలేస్తున్నారు. ఈ సందర్భంలో నా ప్రత్యేక సలహా ఏమంటే—ప్రభుత్వం ఛార్టర్డు అక్కౌంటెంట్సును ప్రత్యేకంగా వేసి వారి అక్కౌంట్సు చెక్ చేయించడానికి మన బడ్జెటులో కొంత కేటాయింపు జరగాలి. లేకపోతే ప్రభుత్వానికి ఆదాయం ఆట్టేవుండదు. దేశాన్నభివృద్ధి చేసుకోలేము. ఇది చాల అవసరం. మధ్యతరగతి వ్యాపారస్థులు చాలమంది వున్నారు. వారికి ఎట్టి సౌకర్యాలుకూడ చేయడం లేదు. వారికి యీ కార్పొరేషనులనుంచి ధనసహాయం లభించదు. పెద్ద పెద్ద ఆస్థులు వుండవుకాబట్టి కుదువబెట్టే అవకాశం వుండదు. గ్యారంటీ యిచ్చేవారుండరు, ఇప్పుడు కొత్తగా వచ్చిన కన్స్యూమర్ కో-ఆపరేటివ్ సొసైటీలు వారిమీద చాల దెబ్బ తీస్తున్నవి. మా పట్టణంలో 500-600 చిల్లరకొట్లు వున్నాయి. ఒక్కొక్కరు 40-50 కుటుంబాలకు సరకులు అమ్మి జీవిస్తున్నారు. అందువల్ల యీ కన్స్యూమర్స్ కో-ఆపరేటివ్ సొసైటీలను యింకొక రూపంలో మార్చవచ్చు. ఈ పని ఆ చిల్లరకొట్లలోనివారికే అప్పజెప్పి కంట్రోలు రేట్సుకు అమ్మించవచ్చు. అట్లా చేస్తే నిరుద్యోగం రాదు. వరంగల్ పట్టణంలోని 400-500 మంది చిల్లరకొట్లు వారు మొరపెట్టుకుంటున్నారు. రిప్రజెంటేషను చేయబోతున్నారు. కాబట్టి యీ పాలసీలో మార్పులు చేయడానికి వీలుంటే ప్రభుత్వం ఆలోచించాలి ఇప్పుడు కొత్తగా పెట్టే సొసైటీలకు ప్రభుత్వం డబ్బు యివ్వ నక్కరలేకుండా యీ మధ్య తరగతి పెట్టుబడిదారులు పెట్టుబడిపెడతారు. కాబట్టి ఆడబ్బు మిగిలించుకోవచ్చు. ప్రభుత్వోద్యోగులకు, కార్మికులకు సహాయంచేయాలనే ప్రభుత్వ ఉద్దేశం నెరవేరుతుంది. ఈ మార్పుచేయటానికి ఆలోచించవలసిన అవసరం ఎంతైనా వున్నది. మధ్యతరగతి వారిలోకే ఉపాధ్యాయులు, గోల్డ్‌స్మిత్స్ వస్తారు. ఒక్క వరంగల్లు నగరంలోనే బంగారం పనివారివి వేయి కుటుంబాలున్నాయి. ఖాజీపేటనుంచి

పది మైళ్ల పొడుగున చూచినట్లయితే ముప్పది నాలుగు వార్డులలోను బంగారం పనిచేసేవారు లేరనడానికి వీలులేదు. వేయిమంది నిరుద్యోగులై పోయారు. వారిగతి ఏమిటి ? ఈ బడ్జటులో ప్రభుత్వం వారి విషయం ఏమైన ఆలోచించినదా ? వరంగల్లు నగరంలో ఆజంజాహి మిల్స్ వున్నాయి. అందుతో స్పిన్నర్స్ సంఖ్య ఎక్కువ చేయవచ్చు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :— గోల్డ్ కంట్రోలు ఆర్డరుపైన రేపు చర్చ ఏర్పాటై వున్నది. అప్పుడు తమ అబ్జర్వేషన్స్ యివ్వవచ్చు.

శ్రీ బి. నాగభూషణరావు :— మంచిది. అజాంజాహిమిల్స్‌లోని స్పిన్నర్స్ సంఖ్య హెచ్చుచేసినట్లయితే నిరుద్యోగ సమస్యను దూరం చేసినవారమవుతాము. మా నగరంలో వివిధ తరగతుల్లో దాదాపు వేయిమంది నిరుద్యోగులున్నారు. లేబరువ్యవహారాలలో జోక్యం తీసుకుంటూ యీ సంవత్సరంలో నాకు వచ్చిన అనుభవం చెబుతున్నాను. ఉదయం 7 గంటలనుంచి రాత్రి ఒంటి గంటవరకు యీ నిరుద్యోగులు చీమలబారుల్లా మా ఆఫీసు కార్యాలయం ముందు ఉద్యోగం కావాలని తిరుగుతున్నారు. నిరుద్యోగం దూరం చేయడానికి ప్రభుత్వం యీ బడ్జటులో ఏమైనా ఏర్పాటు చేసిందా ? పల్లెటూళ్లలో కార్మికులకు కొంత కూలి అయినా దొరకుతుంది.

కాని బస్తీలో ఉండే కార్మికులకు మంచి పరిశ్రమలు లేకపోతే ఏకాలంలో కూడా ఉద్యోగం దొరికే అవకాశంలేదు. కాబట్టి బస్తీలలో పారిశ్రామిక అభివృద్ధి ఎక్కడయితే వీలుందో అక్కడ చేయాలి. చాల ఊర్లకుఅది ఒకటే పరిశ్రమ. అయిదారు జిల్లాల నుండి చేనేత పారిశ్రామికులు అక్కడనే పోగవుతూవుంటారు. దానిని అభివృద్ధి చేయవచ్చు. ఆ సంస్థ చాల పెద్దది. Textile Mill ఆజంజాహి మిల్లు ఆలిండియా పేరు సంపాదించింది. ఎక్కడో స్పిన్నింగు మిల్లుపెట్టే దానికంటె ఆర్గనైజ్డు సంస్థగా నడుస్తున్నదానికి సహాయం యిస్తే బాగుంటుంది. దాని అభివృద్ధి చేస్తే Textile centre గా ఏర్పడుతుంది. దానికి కావలసిన సహాయం ప్రభుత్వం యివ్వాలని కోరుతున్నాను. ఊరికే కోటి రూపాయలు loan కేంద్ర ప్రభుత్వం నుంచి తీసుకొని ప్రతి సంవత్సరం 8 లక్షల రూపాయలు వడ్డీ చెల్లిస్తున్నారు.

అక్కడి కార్మికులకు బోనసు గాని, wages లో increment గాని ఏమి యివ్వగలుగుతారు? లేబరు వ్యవహారాలు చెప్పాలంటే వారికి ఇండ్ల వసతులు లేవు. దాదాపు 8—10 సంవత్సరాల క్రితం 500 ఇండ్లు కట్టారు. ఈరోజు వరకు కార్మికులకు యివ్వలేదు. Hire purchasing కు యిస్తే నెలకు 19 రూపాయలని చెబుతారు. కిరాయికి అంటే పది రూపాయలని చెబుతారు. నెలకు 80, 60 రూపాయలు సంపాదించే కార్మికులు పది రూపాయలు ఎట్లా కిరాయి చెల్లిస్తారో అర్థంకాదు. ప్రభుత్వం కొన్ని లక్షల రూపాయల ఖర్చుతో కట్టుకొన్న యిండ్లను హైర్‌పర్చేసింగ్‌కు యిస్తే బోలెడంత ఆదాయం కనబడుతుంది. 8 సంవత్సరాలుగా డెడ్ కాపిటల్‌గా అక్కడ 500 ఇండ్లు ఉన్నాయి. ఎట్లా లోటు తీర్చుకోవాలి, ఆదాయం ఎట్లా అభివృద్ధి చేసుకోవాలి అనే విషయంలో సూచన యిస్తున్నాను. వెంటనే ఆర్థిక శాఖ మంత్రి గారు ఆ యిండ్లను ఏదో ఒక పద్ధతిలో యిస్తే రివిన్యూ యిమీడియటుగా కనపడుతుంది. లేబరు కాలనీల గురించి ముఖ్యంగా వరంగల్లు పట్టణం గురించి చెబుతున్నాను. గుంటూరు, విజయవాడ, విశాఖపట్నంలో కూడా అదేవిధముగా ఉండవచ్చు. లేబరు కాలనీలకు రోడ్లు ఉండవు. బస్సులు పోవు. హైదరాబాదులో R. T. D. బస్సులు నడవడం ఎక్కువ అలవాటు. వరంగల్లు పటణానికి 12 మైళ్ళ ఒకటే రూటు R. T D. బస్సులు నడుస్తున్నవి. ప్రజలకు ఇంకొక వసతిలేదు. వరంగల్లు అయిదారు మైళ్ళ పొడుగునా వ్యాపించిన బస్తీ. అక్కడ రోడ్డు రవాణా సౌకర్యం గాని లేదు. పట్టణ అభివృద్ధికి ఈ బడ్జెటులో అవకాశంఉన్నదా ? బడ్జెటు రిపోర్టులో పట్టణ అభివృద్ధికి సూచన యిస్తే బాగుండేది. ఈ రిపోర్టు చదివిన తరువాత ఆంధ్ర దేశం వ్యవసాయ దేశం అనుకుంటున్న బడ్జెటులాగ కనిపిస్తున్నది. కాని ఆంధ్రదేశంలో పెద్ద పెద్ద బస్తీలున్నాయి. అవి అభివృద్ధి కావాలని కనపడడంలేదు. ఈ మధ్య అహమ్మదాబాదు పోయివచ్చాను. అక్కడ పురపాలక సంఘానికి ఏడు కోట్లు ఆదాయము. ఆ నిష్పత్తిలో హైదరాబాదు కార్పొరేషను చూసినా యితర పట్టణాలను చూసినా ఆదాయం బహుతక్కువ. అహమ్మదాబాదులో సెకండుకు ఒక R. T. D బస్సు వస్తుంది. ప్రయాణీకులు ఎంతో సౌకర్యంగా ప్రయాణం చేస్తున్నారు. ఆంధ్ర ప్రదేశ్ కు రాజధాని నగరమైన హైదరాబాదులో అటువంటి సౌకర్యం లేదనిపిస్తోంది. పట్టణాల అభివృద్ధికోసం ఏమి చేస్తారో కనీసం వారి ముగింపు స్పీచిలోనైనా సూచనఉంటే సంతోషపడతాము. ఎస్టిమేటు కమిటీలో

సభ్యునిగా సింగరేణికెళ్ళాను. 16 లక్షల రూపాయలు maintenance కోసం వేశారు. మొత్తం బడ్జెటు చూసిన తరువాత సింగరేణిలో ఖర్చుపెట్టే డబ్బులో సగం డబ్బు వృథా అయిపోతుందనిపిస్తున్నది. సుమారు 320 ఇండ్లు కట్టిఉన్నవి. మూడు సంవత్సరాలలో వేయి ఇండ్లు కట్టుకోవచ్చు. 16 లక్షలు maintenance కి పెడితే ఆదాయం ఏమీలేదు. కార్మికులకు ఉచితంగా యిస్తున్నాం. ఇక్కడ లేబరువేల్ఫేరు ట్రెయినింగ్ పొందుతున్న ఒకాయనను అడిగాను. అక్కడ ఉన్న ఇండ్ల లెక్కలనుబట్టి చూస్తే సంవత్సరానికి 130 రూపాయలు ఏమి maintain చేస్తున్నారో అర్థంకాదు. అక్కడవున్నవి ఒకే గది ఇండ్లు. తక్కిన వివరాలలోనికి పోవడంలేదు. ఇంత ఎక్కువ డబ్బు ఖర్చు ఎందుకని ఆఫీసర్సును అడిగితేకోపం వచ్చింది. ఇది ఆఫీసర్ల రాజ్యం అయిపోయింది. ఏ ఆఫీసర్నూ మందలించడానికి వీలులేదు. వారు వేయి రూపాయల జీతం తీసుకొనే వారు. డబ్బు ఎట్లా వృథా అవుతున్నదో శ్రీ బ్రహ్మానందరెడ్డి గారు గమనించాలి. ఇప్పటి బడ్జెటులో సగానికిసగం ఆఫీసర్లు మధ్యవర్తులు వృథా చేస్తున్నారు. అయితే శాసన సభ్యుడనుగా విమర్శచేసే హక్కు ఉంది కనుక చెప్పడం జరిగింది. ఒక ఉదాహరణ చెబుతున్నాను. మూడు వేలు ఎస్టిమేటు చేసిన ఒక కాలువను 1100 రూపాయలలో భారత సేవక సమాజ్ తరఫున చేయించాను. సూపర్‌వైజరు చూస్తునే ఉన్నాడు. మూడుసారులు పనిచేయించాడు. అయినా 1100 రూపాయలలోనే అయినది. డబ్బు పొదుపు చేయటం అవసరం. చైనాను ఎదుర్కోవాలి. కమ్యూనిస్టు విమర్శలను ఎదుర్కోవాలనుకుంటున్నాం. ఈ పరిస్థితులలో యిది కూడా గమనించాలి. పట్టణాల అభివృద్ధి ఎంతయినా అవసరం. పట్టణాలలో లేబరు విషయం మరచిపోకూడదు. ఉపాధ్యాయులను మరువ కూడదు విద్యా విహీనుడు పశువుతో సమానుడు ఉపాధ్యాయులను తగ్గించడంవల్ల ఏమివస్తుంది. కంట్రిబ్యూషన్సు యిచ్చి యిదివరకు పద్ధతి ప్రకారం ప్రయివేటు స్కూళ్ళను encourage చేయండి. అక్కడయినా ఉపాధ్యాయులు పని చేస్తారు. అంతపెద్ద పట్టణం (వరంగలు) లో ఆడవారికి ఒక కాలేజీలేదు. ఒక కాలేజీ ఉంటే 5-6 లక్షల రూపాయలు యివ్వబడినవి. ఆ డబ్బు తీసుకొని ఇంకొకచోట కాలేజీ పెట్టుకున్నారు. పోయిన సమావేశంలో చెప్పాము. Enquiry జరుగుతుందేమోనని చూశాను. అది జరుగలేదు. మనం ఎదుర్కొంటున్న విపత్కర పరిస్థితిలో ప్రతి వ్యక్తి తన బాధ్యతను గుర్తించాలి. నేరంచేసిన కొంతమందిని

ప్రభుత్వం శిక్షించడం అవసరం. అంతమాత్రాన దేశం అంతా అల్లకల్లోల మైనదని అనుకొనడానికి వీలులేదు. దేశరక్షణ కోసం ప్రభుత్వం కొన్ని ఏర్పాట్లు చేసినది. ప్రభుత్వ చర్యలకు సమర్థిస్తూ ప్రభుత్వాధికారులు, ఉద్యోగులు, మంత్రులు, శాసన సభ్యులు వారి యొక్క విధులను నెరవేర్చాలి. 118 కోట్ల రూపాయలు బడ్జెటులో యుద్ధానికి తయారు కావాలి. మన రాష్ట్రంలో కనీసం 50 వేల మంది సైనికులను తయారు చేయలేకపోతున్నాం. ఆంధ్ర ప్రదేశ్ వెనుకబడి ఉంది. కొన్ని కేంద్రాలను ఏర్పరచి సైనిక శిక్షణ N. C. C. శిక్షణ యిప్పించాలి, ఆ విధముగా శిక్షణ యిప్పించి మనం వెనుకబడలేదని నిరూపించుకోవాలి, నాకీ అవకాశం యిచ్చిన అధ్యక్షుల వారికి ధన్యవాదాలు.

Mr. Deputy Speaker :—There will be discussion on Gold Control order from 12-00 noon to 2 P.M. on 27-2-19(3. We shall meet again at 8-30 A. M.on 27-2-1963.

[1-30 P. M.] (*The House then adjourned till Half Past Eight of the Clock on Wednesday, the 27th February, 1963.*)